# పల్లె వెలుగు

తెలుగు
జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499
GST No:-37ACDFM5465G1Z1





ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 3 | సంచిక : 202 | శుక్రవారం 18-07-2025 | పేజీలు : 12 | వెల-3




సిద్దేశ్వరం వద్ద తీగల వంతెన బదులు బ్రిడ్జి కం బ్యారేజ్ నిర్మించాలి.

# రాయలసీమ రైతు బిడ్డ

సుపరిపాలనలో తొలి అడుగుకు విశేష స్పందన

పెండింగ్ లో ఉన్న రాయలసీమ ప్రాజెక్టులకు నిధులు మంజూరు చేసిన సీఎం చంద్రబాబుకు ప్రత్యేక ధన్యవాదములు

# సీఎం చంద్రబాబు నాయుడు

- ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి



నందికొట్కూరు. జూలై 17 . (నంది పత్రిక )







# జ్వరంతో వస్తే.. ప్రాణాలు తీశారు..

జ్వరంతో వచ్చిన రోగిని ప్రాణాలు తీశారు కర్నూలులోని శ్రీచక్ర హాస్పిటల్ వైద్యులు. వారి నిర్లక్ష్యంగా కారణంగా ఓ మహిళ ప్రాణాలు కోల్పో యింది. దీంతో రోగి బంధువులు ఆగ్రహంతో గురువారం ఉదయం హాస్పిటల్ ఫర్నిచర్, అద్దాలు ధ్వంసం చేశారు. ఈ ఘటనతో హాస్పిటల్ వద్ద ఉద్రిక్తత నెలకొంది. రోగి బంధువు ఒక్కరు కరెంటు స్తంభం ఎక్కారు. బంధువులు, పోలీసులు తెలిపిన వివరాలు.. అనంతపురం జిల్లా పామిడికి చెందిన అనిత(21)కు కల్లూరు ఎస్టేట్‌కు చెందిన నాగేంద్రప్రసాద్‌తో ఏడాది క్రితం పెళ్లయింది. ఈ నెల 15వ తేదీన తీవ్ర చలి జ్వరం రావడంతో రోగిని భర్త సమీపంలో ఉన్న శ్రీచక్ర హాస్పిటల్ తీసుకువచ్చారు. ఫ్లూయిడ్స్ ఎక్కించి రెండు గంటలు వైద్యులు చికిత్స అందించి మందులు రాసి పంపించారు. 16వ తేదీ రాత్రి 11.30 గంటల సమయంలో అపస్మారక స్థితిలో రోగిని భర్త తీసుకువచ్చారు. వైద్యులు పరీక్షించి చూడగా..

**మృతురాలి బంధువుల దాడిలో ధ్వంసమైన ఆసుపత్రి అద్దాలు**

**హాస్పిటల్ ఫర్నిచర్, అద్దాలు ధ్వంసం**

**కరెంటు స్తంభం ఎక్కిన రోగి బంధువు**


**శ్రీచక్ర హాస్పిటల్ వద్ద ఉద్రిక్తత**

**విచారణ జరపాలని మృతురాలి భర్త డిమాండ్**

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో

# స్థానిక ఎన్నికలపై బీసీల గురి..!






**జిల్లాలో పెరుగుతున్న నేర ఘటనలు**

**రౌడీషీటర్లకు కొందరు నేతల ప్రోత్సాహం**

**పోలీస్‌శాఖ ఉక్కుపాదం మోపాల్సిందే**

ఎచ్చెర్ల మండలం ఫరీదుపేట సమీపంలో ఈ నెల 11న ఓ వ్యక్తి దారుణ హత్యకు గురయ్యాడు. బైక్‌పై వెళ్తుండగా అడ్డగించి దాడి చేసి చంపేశారు. రాజకీయ నేతలకు అనుచరుడిగా వ్యవహరించే ఆ వ్యక్తి.. ఓ భార్యాభర్తల తగాదాలో పెద్ద మనిషిగా వ్యవహరించి పంచాయతీ చేయడమే ఈ హత్యకు దారితీసిందని పోలీసుల దర్యాప్తులో తేలింది. గత ఏడాది డిసెంబరులో పలాసలో టీడీపీ నేతను మట్టుబెట్టేందుకు బిహారీ గ్యాంగ్ రంగంలోకి దిగింది. కూటమి పాలనలో ఆ టీడీపీ నేత ఆధిపత్యం పెరుగుతుండడాన్ని ప్రత్యర్థులు సహించలేక పోయారు. రూ. 10లక్షలు సుఫారీ ఇచ్చి టీడీపీ నేతను హత్య చేయాలని పన్నాగం

# మీకేం తెలుసు?

## జగన్ ను ప్రశ్నిస్తూ పొగాకు రైతుల లేఖ



సాక్షి పత్రికలో తప్పుడు కథనాలు వచ్చాయంటున్న రైతులు

పొగాకు సాగు చేయని వారిని బాధితులుగా చూపిస్తున్నారంటూ ఆవేదన

జగన్ కు పొగాకు రైతుల కష్టాలు తెలుసా అంటూ ప్రశ్న

# ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం...

## 22 ప్రాజెక్టులతో 30,899 ఉద్యోగాలు

సీఎం చంద్రబాబు అధ్యక్షతన 8వ ఎస్ఐపీబీ సమావేశం

హాజరైన లోకేశ్, అచ్చెన్నాయుడు, కేశవ్, టీజీ భరత్, అనగాని తదితరులురూ.39,473 కోట్ల విలువైన పెట్టుబడులకు ఆమోదం

మొత్తం 22 ప్రాజెక్టుల ద్వారా 30,899 మందికి ఉద్యోగ అవకాశాలు



# పోలీసులకు కేటీఆర్ వార్నింగ్

శశిధర్ గౌడ్ విషయంలో పోలీసుల తీరుపై కేటీఆర్ ఆగ్రహం

అధికారంలో ఎవరూ శాశ్వతంగా ఉండరని వ్యాఖ్య

తమకు కూడా ఒక రోజువస్తుందన్న కేటీఆర్



# రాయలసీమ రైతుబిడ్డ సీఎం చంద్రబాబు నాయుడు

:రైతుల కష్టం, నష్టం తెలిసిన నాయకుడుగా రైతులను ఆదుకుంటూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళుతూ, పెండింగ్ లో ఉన్న రాయలసీమ ప్రాజెక్టుల పూర్తికి నిధులు విడుదల చేసి, రాయలసీమ రైతుబిడ్డగా నిలిచిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ప్రత్యేక ధన్యవాదములు తెలుపుతున్నామని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. గురువారం నంద్యాల జిల్లా నందికొట్కూరు మండలం మల్యాల వద్ద ఉన్న ఎత్తిపోతల పథకం హెచ్ ఎన్ ఎస్ ఎస్ నుంచి దిగువకు మూడు పంపుల ద్వారా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నీరు విడుదల చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో ఏర్పాటు చేసిన రైతు సమావేశంలో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం రాయలసీమ ప్రజలను పట్టించుకోలేదని, రాయలసీమ రైతులను విస్మరిందని ఆమె ఆరోపించారు. అందువల్లే రాయలసీమ ప్రజలు వైసీపికి తగిన గుణపాఠం చెప్పారన్నారు. హెచ్ ఎన్ ఎస్ ఎస్ ద్వారా రాయలసీమ లో 6 లక్షల ఎకరాలకు సాగునీరు అందించేందుకు సీఎం చంద్రబాబు మల్యాల వద్ద నుంచి నీరు విడుదల చేశారని ఆమె అన్నారు. రాయలసీమ ప్రాజెక్టులకు నీరు అందాలంటే కొత్తపల్లి మండలం సిద్దేశ్వరం వద్ద కృష్ణా?నదిపై తీగల వంతెన బదులు బ్రిడ్జి కం బ్యారేజ్ నిర్మాణం చేయాలని, గుండ్రేవుల రిజర్వాయర్ కెపాసిటి పెంచి నిర్మాణం చేయాలని, రాయలసీమ రైతులసాగు, తాగునీటి కోసం



అదనపు కొత్త రిజర్వాయర్లు మంజూరు చేయాలని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ముఖ్యమంత్రి నారా చంద్రబాబును అభ్యర్థించారు. కుంగినా ఇదేళ్ళుగా పట్టించుకోని అలగనూరు రిజర్వాయర్ కు, ఆర్ డి ఎస్ ప్రాజెక్టు నిర్మాణం పనులకు, వేదవతి ప్రాజెక్టు నిర్మాణంకు, గోరుకల్లు రిజర్వాయర్ మరమ్మత్తులకు నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు నంద్యాల జిల్లా ప్రజలతరుపున ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కృతజ్ఞతలు తెలిపారు. సుపరిపాలనలో – తొలిఅడుగులో భాగంగా నంద్యాల జిల్లా ఇంటింటికి వెళుతున్నామని ఉమ్మడి ప్రభుత్వం నుంచి లబ్ది పొందిన ప్రజలు చాలా సంతోషం వ్యక్తం చేస్తున్నారని, ప్రజల నుంచి విశేష స్పందన ఉందని ముఖ్యమంత్రి కి ఆమె వివరించారు.

# జ్వరంతో వస్తే.. ప్రాణాలు తీశారు..

రోగి అప్పటికే చనిపోయిందని నిర్ధారించారు. రోగిని అడ్మిషన్ చేసుకోకుండా వైద్యులు నిర్లక్ష్యంగా వ్యవహరించారని భర్త ఆరోపించారు.

**హాస్పిటల్ సిబ్బందితో వాగ్వాదం** వైద్యులు నిర్లక్ష్యంతోనే రోగి మృతి చెందిందంటూ బంధువులు గురువారం ఉదయం హాస్పిటల్ ఎదుట ఆందోళనకు దిగారు. హాస్పిటల్ అద్దాలు, ఫర్నిచర్‌ను ధ్వంసం చేశారు. హాస్పిటల్ సిబ్బందితో వాగ్వాదం చేశారు. పోలీసులు ఘటనాస్థలికి చేరుకొని పరిస్థితిని అదుపు చేసి బంధువులను పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అనిత మృతదేహాన్ని శవపరీక్ష కోసం కర్నూలు ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

**మందు వికటించడంతోనే..** వైద్యులు ఇచ్చిన మందులు వికటించడంతోనే నా భార్య మృతి చెందింది. ఈ నెల 15వ తేదీ చలిజ్వరంతో క్యాజువాల్టీకి తీసుకు వచ్చా. వైద్యులు ఫ్లూయిడ్స్ పెట్టి మందులు రాసి ఇచ్చారు. మళ్లీ 16వ తేదీ రాత్రి 11గంటలకు రోగిని తీసుకువచ్చాం. వైద్యులు ఐసీయూలో ఉంచి వైద్యం చేయాలని బతిమాలినా పట్టించుకోలేదు. రాసిన మందులకు బదులు మరో రకం మందులు ఇచ్చారు. తక్షణమే దీనిపై విచారణ జరిపించి హాస్పిటల్‌ను సీజ్ చేయాలి. ఫ నాగేంద్ర ప్రసాద్, మృతురాలి భర్త

**అనిత మృతిలో వైద్యుల నిర్లక్ష్యం లేదు**

**ఐఎంఏ, అప్నా యూనియన్ నాయకులు** శ్రీచక్ర హాస్పిటల్‌లో రోగి అనిత మృతిచెందడంలో వైద్యుల నిర్లక్ష్యం ఏమాత్రం లేదని ఐఎంఏ అప్నా యూనియన్ నాయ కులు, శ్రీచక్ర హాస్పిటల్ యజమాని డా.విజయకుమా ర్‌రెడ్డి తెలి పారు. గురువారం మధ్యాహ్నం ఐఎంఏ అధ్యక్ష, కార్యదర్శులు డా.రామచంద్రనాయుడు, డాఎస్‌వీ రామ్మోహన్ రెడ్డి, అప్నా అధ్యక్ష, కార్యదర్శులు డా.వేణుగోపాల్, డా.బీజీ రాహుల్, సీనియర్ నాయకులు డా.బాల మద్దయ్యలతో కలిసి డా.విజయకుమార్‌రెడ్డి విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. బ్రాడ్ డెత్ అయిన రోగిని సరిగ్గా చూడలేదని చెప్పడం సరికా దన్నారు. హాస్పిటల్ ఆస్తులను ధ్వంసం చేయడాన్ని వారు తీవ్రంగా ఖండించారు. దీనిపై న్యాయపోరాటం చేస్తామని పోలీసులకు ఫిర్యాదు చేస్తామన్నారు. మందులు వికటించడం అవాస్తవమన్నారు. 15వ తేదీ మధ్యాహ్నం 3 నుంచి 4్డ గంటల సమయంలో రోగికి ప్రాథమిక చికిత్స అందించినట్లు తెలిపారు.

# దాడులు.. హత్యలు!

పన్నారు. కానీ పోలీసులు ముందే గ్రహించడంతో నిందితులు పట్టుబడ్డారు. గత ఏడాది అక్టోబరులో పోలాకి మండలంలో ఓ పార్టీ కార్యకర్తను ప్రత్యర్థులు నరికి చంపేశారు. వనవిష?పురంలో గ్రామదేవత ఉత్సవాల సమయంలో రాజకీయ విభేదాలు రావడంతో రెండు వర్గాలు పరస్పరం దాడులు చేసుకున్నాయి. ఒక వ్యక్తి మృతిచెందగా..మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. 2024 ఫిబ్రవరిలో ఎచ్చెర్లలో ఓ వైసీపీ నాయకుడిపై హత్యాయత్నం జరిగింది. పొలం నుంచి వస్తున్న నేతను అటకాయించి ఇద్దరు వ్యక్తులు దాడిచేశారు. ఈ ఘటనలో సదరు నేత తీవ్రంగా గాయపడగా, స్థానికులు ఆస్పత్రికి తరలించడంతో ప్రాణాలు దక్కించుకున్నాడు. 2023 ఏప్రిల్‌లో పలాస మండలానికి చెందిన ఓ పార్టీ నేత, సర్పంచ్ భర్తపై ప్రత్యర్థులు దాడిచేశారు. అప్పట్లో ఓ మంత్రి ప్రోద్బలంతోనే ఈ ఘటన జరిగినట్టు ఆరోపణలున్నాయి. 2022 డిసెంబరు 6న గార మండల ఉపాధ్యక్షుడు దారుణంగా హత్యకు గురయ్యారు. తమ రాజకీయ ఎదుగుదలకు అడ్డంకిగా నిలుస్తున్నాడని.. తమ వ్యాపారాన్ని సైతం అడ్డుకుంటున్నాడని భావించి సొంతపార్టీ నేతలే సుఫారీ ఇచ్చి అప్పట్లో హత్య చేయించినట్టు పోలీస్ విచారణలో తేలింది. జిల్లావ్యాప్తంగా అన్ని పట్టణాల్లోనూ రౌడీషీటర్లు రెచ్చిపోతున్నారు. కొంతమంది రౌడీషీటర్లు రాజకీయాల్లో చేరి పంచాయతీలు, షటిల్‌మెంట్‌కు పాల్పడుతున్నారు. వాతపెట్టేది వారే.. వెన్నపూసేది వారే అన్నట్టు.. కొంతమంది నేతల ప్రోత్సాహంతో నేర సంస్కృతిని అడ్డం పెట్టుకొని వివాదాస్పద భూములు, స్థలాల విషయంలో బాధితులను భయపెడుతున్నారు. మధ్యవర్తులుగా వ్యవహరించి కమీషన్లు కొట్టేస్తున్నారు. ఎదురు తిరిగితే తమ రౌడీ మార్కు చూపిస్తున్నారు. ఈక్రమంలో నేరసంస్కృతి పెరిగిపోతోందని జిల్లావాసులు ఆందోళన చెందుతున్నారు.

**సమస్యాత్మక గ్రామాల్లో అధికం..** జిల్లాలో చాలా గ్రామాల్లో రాజకీయ, వర్గ విభేదాలు పతాకస్థాయిలో ఉన్నాయి. ప్రతి మండలంలో ఐదారు గ్రామాల వరకూ సమస్యాత్మక గ్రామాలు ఉన్నాయి. వాటి పరిధిలో అరాచకాలు సృష్టించేవారు, అధికంగా కేసులు నమోదయ్యే వారిపై పోలీసులు రౌడీషీట్లు తెరిచారు. పోలీస్ గణాంకాల ప్రకారం జిల్లావ్యాప్తంగా 646 మందిపై రౌడీషీట్లు ఉండేవి. కానీ చాలామందిలో మార్పు రావడంతో తొలగించారు. ప్రస్తుతం 113 మందిపై రౌడీషీట్లు ఉన్నాయి. చాలా గ్రామాల్లో రాజకీయ ప్రత్యర్థులు, ఒకే పార్టీలో వర్గాలు, సామాజికవర్గాల మధ్య విభేదాలు వంటివి కొనసాగుతున్నాయి. వీటికి రాజకీయ నేతలే పెంచి పోషిస్తున్నారు. కేవలం ఒకరిద్దరు నేతల ప్రయోజనాలు, కుటుంబాల ఆధిపత్యం కోసం గ్రామాల ప్రజలు ప్రజలు అడ్డగోలుగా చీలిపోతుంటారు. ప్రత్యర్థులపై పట్టు సాధించే క్రమంలో గొడవలు, వివాదాలు, చివరకు హత్యలు చేసే దాకా పరిస్థితి వస్తోంది.

# మీకేం తెలుసు? జగన్ ను ప్రశ్నిస్తూ పొగాకు రైతుల లేఖ

సాక్షి పత్రికలో వచ్చిన కొన్ని కథనాల పట్ల పొగాకు రైతులు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ మేరకు జగన్ కు సాక్షి పత్రిక మేనేజ్ మెంట్ కు లేఖ రాశారు. పొగాకు సాగు చేయని వారిని బాధితులుగా చూపించడం ఏంటని నిలదీశారు. జగన్ కు బ్లాక్ బర్లీ పొగాకు రైతుల కష్టాలు తెలుసా? పొగాకు రైతుల కష్టాలను జగన్ క్షేత్రస్థాయిలో అధ్యయనం చేశారా? అని రైతులు ప్రశ్నించారు. తప్పుడు వార్తలతో రైతుల మనోధైర్యాన్ని దెబ్బతీసే కథనాలు రాయొద్దని హితవు పలికారు. కూటమి ప్రభుత్వం తమ కోసం రూ.273 కోట్లు కేటాయించిందని... పర్చూరు, చిలకలూరిపేట, ప్రత్తిపాడు, అద్దంకి నియోజకవర్గ రైతుల కోసం మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని రైతులు ఆ లేఖలో స్పష్టం చేశారు. వాస్తవాలు ఇలా ఉంటే, సాక్షిలో అసత్య కథనాలు రాస్తూ రైతులను ఆయోమయానికి గురిచేస్తున్నారని ఆవేదన వెలిబుచ్చారు.

# ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం... 22 ప్రాజెక్టులతో 30,899 ఉద్యోగాలు

రాష్ట్రంలో ఏర్పాటు అవుతున్న పారిశ్రామిక ప్రాజెక్టుల చుట్టూ సంబంధిత ఎకో సిస్టం వచ్చేలా చూడాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. ఎకో సిస్టం ద్వారా ఆయా ప్రాజెక్టులతో పాటు స్థానికులు, అనుబంధ సంస్థలకూ లబ్ధి కలుగుతుందని సీఎం స్పష్టం చేశారు. గురువారం నాడు సీఎం క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన 8వ రాష్ట్రస్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు సమావేశం జరిగింది. ఈ సమావేశానికి మంత్రులు నారా లోకేశ్, కె.అచ్చెన్నాయుడు, పయ్యావుల కేశవ్, టీజీ భరత్, అనగాని సత్యప్రసాద్, గొట్టిపాటి రవికుమార్, కందుల దుర్గేష్, వాసంశెట్టి సుభాష్ లు హాజరయ్యారు. ఎస్ఐపీబీ సమావేశానికి సీఎస్ కె.విజయానంద్ సహా వివిధ శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఐటీ, ఫుడ్ ప్రాసెసింగ్, ఇంధన, పర్యాటక రంగాలకు సంబంధించిన రూ.39,473 కోట్ల విలువైన పెట్టుబడులకు రాష్ట్రస్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు ఆమోదాన్ని తెలియచేసింది. పరిశ్రమలు-వాణిజ్య రంగానికి చెందిన 11 ప్రాజెక్టులు, ఇంధన రంగంలో 7, పర్యాటక రంగంలో 3, ఐటీ, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాల్లో ఒక్కోటి చొప్పున ప్రాజెక్టులు ఎస్ఐపీబీ ఆమోదం పొందాయి. మొత్తం 22 ప్రాజెక్టుల ద్వారా 30,899 మందికి ఉద్యోగ అవకాశాలు కలగనున్నాయి.

**సమీకృత ప్రణాళికతో పారిశ్రామిక ప్రాజెక్టులు** పారిశ్రామిక ప్రాజెక్టులకు సమీపంలో రహదారులు, పోర్టులు, ఎయిర్ పోర్టులు లాంటి మౌలిక సదుపాయాలతో పాటు ఆ ప్రాంతంలో ఎకనామిక్ యాక్టివిటీ పెరిగేందుకు చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. భూములు ఇచ్చిన రైతులు, స్థానికులకు ప్రయోజనం కలిగితేనే వారు సంతోషంగా భూములు ఇవ్వగలుగుతారని సీఎం పేర్కొన్నారు. భూములు కేటాయించిన ప్రాజెక్టులు నిర్దేశిత గడువులోగా తమ ప్రాజెక్టు పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. పర్యాటక ప్రాజెక్టుల విషయంలోనూ సమీకృత ప్రణాళికల్ని అమలు చేయాల్సిందిగా సీఎం ఆదేశాలు జారీ చేశారు. కేవలం నిర్దేశిత ప్రాజెక్టుకు మాత్రమే పరిమితం కాకుండా అనుబంధంగా కార్యకలాపాలు వచ్చేందుకు అవకాశం కల్పించాలని సూచించారు. ప్రత్యేకించి సర్వీసు సెక్టార్ కూడా వచ్చేలా ప్రాజెక్టులను ఇంటిగ్రేట్ చేయాలని సీఎం అధికారులకు స్పష్టం చేశారు. పీపీపీ విధానంలో చేపట్టే పర్యాటక ప్రాజెక్టుల కోసం ప్రభుత్వ భూములను సేకరించి సిద్ధం చేసుకోవాలని అన్నారు. శ్రీశైలంలో దేవాలయంతో పాటు భారీ నీటి ప్రాజెక్టు కూడా ఉందని ఎక్కువ మంది పర్యాటకులను ఆకట్టుకునేందుకు ఆస్కారం ఉండేలా సమీకృత పర్యాటక ప్రాజెక్టులను ఏర్పాటు చేయాలన్నారు. అలాగే శ్రీశైలం రహదారి విస్తరణపైనా దృష్టి పెట్టాలని సీఎం సూచించారు. ఆతిథ్య రంగంలో కేవలం హోటల్ గదులకు మాత్రమే పరిమితం కాకుండా అనుబంధ వినోద కార్యకలాపాలు, సేవల రంగానికి సంబంధించిన ప్రాజెక్టులు వచ్చేలా చూడాలన్నారు. మరో వైపు ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో ఎంత మందికి ఉద్యోగాలను కల్పించామో వివరాలు తెలిసేలా ఎంప్లాయిమెంట్ పోర్టల్ రూపొందించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

# స్థానిక ఎన్నికలపై బీసీల గురి..!

**-జనాభా దామాషా ప్రకారం పెరగనున్న కోటా**

**-గతంలో 22 శాతం రిజర్వేషన్..**

**-ఈసారి 42 శాతం పెంపునకు ప్రభుత్వం ఆర్డినెన్స్**

**-గత ఎన్నికల్లో జనరల్ స్థానాల్లో బీసీల పాగా**

**-పంచాయతీ, పరిషత్ ఎన్నికల్లో వారిదే పై చేయి**

రాష్ట్రంలో కాం గ్రెస్ ప్రభుత్వం కుల గణన చేపట్టడంతో వెనుకబడ్డ కులస్థుల (బీసీ) జనాభాపై క్లారిటీ వచ్చింది. మొత్తం రాష్ట్ర జనాభాలో 56 శాతం బీసీ జనాభా ఉన్నట్లు తాజా గణాంకాలు చెబుతున్నాయి. దీంతో స్థానిక ఎన్నికలపై ఆ కులాలకు చెందిన ఆశావహులు గురిపెడుతు న్నారు. ఈ క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం సైతం బీసీలకు సముచి త స్థానాన్ని కల్పించేందుకు సన్నాహాలు చేస్తోంది. అ సెంబ్లీ ఎన్నికల సమయంలో కామారెడ్డి వేదికగా బీసీ లకు ఇచ్చిన హామీ మేరకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ల అమలుకు కసరత్తు చేస్తోంది. అదే సమయంలో తమకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలం టూ బీసీ సంఘాలు కూడా ప్రభుత్వాన్ని డిమాండ్ చే స్తున్నాయి. ఈ నేపథ్యంలో గత స్థానిక సంస్థల ఎన్నికల సందరరేగా బీసీలు సత్తా చాటిన విషయమై ప్రస్తుతం విస్తృత చర్చ జరుగుతోంది. గత ఎన్నికల్లో బీసీలకు 22 శాతమే రిజర్వేషన్ కల్పించగా అప్పటి ఎన్నికల్లో బీసీ కులస్తులు తమ ప్రభావాన్ని చాటారు. ఈ సారి ఎన్ని కల్లో 42 శాతం రిజర్వేషన్‌లను ఆర్డినెన్స్ మా ర్గంలో అమలు చేసేందుకు ప్రభుత్వం నిర?యించడంతో బీసీల ప్రాతినిధ్యం మరింతగా పెరుగుతుందన్న అభి ప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

**గత ఎన్నికల్లో పెరిగిన బీసీల ప్రాతిని?థ్యం...** 2019 పంచాయతీ ఎన్నికల్లో బీసీలు తమ ప్రాతిని ?ధ్యాన్ని పెంచుకున్నారు. అప్పుడు జరిగిన స్థానిక సంస్థ ల ఎన్నికల్లో ప్రభుత్వం కేవలం 22 శాతమే రిజర్వేన్లు క ల్పించినప్పటికీ జనరల్ స్థానాల్లోనూ పోటీ చేసి బీసీలు సత్తాచారు. 2019లో జిల్లాలో 311 గ్రామ పంచాయ తీ లకు స్థానిక సంస్థల ఎన్నికలు జరిగాయి. వీటిలో బీసీ రిజర్వుడ్ పంచాయతీలు 49 ఉన్నాయి. అవి పోను జన రల్ స్థానాల్లోనూ బీసీలు 83 స్థానాల్లో గెలిచారు. కాగా ఆ ఎన్నికల్లో మొత్తం 132 పంచాయతీలను బీసీలు గెలి చి సత్తా చాటారు. అలాగే జిల్లాలోని 130 ఎంపీటీసీ స్థా నాలకు గాను 13 స్థానాలు బీసీలకు రిజర్వ్ అయ్యాయి. వాటికి అదనంగా జనరల్ స్థానాల్లోనూ 38 సీట్లను బీసీ లు గెలుచుకున్నారు. మొత్తంగా ఎంపీ టీసీ స్థానాల్లో 51 సీట్లు గెలిచిన బీసీలు తమ ఆధిపత్యం కొనసాగించా రు. అలాగే జిల్లాలో 16 జడ్పీటీసీ స్థానాలకు గాను బీసీ రిజర్వేషన్ స్థానాలు రెండు ఉన్నాయి. ఇవి పోను జనరల్ స్థానాల్లో నాలుగింటిని బీసీలు గెలచుకోగా మొత్తంగా ఆరుగురు బీసీలు జడ్పీటీసీలుగా ఎంపిక య్యారు. కేవలం 22 శాతం రిజర్వేషన్‌తోనే గత ఎన్నిక ల్లో సత్తాచాటిన బీసీలు, ఈసారి దాదాపు రెట్టింపు స్థా నాలు రిజర్వ్ అయ్యే అవకాశం ఉండటంతో... చట్ట సభ ల్లో తమ ప్రాతినిథ్యం మరింతగా పెంచుకోవాలనే కు తూహలంతో ఉన్నారు.

**జనరల్ కోటాలో బీసీల పట్టు...** జిల్లా వ్యాప్తంగా బీసీలు తమ కోటాను మించి గత ఎన్నికల్లో విజయం సాధించగా, రాబోయే ఎన్నికల్లో కూ డా అదే ఒరవడి కొనసాగించేదుకు సన్నాహాల్లో ఉన్నా రు. జిల్లా వ్యాప్తంగా ఈ సారి 306 గ్రామ పంచాయ తీలు (మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్‌లో 5 పంచా యతీలు విలీనం అయ్యాయి) ఉండగా జనరల్ కోటాలోనూ తమ పట్టు బిగించేందుకు బీసీలు ఇప్పటి నుంచే సాధ్యాసాధ్యాలపై కసరత్తు ప్రారంభించారు. జిల్లాలోని జనాభాలో 56 శాతానికిపైగా బీసీలు ఉండడంతో అత్య ధిక స్థానాలను కైవసం చేసుకునే దిశగా ప్రయత్నాలు జరుగుతున్నాయి. బీసీల డిమాండ్ మేరకు రాష్ట్ర ప్రభు త్వం 42 శాతం రిజర్వేషన్లను అమలు చేసేందుకు గట్టి ప్రయత్నమే చేస్తున్నట్లు ప్రస్తుత పరిస్థితులను బట్టి తెలుస్తోంది. ఆర్డినెన్స్ మార్గంలో రాబోయే స్థానిక సంస్థ ల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ అమలు చేసేందుకు మంత్రి వర్గం ఇప్పటికే నిర?యం తీసుకుంది. మండలం, జిల్లా, రాష్ట్ర యూనిట్లుగా రిజర్వేషన్లు కల్పించేందుకు ప్ర భుత్వం ప్రణాళికలు రచిస్తోంది. ఈ మేరకు పంచాయ తీరాజ్ చట్టం- 2018కి సవరణలు కూడ చేపట్టబోతోంది.

**ఆగస్టులో ఎన్నికల ప్రక్రియ....**

ఆర్డినెన్స్ విడుదలకాగానే పంచాయతీరాజ్‌శాఖ రిజ ర్వేషన్లను ఖరారు చేసి రాష్ట్ర ఎన్నికల కమిషన్‌కు అప్ప గించనుంది. ఎన్నికల కమిషన్ ముందుగా ఎంపీటీసీ, జ డ్పీటీసీ, ఎంపీపీ, జిల్లా పరిషత్ ఎన్నికలకు షెడ్యూల్ ను విడుదల చేయనుంది. కాగా ఓ వైపు రిజర్వేషన్ల ఖ రారుపై పంచాయతీరాజ్‌శాఖ కసరత్తు చేస్తుండగా, మ రోవైపు ఎన్నికల నిర్వహణకూ రాష్ట్ర ఎన్నికల సంఘం ఏర్పాట్లలో నిమగ్నమైంది. పంచాయతీరాజ్‌శాఖ చట్ట స వరణఆర్డినెన్స్‌ను గవర్నర్ ఆమోదించిన వెంటనే రిజ ర్వేషన్లను ఖరారు చేసేందుకు ప్రభుత్వం సన్నద్ధం అవు తున్నట్లు తెలుస్తోంది. రిజర్వేషన్‌ల ప్రక్రియ పూర్తికా గానే గరిష్టంగా 30 రోజుల్లో పరిషత్, సర్పంచ్ ఎన్నిక లను పూర్తి చేసేందుకు ఎన్నికల కమిషన్ కరసత్తు చే స్తోంది. ఈ లెక్కన ఆగస్టు చివరి వరకు స్థానిక ఎన్నికల ప్రక్రియ ముగించేందుకు ఏర్పాట్లు జరుగుతుండగా, ఆశావహులు టికెట్ల కోసం తమ తమ ప్రయత్నాల్లో నిమగ్నమై ఉన్నారు.

# పోలీసులకు కేటీఆర్ వార్నింగ్

బీఆర్ఎస్ సోషల్ మీడియా యాక్టివిస్ట్ శశిధర్ గౌడ్ అలియాస్ నల్లబాలు విషయంలో పోలీసుల తీరుపై పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారంలో ఎవరూ శాశ్వతంగా ఉండరని, తమకు కూడా ఒక రోజు వస్తుందని, అప్పుడు ప్రతి చర్యను సమీక్షిస్తామని డీజీపీని ఉద్దేశించి హెచ్చరించారు. రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలు, భయానక పరిస్థితులను ప్రజలు గమనిస్తూనే ఉన్నారని తెలిపారు. తమకు న్యాయ వ్యవస్థపై నమ్మకం ఉందని... తమ హక్కులను కాపాడుకునేందుకు తాము పోరాటం చేస్తూనే ఉంటామని చెప్పారు.

# ప్రజలకు అండగా ఉంటాం

## ఆలూరు టీడీపీ నాయకులతో మంత్రి భేటీ

ప్రజలకు టీడీపీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని జిల్లా ఇనచార్జి మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. గురువారం జిల్లా టీడీపీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు తిక్కా రెడ్డి, ఎంపీ బస్తిపాటి నాగరాజు, ఎమ్మెల్సీ బీటీ నాయుడుల ఆధ్వ ర్యంలో ఆలూరు నియోజకవర్గంలోని నాయకులతో కలిసి మంత్రి సమీక్షించారు. మంత్రి నిమ్మల మాట్లాడుతూ ఆలూరులో సుపరిపాలన తొలిఅడుగు కార్యక్రమానికి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆలూరు నియోజకవర్గం పరిశీలకుడు పూల నాగరాజు, నియోజకవర్గం పార్టీ అభ్యర్థి బి.వీరభద్రగౌడ్, రాష్ట్ర వాల్మీకి సంక్షేమ డెవలప్‌మెంట్ కార్పొరేషన చైర్మన కపట్రాళ్ల బొజ్జమ్మ, నాయకులు వైకుంఠం జ్యోతి, వైకుంఠం శివప్రసాద్, అశోక్ కుమార్ యాదవ్, టి.టిపపయ్య, ప్రహ్లాదరెడ్డి, మీనాక్షి నాయుడు, కె.నర్సిరెడ్డి, గుమ్మనూరు సుధాకర్ పాల్గొన్నారు.



# ఏపీలో 66 వ్యవసాయ మార్కెట్ కమిటీలకు చైర్మన్ల నియామకం...

ఆంధ్రప్రదేశ్‌లోని కూటమి ప్రభుత్వం వ్యవసాయ మార్కెట్ కమిటీల (ఏఎంసీ) నియామకాలపై కీలక నిర?యం తీసుకుంది. మొత్తం 66 వ్యవసాయ మార్కెట్ కమిటీలకు చైర్మన్‌లను ఖరారు చేసింది. ఈ నియామకాల్లో టీడీపీ నుంచి 53 మంది, జనసేన పార్టీ నుంచి 9 మంది, బీజేపీ నుంచి నలుగురు చైర్మన్‌లుగా అవకాశం పొందారు.

ఈ 66 చైర్మన్ పదవుల్లో సామాజిక వర్గాల ప్రాతినిధ్యాన్ని పరిగణనలోకి తీసుకున్నారు. బీసీ సామాజిక వర్గాల నుంచి 17 మంది, షెడ్యూల్డ్ కులాల (ఎస్సీ) నుంచి 10 మంది, షెడ్యూల్డ్ తెగల (ఎస్టీ) నుంచి ఐదుగురు, మైనారిటీల నుంచి ఐదుగురు చైర్మన్‌లుగా నియమితులయ్యారు. ఈ నియామకాలు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో వ్యవసాయ మార్కెట్ కమిటీలను బలోపేతం చేయడంతో పాటు, స్థానిక నాయకత్వానికి అవకాశం కల్పించే లక్ష్యంతో జరిగాయి.

ఈ చైర్మన్‌ల నియామకం ద్వారా వ్యవసాయ రంగంలో సమర్థవంతమైన నిర్వహణ, రైతులకు మెరుగైన సేవలు అందించేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉన్నట్లు తెలిపింది.

# కర్నూలు ఎయిర్ పోర్ట్ లో ముఖ్యమంత్రికి ఘన స్వాగతం






**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** ..కర్నూలు ఎయిర్పోర్ట్ లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారికి ప్రజా ప్రతినిధులు, అధికారులు ఘనంగా స్వాగతం పలికారు... నంద్యాల జిల్లా మల్యాల పంపింగ్ స్టేషన్ నుండి రాయలసీమ జిల్లాలకు కృష్ణా? జలాలను విడుదల కార్యక్రమానికి వెళ్లేందుకు జిల్లాకు విచ్చేసిన ముఖ్యమంత్రి మ. 12.37 నిమిషాలకు కర్నూలు ఎయిర్పోర్ట్ కు చేరుకున్నారు.. ఈ సందర్భంగా పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు ముఖ్యమంత్రి వర్యులు కి ఘనంగా స్వాగతం పలికారు.. స్వాగతం పలికిన వారిలో ఎమ్ఎల్ సి బిటి నాయుడు, కర్నూల్ ఎంపీ బస్తిపాటి నాగరాజు, జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, కోడుమూరు శాసనసభ్యులు బొగ్గుల దస్తగిరి, ఎమ్మిగనూరు శాసనసభ్యులు జయనాగేశ్వర రెడ్డి,

పత్తికొండ ఎంఎల్ఏ శ్యామ్ బాబు, కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, రాష్ట్ర కురువ సంక్షేమ %డ% డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రప్ప, రాష్ట్ర వాల్మీకి సంక్షేమ %డ% డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ, %ూాజూ% చైర్మన్ రమణ, ఏపీఎస్ఆర్టీసీ రీజనల్ చైర్మన్ పూల నాగరాజు, టీడీపీ జిల్లా అధ్యక్షులు తిక్కా రెడ్డి, మాజీ ఎంపీ సంజీవ్ కుమార్, మాజీ ఎంఎల్ సి ఇక్బాల్, ఆదోని మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు,

మంత్రాలయం టీడీపీ ఇంచార్జి రాఘవేంద్ర రెడ్డి, టీడీపీ నాయకులు తుగ్గలి నాగేంద్ర,వీరభద్ర గౌడ్, తదితరులు ఉన్నారు.. అనంతరం ముఖ్యమంత్రి కర్నూలు ఎయిర్ పోర్ట్ నుండి నంద్యాల జిల్లా మల్యాలకు బయలుదేరి వెళ్లారు..

## నంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మన్ ఆఫీసులో కనిపించని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఫోటో....



**నంద్యాల ప్రతినిధి::: జులై 17 (పల్లె వెలుగు)** రాష్ట్రంలో ఉన్న ప్రతి ప్రభుత్వ ఆఫీసులో తప్పనిసరిగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఫోటో ఉంచాలి అని సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాలు జారీ చేసినా కూడా సీఎం నారా చంద్రబాబునాయుడు ఆదేశాలు సైతం బేఖాతరు చేసిన నంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంటుపల్లి హరిబాబు....కూటమి ప్రభుత్వం ఏర్పడి దరిదాపు సంవత్సరం నర్ర కావస్తున్న కూడా ఇంతవరకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఫోటో ను ఏర్పాటు చెయ్యకపోవడం పై పలు విమర్శలకు తావిస్తున్నాయి...!!!మార్కెట్ యార్డ్ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసి దాదాపు రెండు నెలలు కావస్తున్న కూడా చైర్మన్ గుంటుపల్లి హరిబాబుకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఉన్నారు అన్న విషయం విస్మరించినట్లున్నారు కాస్తంత గుర్తు చేయండి జనసేన నాయకులారా....!!!!నంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంటుపల్లి హరిబాబు కు మరియు ఆఫీస్ సిబ్బందికి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పై గౌరవం లేకపోవడం అనడానికి ప్రత్యేక నిదర్శనంగా ఈ రెండు చాంబర్లలోని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లేని ఫోటో దర్శనం.....!!!జనసేన పార్టీ నాయకులకి ఇంత వరకు వారి దృష్టికి రాలేదేమో ఒకసారి జనసేన నాయకులు మార్కెట్ యార్డ్ ఆఫీసును దర్శించితే సదరు దృశ్యాలు అగుపిస్తాయి...!!! ప్రశ్నించే డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఫోటోలు నంద్యాల మార్కెట్ యార్డులో లేకపోవడంపై ప్రశ్నించలేని జన సేన నాయకులు ఇకనైనా మార్కెట్ యార్డ్ ఆఫీస్ ని సందర్శించి మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంటుపల్లి హరిబాబును ప్రశ్నించమని జనసేన కార్యకర్తలు మరియు పవన్ కళ్యాణ్ అభిమానులు కోరుతున్నారు

## మున్సిపల్ స్కూల్ ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టండి



**నంద్యాల ప్రతినిధి. జూలై 17 . (పల్లె వెలుగు):**మున్సిపల్ కమిషనర్ కి ఎమ్మెస్ నగర్ నందు ఉన్న మున్సిపల్ స్కూల్ యొక్క ప్రహరీ గోడ నిర్మాణం గురించి 30 వ వార్డు ఎమ్మెస్ నగర్ నందు ఉన్న మున్సిపల్ స్కూలును ప్రైమరీ స్కూల్ నుండి మున్సిపల్ హై స్కూల్ గా అప్ గ్రేడ్ చేయడం జరిగింది.ఈ స్కూల్ నందు ఆరు సంవత్సరాల వయసు నుండి అనగా ఒకటో తరగతి నుండి 14 సంవత్సరాల బాల బాలికలు విద్యను అభ్యసిస్తున్నారు.సదర్ స్కూల్ నందు ప్రహరీ గోడ లేనందున ఇతరులు స్కూల్లోనికి ప్రవేశించి రాత్రివేళ సమయంలో అసాంఘిక కార్యక్రమాలు జరుగుటకు అవకాశం ఉంది.సదరు విషయం కమిషనర్ కి తెలియజేస్తూ ఎమ్మెస్ నగర్ నందు ఉన్న మున్సిపల్ స్కూల్ కు వెంటనే ప్రహరీ గోడ నిర్మించదలచిందిగా కమిషనర్ నునంద్యాల జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ ధనాల రవికాంత్ బాబు కోరారు.సదరు విషయం మా యొక్క ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటింగ్ కమిటీ మీటింగ్ నందు జిల్లా మెజిస్ట్రేట్ అయినటువంటి కలెక్టర్ కి కూడా తెలపడం జరిగింది.

# శ్రీ చక్రలో వైద్యుల నిర్లక్ష్యం..





## మహిళా మృతి

**ఆసుపత్రిపై దాడి చేసిన బంధువులు**
**ఫర్నిచర్,అద్దాలు ధ్వంసం**
**భర్త పిర్యాదు మేరకు కేసు నమోదు**
**దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు**

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** .కర్నూలు నగరం,కల్లూరు చెన్నమ్మ సర్కిల్,శ్రీచక్ర ఆసుపత్రిలో వైద్యుల నిర్లక్ష్యం వల్ల మహిళా మృతి చెందిన ఘటన జరిగింది.ఈ నేపథ్యంలో గురువారం మహిళా కుటుంబ సభ్యులు ఆసుపత్రిపై దాడి చేశారు.రాళ్లు,కర్రలతో అద్దాలు,ఫర్నిచర్ పగులగొట్టడంతో ఉద్రిక్తత నెలకొంది.సమాచారం తెలుసుకున్న నాల్గవ పట్టణ పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని మహిళ కుటుంబ సభ్యులకు సర్దిచెప్పేందుకు ప్రయత్నం చేశారు.దాడికి పాల్పడిన వారిని పోలీస్ స్టేషన్ కు తరలించారు. బాధితుల వివరాలు ఇలా ఉన్నాయి... అనంతపురం జిల్లా,పామిడి మండలంకు చెందిన వడ్ల పోతులూరి ఆచారి,వడ్ల శారదమ్మలు కుమార్తె వడ్ల అనిత (20)ను,గత 14నెలల కిందట కర్నూలు జిల్లా,కల్లూరు ఎస్టేట్ కు చెందిన నాగ ప్రసాద్ కు ఇచ్చి వివాహం జరిపించారు.అయితే ఈ నెల 15వ తేదీన అనితకు జ్వరం రావడంతో చికిత్స నిమిత్తం శ్రీచక్ర ఆసుపత్రిలో చేర్పించారు.ఉదయం నుండి సాయంత్రం వరకు చికిత్స అందించిన వైద్యులు అనితను సాయంత్రం డిశ్చార్జ్ చేశారు.చికిత్సలో భాగంగా ఆసుపత్రి వైద్యులు రాసిన మందులు కొనుగోలు చేసి ఆమెను ఇంటికి తీసుకెళ్లారు. ఆసుపత్రి నుండి తీసుకెళ్లిన మందులు ఉపయోగించింది.దీంతో ఒక్క సారిగా విషమించింది.కంగారుపడిన కుటుంబ సభ్యులు హుటాహుటిన మరల 16వ తేదీ రాత్రి సమయంలో శ్రీచక్ర ఆసుపత్రికి తరలించారు.ఆసుపత్రి వైద్యులు చికిత్స అందించకుండా నిర్లక్ష్యం వహించడం, కనీసం ప్రాథమిక పరీక్షలు సైతం చేయకపోవడం,బాధిత మహిళను ఆసుపత్రి బయటే ఉంచి ఇబ్బందులకు గురిచేశారని చెప్పారు.అంతేకాకుండా తమ ఆసుపత్రిలో చికిత్స తీసుకున్న ఓపి పత్రం తీసుకురావాలని భర్తను ఒత్తిడి చేశారు.ఈ నేపథ్యంలో భర్త ఇంటికి వెళ్లి ఓపి తీసుకువచ్చేలోపు అనిత మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు ఆరోపించారు.చికిత్స కోసం వచ్చిన మహిళా పట్ల ఆసుపత్రి వైద్యులు తీరు దుర్మార్గం అన్నారు.సాధారణ జ్వరంతో ఎలా చనిపోతారని ప్రశ్నించారు.గతంలో కూడా తమ బంధువుల అమ్మాయికి గరసేంచి చికిత్స కోసం ఆసుపత్రికి వస్తే రూ.70వేలు వసూల్ చేసిన



కూడా మహిళకు సరైన చికిత్స అందించకపోవడంతో అప్పుడు కూడా అమ్మాయి మృతి చెందడం జరిగింది అని తెలియచేశారు.రోగుల పట్ల శ్రీచక్ర ఆసుపత్రి నిర్లక్ష్యధోరణిపైపూర్తి విచారణ జరిపించి,తమకు న్యాయం చేయాలనీ కుటుంబ సభ్యులు డిమాండ్ చేశారు. అనిత భర్త నాగప్రసాద్ పిర్యాదు మేరకు నాల్గవ పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.అనంతరం పోలీసులు మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.అయితే ఈ కేసులో పోస్ట్ మార్టం నివేదికపై న్యాయం ఆధారపడి ఉంది.జరిగిన ఘటనపై మీడియా బృందం ఆసుపత్రి అధికారులను వివరణ కోరగా సరైన స్పందన లేకపోవడంతో అనిత మృతి పట్ల అనేక అనుమానాలకు తావిస్తున్నాయి.

## హుషారుగా ఇంటింట ప్రచారం



**బండి ఆత్మకూరు పల్లె వెలుగు జూలై 17 :** సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా తెలుగుదేశం పార్టీకి చెందిన కార్యకర్తలు హుషారుగా ఇంటింట ప్రచారం కార్యక్రమాన్ని నిర్వహిస్తూ ఉన్నారు. తొలి అడుగు కార్యక్రమం పట్ల పార్టీ కార్యకర్తలందరూ ఆయా గ్రామాలలో సూపర్ సిక్స్ ద్వారా ప్రభుత్వం పేద ప్రజలకు అందించే పథకాలను ప్రజలకు తెలియచెప్పాలంటూ శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు కార్యకర్తలు ఇంటింటా ప్రచార కార్యక్రమంలో మునిగిపోయారు. కార్యకర్తలతో పాటు ఎమ్మెల్యే బుడ్డా బండి ఆత్మకూరు మండలంలోని గ్రామాలలో పర్యటిస్తూ ప్రభుత్వం అమలు చేసే పథకాలను గురించి ప్రజలకు వివరిస్తున్నారు. బుధవారం సోమయాజుల పల్లె గ్రామంలో నిర్వహించిన తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్నారు. మండలంలోని ప్రతి గ్రామంలోనూ కార్యకర్తలు ఇంటింటా తిరుగుతూ తెలుగుదేశ ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని అమలు చేస్తున్న పథకాలను గురించి వివరిస్తూ ముందుకు సాగుతున్నారు. బండి ఆత్మకూరులో గురువారం గ్రామ అధ్యక్షుడు బైరెడ్డి లక్ష్మిరెడ్డి ఆధ్వర్యంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని చేపట్టారు. మధుసూదన్ రెడ్డి బూత్ కన్వీనర్ అంజద్ అలీ కూడా తొలి అడుగు కార్యక్రమాన్ని చేపట్టారు. ఎర్రగుంట్ల గ్రామంలో 169 బూతులో గోవింద్ రెడ్డి సిద్దయ్య లు, ఏ కోడూరులో నర్ల నాగేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా గాలి చెన్నయ్యపాలెంలో ఇంటింటా తిరుగుతూ ప్రభుత్వ అమలు చేసే పథకాలను గురించి ప్రజలకు వివరించారు. ప్రజా సమస్యలను గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జి చిన్న లింగారెడ్డి యూనిట్ ఇన్చార్జి మధు బూత్ కన్వీనర్లు మోహన్ రావు విజయకుమార్ సోషల్ మీడియా కన్వీనర్ రాజ్ కుమార్ తో పాటు టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య నిర్వహణలో పర్యవేక్షక సిబ్బందే కీలకం



**అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవు**
**వారంలోగా పారిశుద్ధ్యం మెరుగుపరచాలి**
**వాణిజ్య దుకాణాల వద్ద చెత్తకుండీలు తప్పనిసరి**
**4 రోజుల్లో ట్రేడ్ బకాయిలను వసూలు చేయాలి**
**నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ ఆదేశం**

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** నగరంలో మెరుగైన పారిశుద్ధ్యాన్ని అందించడంలో పర్యవేక్షక సిబ్బందిదే కీలక పాత్ర అని నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ్ అన్నారు. గురువారం స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో పారిశుద్ధ్య విభాగ పర్యవేక్షక సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. ప్రజారోగ్యం బాగుండాలంటే పారిశుద్ధ్య క్రమంగా ఉండాలని, అదేవిధంగా ప్రజల సహకారం కూడా అంతే అవసరమని పేర్కొన్నారు. వారంలోగా పారిశుద్ధ్యాన్ని గాడిలో పెట్టాలని, పర్యవేక్షక సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా పారిశుద్ధ్య లోపిస్తే ఇకపై సంబంధిత వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వారానికి ఒకసారి ప్రతి డ్రైనేజీ కాలువలో పూడికతీత పనులు చేపట్టాల్సిందేనని, కార్మికులు యూనిఫాం ధరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వాణిజ్య దుకాణాల వద్ద చెత్తకుండీలు తప్పనిసరి ఉండేలా చూడాలని కమిషనర్ ఆదేశించారు. అదేవిధంగా విధంగా ట్రేడ్ లైసెన్స్ బకాయిల వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించాలని, నాలుగు రోజుల్లో బకాయిలను పూర్తి స్థాయిలో రాబట్టాలని ఆదేశించారు. మొండి బకాయిదారులపై అవసరమైన చర్యలు తీసుకునేందుకు వెనుకాడొద్దని స్పష్టం చేశారు. త్వరితగతిన బకాయిలను వసూలు చేయడానికి ఆయా సచివాలయంలోని సహాయ సెక్రటరీల సహకారం తీసుకోవాలని, బృందంగా ఏర్పడి 4 రోజుల్లో బకాయిల వసూళ్లను పూర్తి చేయాలని ఆదేశించారు.



**అన్న క్యాంటీన్లో ఆహారం రుచికరంగా ఉండాలి** నగర పరిధిలో ఉన్న 5 అన్న క్యాంటీన్లలో మూడు పూటలా ఆహారం రుచికరంగా ఉండాలని, నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాల్సిందేనని కమిషనర్ పి.విశ్వనాథ్ నిర్వాహకులను ఆదేశించారు. గురువారం ఆయన సెట్విన్ కార్యాలయం సమీపంలోని అన్న క్యాంటీన్ను, అలాగే కృష్ణ? నగర్, కల్లూరు, బిర్లా కాంపౌండ్, వెంకటరమణ కాలనీ ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులను ఆకస్మిక తనిఖీ చేశారు. పారిశుద్ధ్య పనులను సక్రమంగా నిర్వహించాలని, సమన్వయంతో దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలని సూచించారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ?, డిప్యూటీ కమిషనర్ సతీష్ రెడ్డి, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, పారిశుద్ధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు, తదితరులు, పాల్గొన్నారు.


## పంట పొలాల్లోకి తెలుగు గంగా నీరు..

### నీరు ఉధృక్తతో కరిగిపోతున్న కాలువ గట్లు..

### రైతుల అవస్థలు..



**మహానంది, పల్లె వెలుగు** మహానంది మండలం 11ఎ బ్లాక్ ద్వారా నీరు నంది పల్లె వైపు కాలువలో ప్రవహిస్తోంది. కాలువ గట్టు కరిగిపోవడంతో స్థాయికి మించి పారుతున్న నీరు అరటి తోటలతో పాటు ఇతర పంట పొలాలను ముంచేత్తుతోంది. దీంతో ఆయా పంట పొలాల రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల వెలుగోడు జలాశయం ద్వారా ప్రభుత్వం అధికారికంగా నీటిని తెలుగు కాలువకు దిగువకు సాగునీరు వదిలింది తెలిసిందే. ఈక్రమంలోనే ఉధృతంగా ప్రవహించే మీరు పలు బ్లాక్ ల ద్వారా చెరువులు కాలువలకు నీరు వెళుతోంది. దీంతో తోటల్లో నిలిచిపోయే నీరుతో భూమి అధికంగా నానిపోయి ఏదైనా చిన్న గాలి వీస్తే తోటలు పడిపోతాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.



# నెరవాటి ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో విద్యార్థి ప్రతినిధుల ఎన్నికలు









నంద్యాల ప్రతినిధి. జూలై 17 . (పల్లె వెలుగు ):నెరవాటి ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో ఇటీవల హెడ్ బాయ్, హెడ్ గర్ల్, హౌస్ క్యాప్టన్లు, వైస్ క్యాప్టన్లు, ప్రిఫెక్టులు మరియు క్లాస్ మానిటర్ల ఎన్నికలు మన దేశంలో జరిగే ఎమ్మెల్యేలు మరియు ఎంపీల సాధారణ ఎన్నికల మాదిరిగా నిర్వహించబడ్డాయి. విద్యార్థులు ఈ ఎన్నికల్లో ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రచార కార్యక్రమాలు, ఓటింగ్ ప్రక్రియ, ఓటర్ స్లిప్‌లు, బ్యాలెట్ బాక్సులు, మరియు చేతిపై ముద్ర వేయడం వంటి అంశాల ద్వారా పూర్తి ప్రజాస్వామ్య అనుభవాన్ని విద్యార్థులు పొందారు. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, బాధ్యతాయుతమైన వైఖరి మరియు నైతిక విలువలను పెంపొందించడంలో ముఖ్య పాత్ర పోషించింది. ఈ సందర్భంగా స్కూల్ చైర్మన్ ఎన్. ఆనంద్ గుప్తా , డైరెక్టర్ ఎన్. రోహిత్ మరియు ప్రిన్సిపాల్ మోమిన్ ఫరాయతుల్లా గారు విద్యార్థులతో మాట్లాడారు. వారు ఓటు హక్కు యొక్క ప్రాముఖ్యతను వివరించి, ప్రజాస్వామ్యంలో ఓటు వేయడం ఎంత గొప్ప బాధ్యతయో విద్యార్థులకు అర్థమయ్యేలా చెప్పారు. ఓటు హక్కు మనకు ఇచ్చిన గొప్ప హక్కు మాత్రమే కాకుండా, అది మన దేశ భవిష్యత్తును తీర్చిదిద్దే శక్తిగా వారు వివరించారు. అలాగే పోటీలో పాల్గొన్న విద్యార్థులందరికీ శుభాకాంక్షలు తెలిపారు మరియు ఎన్నికలో విజయం సాధించిన వారిని హృదయపూర్వకంగా అభినందించారు. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో ప్రజాస్వామ్య విలువలను నాటేందుకు చేసిన ప్రయత్నంగా నిలిచిందని పేర్కొన్నారు.

## చెంచు గిరిజనులను అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ కేటాయించాలి



శ్రీశైలం. జూలై 17 . (పల్లె వెలుగు ):చెంచు గిరిజనుల అందరికీ మేకలు గొర్రెలు బర్రెలు ఇచ్చి అభివృద్ధి చిందేలా ప్రభుత్వం ఆదుకోవాలి కొమురం భీం ఆదివాసి చెంచు గిరిజన సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షుడు వై ఆశీర్వాదం రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు .శ్రీశైలం ఐటీడీఏ ప్రాజెక్టు ఆఫీసు నందు ఏపీవో రమేష్ కుమార్ కి కొమరం భీమ్ ఆదివాసి చెంచు గిరిజన సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆయనకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఆ సంఘం గౌరవ అధ్యక్షులు ఆశీర్వాదం మాట్లాడుతూ చెంచు గిరిజనులు అర్హులైన అందరికీ వారి వారి కుటుంబాలు అభివృద్ధి బాటలో నడిచేందుకు వారి జీవన ప్రమాణాలు మెరుగుపరుచుకునేందుకు జీవించుటకు వారికి గొర్రెలు, బర్రెలు మేకలు ఇచ్చి ప్రభుత్వం వారు అభివృద్ధి చెందేలా చేయాలి వారి అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం వారిని ఆర్థికంగా ఆదుకోవాలని. ఎన్నో చెంచు గిరిజన గుడాల్లో చెంచులకు ఉపాధి లేక సరైన పనులు లేక అడవికి పోదామంటే పనులు లేకపోవడంతో వారి తింటానికి తిండి లేని పరిస్థితుల్లో కొన్ని గుడాల చెంచు గిరిజనులు దుతరే పరిస్థితుల్లో ఉన్నారు .ఎక్కడ ఉపాధి దొరక్క ఆకలితో ఉంటున్నారని. కొంతమందికి రేషన్ కార్డు లేక ప్రభుత్వ కోటా బియ్యం అందక చెంచు గిరిజన కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని. అర్హులైన చెంచులందరికీ లోన్లు మంజూరు చేయించి అభివృద్ధి చేయాలని. ఏం చేస్తే చెంచులు అభివృద్ధి చెందుతారు అధ్యయనం చేసి వారికి అవన్నీ అందించాలి అని రాష్ట్ర ప్రభుత్వం చెంచు గిరిజనుల అభివృద్ధి కోసం శ్రీశైలం ఐటీడీఏ ప్రాజెక్టుకి బడ్జెట్ కేటాయించి చెంచు గిరిజనులు అభివృద్ధి చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరడమైనది. ఏపీవోను కలిసిన వారిలో దాసరి అంకన్న కే లక్ష్మి మూగమ్మ వెంకటమ్మ సువార్త కే మల్లికార్జున. వీరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాలతో భవిష్యత్తు అంధకారం

బండి ఆత్మకూరు పల్లె వెలుగు జూలై 17: యువత మాదకద్రవ్యాలకు అలవాటు పడితే భవిష్యత్తు అంధకారంగా మారుతుందని ఎస్ఐ జగన్మోహన్, ఈగల్ సిబ్బంది పేర్కొన్నారు. బండి ఆత్మకూరు ప్రభుత్వ కళాశాలలో గురువారం మాదకద్రవ్యాల పై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈగల్ టీం ఐజి రవికృష? ఆదేశాల మేరకు, నంద్యాల జిల్లా ఎస్పీ అది రాజ్ సింగ్ రాణా మరియు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ యుగంధర్ బాబు సూచనలతో బండి ఆత్మకూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మాదకద్రవ్యాల అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ జగన్మోహన్ మాట్లాడుతూ యువత మాలగద్రవ్యాల వాడకం నుంచి దూరంగా ఉండాలని విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉందని సిగరెట్లు త్రాగడం, మందు తాగడం, ఫ్యాషన్ గా ఫీల్ అవుతున్నారని అన్నారు. అది నాశనానికి తొలిమెట్టు అని చివరకు గంజాయి ఇతర మత్తు పదార్థాలకు బానిసై జీవితం నాశనం అవుతుందని అన్నారు. అటువంటి వాటికి దూరంగా ఉండాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థుల చేత "డ్రగ్స్ వద్దు బ్రో " హనీ ఎస్ఐ చెప్పించారు. ఈగల్ సిబ్బంది మాట్లాడుతూ ఉంటే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1972 కానీ వాట్సాప్ నంబరు 89 77 78 19 72 కు సమాచారం ఇవ్వాలని అలా సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోపంగా ఉంచడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బండి ఆత్మకూరు ఎస్ఐ జగన్మోహన్, సిబ్బంది బెస్త వెంకటేష్ శివలింగం టీం సిబ్బంది ప్రసాద్, మనోహర్ తో పాటు, కళాశాల ప్రిన్సిపాల్ వెంకట్ నారాయణ, లెక్చరర్లు రఘునాథరెడ్డి, నజీరుద్దీన్ తదితరులు పాల్గొన్నారు



# వేతనం అడిగితే టర్మినేషన్ లెటర్ ఇవ్వడం అన్యాయం.

### సీఐటీయూ నేతలు.



పల్లె వెలుగు నంద్యాల రూరల్. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఎంవోయూ ప్రకారం వేతనాలు 18,600 ఇవ్వాలని శాంతియుతంగా నిరసన తెలియజేసిన సెక్యూరిటీ గార్డ్స్, సూపర్వైజర్లైన ఎన్ చెన్నయ్య, నాగన్న ను అక్రమంగా తొలగించడం అన్యాయమని సి ఐ టి యు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వి.ఏసురత్నం, ఏ. నాగరాజు, సిఐటియు జిల్లా కార్యదర్శి వి.బాల వెంకట్ లు అన్నారు. గురువారం నంద్యాల పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న సెక్యూరిటీ గార్డ్స్, సూపర్వైజర్లు విధులు బహిష్కరించి ఆసుపత్రి ఆవరణంలో నిరసన దీక్ష చేపట్టారు. ఈ నిరసన దీక్షకు నాగన్న అధ్యక్షత వహించగా సిఐటియు జిల్లా నాయకులు పాల్గొని మాట్లాడుతూ గత తొమ్మిది సంవత్సరాల నుండి ఈగల్ హంటర్ అనే సంస్థ కాంట్రాక్టర్ సెక్యూరిటీ గార్డ్స్ ను దోచుకుని తింటున్నారని రాష్ట్ర ప్రభుత్వం ఎంవోయూ ప్రకారం వేతనం ఇవ్వమని సర్కులర్ జారీ చేసిన కాంట్రాక్టర్ కార్మికులను వేతనాలు పెంచమని అడిగితే అందుకు నాయకత్వం వహించిన వాళ్లను బెదిరిస్తూ పర్మిషన్ లెటర్ ఎట్లా ఇస్తాడని ప్రశ్నించారు. గత 12 సంవత్సరాల నుండి విధుల పట్ల అంకితభావంతో ఆసుపత్రి లోని రోగులతో సమన్వయంతో పనిచేస్తున్నారని కేవలము వేతనాలు ఎంవోయూ ప్రకారం ఇవ్వమని అడిగితే ఉద్యోగాల నుంచి తీసేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. అంటే మీరు ఏజెన్సీ ఎనిమిది వేలు ఇస్తే తీసుకోవాలా అని యాజమాన్యాన్ని నిలదీశారు. 45 మంది చేయాల్సి పనిని 37 మందితో చేయిస్తున్నారే అప్పుడు కనపడలేదా టెర్మినేటర్ లెటర్లు అంటూ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మిగిలిన 8 మంది వేతనాలను ఎవ్వరు తింటున్నారని ప్రశ్నించారు. వేతనాలు ఎవరు తింటున్నారో నెగ్గు తేల్చాలని, కార్మికులు కు ఈ.ఎస్.ఐ పిఎఫ్ సక్రమంగా చెల్లించలేని స్థితిలో ఈ కాంట్రాక్టర్ వ్యవహరిస్తున్నాడని విమర్శించారు. కార్మికుల హక్కులు ఏమైనా అడిగితే వాళ్లను బెదిరించి ఉద్యోగాల్లో నుంచి తీసివేయటం వాళ్ళ కుటుంబాలను రోడ్లపాలు చేయడం వీరికి సర్వసాధారణమైందన్నారు. ఇలాంటి ఈగల్ హంటర్ అనే కాంట్రాక్టర్ మాత్రం రెండు ఉద్యోగాలు చేస్తూ పబ్బం గడుపుకుంటున్నాడన్నారు. ఇక్కడేమో తక్కువ వేతనం రూ. 8,300 ఇస్తూ చేతులు దులుపుకుంటున్నాడని ఇది ఎంత వరకు సబబని, ప్రభుత్వ అధికారులు గుర్తించాలని వారు కోరారు. ఎవరైతే వాళ్ల అడుగులకు మడుగులుతుతారో వాళ్లకు మాత్రం రెండు ఉద్యోగాలు కల్పించి గవర్నమెంట్ హాస్పిటల్లోను, మెడికల్ కళాశాలలోను రెండు ఉద్యోగాలు పని చేయించుకుంటున్నారని ఆరోపించారు. ఇది సరైన పద్ధతి కాదని, జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని విధుల్లో నుంచి తొలగించిన కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని లేకపోతే సిఐటియు ఆధ్వర్యంలో శానిటేషన్ కార్మికులను కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ కార్మికులను కలుపుకొని ఆందోళన ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏపీ సెక్యూరిటీ గార్డ్స్ యూనియన్ నాయకులు నాగన్న, చెన్నయ్య, బాలయ్య, ఆది రమణ, నరేష్ , శ్రీను, జయరాజు, హైమావతి లతా తో పాటు నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రి మరియు నంద్యాల మెడికల్ కళాశాల సెక్యూరిటీ కార్మికులు పాల్గొన్నారు.

## సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో మండల కన్వీనర్ చంద్రశేఖర్




సి.బెళగల్ పల్లె వెలుగు జూలై 17 తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కేడి సిసి బి చైర్మన్ డి విషు?వర్ధన్ రెడ్డి ఆదేశానుసారంగా కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి ఆదేశాల మేరకు సి బెళగల్ మండలం గొల్లల దొడ్డి గ్రామంలో సి బెళగల్ మండల కన్వీనర్ బి.ఎం చంద్రశేఖర్ ఆధ్వర్యంలో గొల్లలదొడ్డి గ్రామ నాయకులు 158 బూతులో డోర్ టు డోర్ తిరిగి సూపర్ సిక్స్ హామీలలో లో భాగంగా కూటమీ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరించి కూటమీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పెన్షన్ 4వేలు దివ్యాంగులకు 6వేలు పూర్తి వైకల్యం ఉన్నవారికి 15వేలు సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు అలాగే తల్లికి వందనం ఇంట్లో ఎంతమంది పిల్లలు బడికి పోతే అంతమందికి 15వేలు త్వరలో అన్నదాత సుఖీభవ లబ్ధిదారుల అకౌంట్లో జమ చేస్తారని అలాగే ఆగస్టు 15వ తేదీ ఫ్రీ బస్సు వస్తుందని ప్రజలకు తెలియజేశారు ఇందులో భాగంగా మండల కన్వీనర్ %దీవీ% చంద్రశేఖర్ జగన్ రెడ్డి వెంకటేష్ గౌడ్ దుదువలి ఖాజావలి జగన్ చంద్రశేఖర్ గొల్లలదొడ్డి గ్రామం నాయకులు సి బెళగల్ మండల నాయకులు స్వామి వెల్డింగ్ వీరన్న పాల్గొన్నారు

## ఎరువుల దుకాణాలను ఆకస్మిక తనిఖీ నిర్వహించిన విజిలెన్స్ అధికారులు

సి బెళగల్ పల్లె వెలుగు జూలై 17 సి బెళగల్ మండలంలోని గురువారం మండల పరిధిలోగల ఎరువు పురుగుమందు ల దుకాణాలను మండల వ్యవసాయ అధికారి తో పాటు వ్యవసాయ శాఖ మరియువిజిలెన్స్ అండ్ పోస్ట్ మెంట్, వారు సంయుక్తంగా కమిటీలుగా ఏర్పడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉత్తర్వుల ప్రకారం అన్ని ఎరువు పురుగు మందుల దుకాణాలను ఒంగోలు ఏడిఏ రమేష్ బాబు మరియు కడప విజిలెన్స్ సిఐ వెంకట నారాయణ మరియు మండల వ్యవసాయాఅధికారి జి మల్లేష్ కుమార్ ఆకస్మికంగా తనిఖీచేసి పలుదస్రాలను, రికార్డులను స్టాక్స్ ను పరిశీలించారు సి బెలగల్ మండల పరిధిలోని దుకాణాలైనా శివ సాయి ఫెర్టిలైజర్స్ దుకాణం నందు ఎరువుల మందు స్టాక్స్ ను 2,09100/-రూపాయల విలువ గల స్టాక్స్ ను స్టాప్ సేల్స్ మరియు అదేవిధంగా కిసాన్ మాల్ నందు ఈపాస్ యంత్రంలో మరియు స్టాక్ రిజిస్టర్ నందు వ్యత్యాసం గుర్తించి 5,22,093/-విలువగల స్టాక్ ను స్టాప్ సేల్స్ ఇవ్వడం జరిగింది. అదేవిధంగా ఓం శ్రీ నాగ సాయి ఏజెన్సీస్ దుకాణం నందు ఎరువులను కూడా 1, 85765/-విలువగల స్టాక్ ను స్టాఫ్ సేల్స్ ఇవ్వడం జరిగిందని వ్యవసాయ అధికారి మరియు అధికారులు తెలియజేశారు. కావున ఎడిఏ మాట్లాడుతూ కచ్చితంగా రైతులకు తప్పనిసరిగా బిల్లులు ఇవ్వాలని, ఎమ్మార్పీ ధరల కన్నా అత్యధికంగా అమ్మిన వారి పైన కఠి చర్య కఠిన చర్యలు తీసుకోబడునని వారి యొక్క లైసెన్స్ ను రద్దు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. రైతులు కూడా తప్పకుండా ఎరువు పురుగుమందులను తీసుకున్నప్పుడు వారి దగ్గర నుంచి రసీదు పొందవలెనని తెలియజేశారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది ఎంపీ ఓ వెంకటేష్ తో పాటు డీలర్ సోదరులు పాల్గొన్నారు.



# నేరాలపై అవగాహన సదస్సు



బండి ఆత్మకూరు పల్లె వెలుగు జూలై 17 : సమాజంలో జరుగుతున్న వివిధ నేరాలను గురించి బండి ఆత్మకూరు ఎస్సై జగన్మోహన్ గురువారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అవగాహన సదస్సును నిర్వహించారు. ఎస్ఐ తో పాటు ఈగల్ బృందం వారు అవగాహన సదస్సును నిర్వహించారు. యువత మత్తు పదార్థాలకు అలవాటు పడితే వాటి వలన కలిగే పరిణామాల గురించి, స్టూడెంట్ లకు వివరించారు. సైబర్ నేరాలు, మోసాలు, ట్రాఫిక్ నియమ నిబంధనలను గురించి కూడా వారు సదస్సులో వివరించడం జరిగింది. సదస్సులో ప్రభుత్వ జూనియర్ కళాశాల వెంకటనారాయణ, లెక్చరర్లు రఘునాథరెడ్డి, నజీరుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

## ఖరీఫ్ సీజన్ 2025 - 26 నందు నీటి విడుదల కార్యక్రమం చేపట్టిన ఎన్ ఎమ్ డి ఫయాజ్ .



పల్లె వెలుగు నంద్యాల. కేసి కెనాల్ డివిజన్ పరిధి లోని కేసి కెనాల్ (ఆర్) సబ్ డివిజన్ నంద్యాల పరిధిలో గోస్పాడు మండలం జిల్లెల్ల గ్రామ సమీప పరిధిలో గల 16 వ లాక్ పసురపాడు ఛానల్, ఎస్కేప్ లీక్ ఛానల్ మరియు రేవనూరు ఛానల్ ఆఫ్టిక్ స్లైస్ నందుఖరీఫ్ సీజన్ 2025-26 గాను నీటి విడుదల కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం రాష్ట్ర తెలుగుదేశం పార్టీ యువ నాయకులు ఎన్ ఎం డి ఫయాజ్ మరియు కేసి కెనాల్ అధికారులు బి రవికుమార్ (డి ఈ ఓ) ఎం రాధా క్రిష? (ఏఈ) మరియు నీటి పారుదల సంఘం అధ్యక్షులు శీలం భాస్కర్ రెడ్డి (డిసి ప్రెసిడెంట్) ఎం సుబ్బారావు (డబ్ల్యూ ఏ ప్రెసిడెంట్) చంద్రశేఖర్ రెడ్డి (డబ్ల్యూ ఏ ప్రెసిడెంట్) మరియు రైతు సంఘం అధ్యక్షులు ద్వారం వీర రెడ్డి, బాలిశ్వర్ రెడ్డి, వెంకటేశ్వర్రావు, సదా శివారెడ్డి, పేరయ్యే చౌదరి తదితరులు మరియు నీటి ఆయుకట్టు రైతులు దూదేకుల చిన్న హుస్సేనయ్య పల్లె విశ్వనాథ్ రెడ్డి మరియు ఆయా గ్రామాల రైతులు తదితరులు పాల్గొని హర్షం వ్యక్తం చేశారు.



## రైతులు లాభసాటి వ్యవసాయం చేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యం.

### జిల్లా ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్ట్ మేనేజర్ శ్రీనివాసులు .




బనగానపల్లె. జూలై 17 . (పల్లె వెలుగు ):రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజా ఆరోగ్య పరిరక్షణ దృష్ట్యా, రైతులు ప్రకృతి వ్యవసాయ రంగంలో ప్రభుత్వం నుండి రైతులు లాభసాటి వ్యవసాయం చేయాలన్న లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ గా మార్చేందుకు ప్రకృతి వ్యవసాయం వైపు అడుగులు వేసేలా ప్రకృతి వ్యవసాయ అధికారులకు సూచనలు ఇవ్వడం జరిగింది. ఇందులో భాగంగా నంద్యాల జిల్లాలోని బనగానపల్లె మండలంలోని ఎనకండ్ల గ్రామంలో, పండ్లాపురం గ్రామంలో సి. లత, బాలహుసేని కౌలు పొలంలో "ఎ" గ్రేడ్ మోడల్ మొక్కజొన్న,బార్డర్ గ్రాప్ కంది,అంతర్ పంటగా అలసంద, సద్దలు, రాగులు, కూరగాయల పంటలో మట్టికాయ, బీరకాయ పంటల విధానం గురించి , అదేవిదంగా నవ ధాన్యాల సాగులో 30 రకాల పంట సాగును నంద్యాల జిల్లా ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్ట్ మేనేజర్ శ్రీనివాసులు, జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ కార్యాలయం నుండి అడిషనల్ ప్రాజెక్ట్ మేనేజర్ అబ్దుల్ సలాం, ఎన్ఎఫ్ఏ రవీంద్ర ఆచారి, మౌనిక, ఎం.టి విజయ భాస్కర్ పరిశీలించారు. అనంతరం జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ శ్రీనివాసులు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రైతులు ప్రకృతి వ్యవసాయం పై అవగాహన లేక అధిక పెట్టుబడులు పెట్టి పంటలు సాగు లో సరైన రీతిలో దిగుబడులు రాకపోవడంతో రైతులు భారీగా నష్టపోతున్నారని తెలిపారు. అందుకోసమే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ గా తీర్చి దిద్దేందుకు అడుగులు వేస్తున్నారని , రైతాంగం లాభసాటి వ్యవసాయం చేయాలన్న దృఢ సంకల్పంతో , ప్రకృతి వ్యవసాయం ప్రత్యేక దృష్టి పెట్టి ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేయడం జరిగిందన్నారు. ఇప్పటికైన రైతులు ప్రకృతి వ్యవసాయం పద్ధతిలో మొక్క జొన్న, కంది, సద్దలు, రాగులు వంటి 30 రకాల విత్తనాల పంటసాగు చేసి లాభసాటి గా ఆదాయం పొందాలని సూచించారు.



# సుందరనగరంలా తీర్చిదిద్దాలంటే ప్రజలు,వ్యాపారస్తులు సహకరించాలి.





**120 మైక్రాన్ లోపు ప్లాస్టిక్ కవర్లు నిషేధించాలి.**

**బంగారు కుటుంబాలకు అందరి సహకారం అవసరం.**

**మూగ జీవాలు ప్లాస్టిక్ భారిన పడకుండా కాపాడుకుందాం.**

**ఇళ్ల ముందు చల్లే పేడ రంగులు విక్రయిస్తే చర్యలు తప్పవు.**

**శుభకార్యాలకు సంఘమిత్ర సహకారంతో స్టీల్ కంచాలు,గ్లాసులు ఉచితంగా అందిస్తున్నారు.**

**ప్రజల ఆలోచన విధానంలో మార్పు రావాలి.**

**ప్రజల సహకారంతో తాడిపత్రిలో ప్లాస్టిక్ నిషేధం.**

నంద్యాల ప్రతినిధి:: జూలై 17 (పల్లె వెలుగు) రాష్ట్రంలో ప్రతి నగరం సుందర నగరం లా తీర్చిదిద్దాలంటే ప్రజలు,వ్యాపారుల సహకరించాలని మున్సిపల్ కమిషనర్ శేషన్న అభిప్రాయపడ్డారు.నంద్యాల పట్టణంలోని జనరల్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు అడ్డగాళ్ల మల్లికార్జున ఏర్పాటు చేసిన ప్లాస్టిక్ నివారణ పై నిర్వహించిన సమావేశానికి పొల్యూషన్ బోర్డ్ అధికారి కిషోర్,మున్సిపల్ కమిషనర్ శేషన్న ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందరరేగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని నగరాలు సుందర నగరంలా తీర్చిదిద్దాలంటే ప్రజలు, వ్యాపారులు సహకరించాలని కోరారు.ప్రధానంగా ప్రజల ఆలోచనవిధానంలో మార్పురావాలన్నారు.ప్లాస్టిక్ వద్దు...బట్టసంచులు ముద్దు అనే విధంగా ప్రజల్లో మార్పు వస్తె ప్లాస్టిక్ వాడకం తగ్గించవచ్చు అన్నారు.120 మైక్రాన్ లోపు ప్లాస్టిక్ కవర్లు వ్యాపారులు విక్రయించవద్దని అన్నారు.పూర్వకాలంలో పెద్దలు సరుకులు,పండ్లు,కూరగాయలు బట్ట సంచుల్లో తెచ్చుకునేవారని గుర్తుచేశారు.మూగ జీవాలు సైతం ఆహారంగా గడ్డి తినేవని,ప్రస్తుతం ప్లాస్టిక్ కవర్లు తిని అనారోగ్యాల భారిన పడుతున్నాయని అన్నారు.అప్పట్లో అంబాసడర్ కారు,బుల్లెట్ వాహనాలు ఎంతో పటిష్టంగా ఉండేవని,నేడు అవికూడా ప్లాస్టిక్ తో తయారుచేయడంతో నాణ్యత లేకుండా పోయిందన్నారు.ప్లాస్టిక్ నివారించేందుకు ప్రభుత్వం వినుత ఆలోచనకు శ్రీకారం చుట్టిందని అన్నారు.ప్లాస్టిక్ నివారించేందుకు బయో ట్రేడ్ కవర్లను అందుబాటులోకి తెస్తుందని అన్నారు.నంద్యాల పట్టణంలో దాదాపు 66 వేల కుటుంబాలు నివసిస్తున్నాయని,ఆ కుటుంబాల్లో 70 శాతం మందికి ప్రభుత్వం ఒకొక్క ఇంటికి 5 కేజీలు పట్టే విధంగా ఉండే బట్ట సంచి ఉచితంగా ఇస్తుందని వాటిలో సరుకులు,పండ్లు తీసుకొని పోతే ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించవచ్చని అన్నారు.శుభకార్యాలలో ప్లాస్టిక్ నివారణలో భాగంగా సంఘమిత్ర గత ఏడాది నుంచి స్టీలు పళ్ళాలు,గ్లాసులు వాడుకొని ఇచ్చే విధంగా ఉచితంగా ఇస్తుందని శుభకార్యాలు చేసేవారి సద్వినియోగం చేసుకోవాలన్నారు.మహా కుంభమేళాలో సైతం నంద్యాల నుంచి 4500 స్టీలు పల్యాలు,1000 బట్ట సంచులు పంపించిన విషయాన్ని గుర్తుచేశారు.ఇళ్ల ముందు కల్యాపులు చల్లే పేడ రంగులు విక్రయిస్తే చర్యలు తప్పవని,వ్యాపారులు సైతం పేద రంగులు నిషేధిస్తున్నామని ప్రకటించారు.ప్రభుత్వం వినుత ఆలోచనకు శ్రీకారం చుట్టిన దిశలో భాగంగా స్వర? ఆంధ్ర,స్వచ్ఛ ఆంధ్ర అనే కార్యక్రమం దిగ్విజయంగా పి.4 లో ప్రజలను భాగస్వామ్యం చేస్తుందని అన్నారు.పూర్వకాలంలో రాముడు పాలించిన కాలంలో ధర్మం నాలుగు పాదాల్లో నడిచిందని,మంచి రాజు కావడంతో ధర్మం అలా నడిచింది రాజకీయనాయకులకు చురకలు వేశారు.యుగాలు మారిపోయాయి,ప్రజల ఆలోచనలు మారిపోయాయి అన్నారు.ఉమ్మడికుంబాలు పోయి ,సింగిల్ కుటుంబాలు చూస్తున్నామని అన్నారు.సహాయం చేసే గుణం మరిచిపోవడంతో మానవ విలువలులేకుండాపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు.మానవత్వ విలువలు కాపాడటానికి ప్రభుత్వం ఆదరణ,తోడ్పాటు అవసరమని పి 4 కార్యక్రమం చేపట్టిందని అన్నారు.ఉన్నవారు..లేనివారికి డబ్బు పరంగా కాకుండా సహాయం చేసేవిధంగా చూసే కార్యక్రమం చేస్తుందని అన్నారు.నంద్యాల పట్టణంలో 4075 మంది లేనివారిగా గుర్తించమని అన్నారు.ప్రజలు అన్యాయం,అక్రమాలు,బాధల నుంచి విముక్తి లభించే విధంగా సేవా చేసే సహాయంతో బంగారు కుటుంబాలు అవుతాయన్నారు.సేవచేసే గుణం ప్రతిఒక్కరి లో కలగాలన్నారు.తాడిపత్రిలో ప్రజలందరి సహకారంతో ప్లాస్టిక్ కవర్లు నిషేధించారన్నారు.ప్రజలు,వ్యాపారుల సహకారం ఉంటే ఏదైనా సాధించవచ్చున్నారు.ఈ సందరరేగా శ్రావణ్ దంతవైద్యులు మాట్లాడుతూ అసోసియేషన్ సభ్యులకు మా నాన్న జ్ఞాపకార్థం ప్రతి అసోసియేషన్ సభ్యులకు ఉచితంగా ఓ పి తో పాటు మందులకు 20 శాతం రాయితీ ఇస్తానని ప్రకటించారు.అనంతరం మున్సిపల్ కమిషనర్ శేషన్న, పొల్యూషన్ బోర్డ్ అధికారి కిషోర్,అసిస్టెంట్ కమిషనర్ వెంకట దాస్ ,శానిటరీ అధికారులు మురళి,లక్ష్మీనారాయణ,శివ ప్రసాద్ రెడ్డి, డి.ఈ.రసూల్ ,ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారి పబ్బతి వేణు లతో పాటు కె.ఎస్.కె.న్యూస్ ప్రతినిధి కంభం సతీష్ కుమార్ లను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు ప్రసాద్,అల్లురయ్య,శ్రీనివాసులు,వ్యాపారస్తులు పాల్గొన్నారు.








## విద్యార్థుల ఆరోగ్యం పై శ్రద్ధ చూపండి.

### ఐటీడీఏ పీవో శివప్రసాద్..



మహానంది, పల్లె వెలుగు వసతి గృహంలో ఉండే విద్యార్థుల ఆహారం, ఆరోగ్యంపై చర్యలపై శ్రద్ధ చూపండి అని శ్రీశైలం ఐటీడీఏ ఇన్చార్జి పీవో, నంద్యాల జిల్లా డిటిడబ్ల్యూ ఓ శివప్రసాద్ తెలిపారు. గురువారం మహానందిలోని ప్రభుత్వ గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాల వసతి గృహాలను, పలు రికార్డులను పరిశీలించారు.ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ..పారిశుద్ధ్యం త్రాగునీరుపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. విద్యార్థులకు మెనూ ప్రకారం పోషకాహారాలను ఇవ్వాలన్నారు. ఉపాధ్యాయులు పదవ తరగతిలో మంచి ఉత్తీర?తా శాతం పెరిగేలాగా ఇప్పటి నుంచి చక్కటి ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు, వార్డెన్ సత్యాలు కు పలు సూచనలు బాధ్యతల నిర్వహణపై వివరించారు.అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు.



## ఘనముగా 12 వ వార్డు టిడిపి నాయకుడు గాలి చంద్రశేఖర్ జన్మదిన వేడుకలు.



పల్లె వెలుగు నంద్యాల. నంద్యాల పట్టణంలోని స్థానిక పండువ వార్డు టిడిపి నాయకుడు గాలి చంద్రశేఖర్ జన్మదిన వేడుకలు సందరమేుగా టిడిపి యూత్ వైస్ ప్రెసిడెంట్ ఆధ్వర్యంలో నంద్యాల బ్లడ్ బ్యాంక్ సెంటర్ నందు గరిణీ మహిళల రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. అనంతరం గాలి చంద్రశేఖర్ అభిమానుల మధ్య కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, అభిమానులు, బ్లడ్ బ్యాంక్ సెంటర్ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## చెత్త సేకరణ పై అవగాహన

### డివిజనల్ అభివృద్ధి అధికారి బాలకృష్ణ రెడ్డి.



ఆదోని పల్లె వెలుగు జూలై 17 ఆదోని మండలం కడితోట గ్రామానికి వెళ్లి ఇంటింటికీ వెళ్లి ఐ వి ఆర్ ఎస్ కాల్స్ మరియు ఇంటింటి చెత్త సేకరించడంపై ప్రజలకు మరియు గ్రీన్ అంబాసిడర్ లకు అవగాహన కల్పించి, ప్రతిరోజూ చెత్త సేకరించే ప్రక్రియను ప్రజలకు తెలియజేయాలని కోరారు. మురుగు కాలువల శుభ్రత, వీధులను శుభ్రంగా పెట్టుకోవడం, త్రాగు నీరు ట్యాంకులు శుభ్రంగా పెట్టడము, గ్రీన్ అంబాసిడర్ల జీతల చెల్లి%శీ%పులు తనిఖీ చేయడమైనది. తదుపరి జి. హెూసల్లి గ్రామానికి వెళ్లి సచివాలయం తనిఖీ చేసి ప్రతి రోజు సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలని కోరడము జరిగింది.

## ఫ్యూచర్ ఆన్ ఫ్రీ స్కూల్ పై చర్యలు తీసుకోని జిల్లా విద్యాశాఖ అధికారి...

**గుర్తింపు లేకుండా నడుస్తున్న ఫ్రీ స్కూల్స్ పై నిర్లక్ష్యం వహిస్తున్న జిల్లా విద్యాశాఖ అధికారులు.. రాయలసీమ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్షులు జగన్ డిమాండ్....**

ప్రొద్దుటూరు జూలై 17పల్లె వెలుగు ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా నడుస్తున్న ఫ్యూచర్ ఆన్ ఫ్రీ స్కూల్ పై చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని రాయలసీమ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్షులు జగన్ ఒక ప్రకటనలో తెలిపారు, ఈ సందరరేగా వారు మాట్లాడుతూ జమ్మలమడుగు పట్టణంలోని ఫ్రీ స్కూల్స్ కు పర్మిషన్లు లేకపోయినా ఫ్యూచర్ ఆన్ ఫ్రీస్కూల్ యాజమాన్యం ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా స్కూల్ ఏర్పాటు చేసుకొని నర్సరీ, ఎల్కేజీ ,యూకేజీ తరగతులు నిర్వహిస్తూ 50 ఇయర్స్ స్కూల్ అని ప్రచార ఆరాటాలు చేసుకుంటూ, ఎటువంటి అనుమతులు లేని డిగ్రీ కళాశాలకు సంబంధించిన బిల్డింగులో ఏర్పాటు చేసుకొని ఏసీ క్యాంపస్ అని విచ్చలవిడిగా బుక్స్ ఫీజు 5000 వేలు నర్సరీకి 40000 వేలు రాబడుతూ ప్రభుత్వ నిబంధనలు తుంగలో తొక్కి అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు, జిల్లా విద్యాశాఖ అధికారులు మండల విద్యాశాఖ అధికారులు నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ఎందుకు ఈ స్కూల్ ను సీజ్ చేయలేకపోతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు, జిల్లా వ్యాప్తంగా అనుమతులు లేకుండా నడుస్తున్న ఫ్రీ స్కూళ్లను విద్యాశాఖ అధికారులు నిర్లక్ష్య ధోరణి వీడి తక్షణమే సీజ్ చేయాలని లేనిపక్షంలో ఉద్యమాలను చేపడతామని ఈ




సందరరేగా తెలియజేస్తున్నాం....

## స్టాండింగ్ కమిటీ ఎన్నికల షెడ్యూల్ విడుదల

### ఆగస్టు 1న పోలింగ్, ఫలితాలు

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో నగరపాలక సంస్థ స్టాండింగ్ కమిటీ సభ్యుల ఎన్నికలకు కమిషనర్ పి.విశ్వనాథ గురువారం షెడ్యూల్ విడుదల చేశారు. శుక్రవారం నోటిఫికేషన్ జారీ చేయనున్నారు. ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 3 లోపు, 24వ తేదీ వరకు నామినేషన్లను స్వీకరించనున్నారు. 25న నామినేషన్ల పరిశీలన, అదేరోజు అభ్యర్థుల జాబితా ప్రచురణ చేయనున్నారు. 28వ తేదీ వరకు ఉపసంహరణకు గడువు ఉంటుంది. ఆగస్టు 1న ఎన్నికలు, అదేరోజు ఓట్ల లెక్కింపు ప్రక్రియ చేపట్టనున్నారు. కాగా ప్రస్తుత పాలకవర్గం ఏర్పడి నాలుగు సార్లు ఎన్నికలు జరిగాయి. ఇది చివరిగా జరిగే ఎన్నికలు కావడం విశేషం. కమిటీలో 5 మంది సభ్యులుగా ఉంటారు. ఏడాదిపాటు పదవి కాలం ఉంటుంది. నగరపాలకకు సంబంధించి రూ.10 లక్షల నుండి రూ.50 లక్షల విలువ గల అభివృద్ధి పనులకు, నిధులు కేటాయించేందుకు వీరి ఆమోదం అవసరం ఉంటుంది.




## సిపిఐ 25వ జిల్లా మహాసభల బద్వేల్ లో విజయవంతం కోసం విరాళాలు సేకరణ

పోరుమామిళ్ల జూలై 17 పల్లె వెలుగు సిపిఐ కడప జిల్లా 25వ మహాసభలకు బద్వేల్ పట్టణంలో ఈనెల 22 23 24లో భారీ బహిరంగ సభ, జరుగుతున్నది అని సిపిఐ ఏరియా సహాయ కార్యదర్శి పిడుగు మస్తాన్, సిపిఐ మండల కార్యదర్శి రవికుమార్, మండలంలోని ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు ఈ సందరరేగా వారు మాట్లాడుతూ పోరుమామిళ్ల పట్టణంలోని ప్రతి షాపు యజమానుల వద్దకు సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో విరాళాలు సేకరించడం జరిగినది మండల పట్టణ ప్రజలు సిపిఐ ఎర్రజెండా బిడ్డలను ఆదరించి పట్టణంలో 8256 రూపాయలు మండల సమితికి ఆదరించిన ప్రతి ఒక్క మండల ప్రజలందరికీ విప్లవ ధన్యవాదాలు కృతజ్ఞతలు సిపిఐ మండల సమితి తెలియజేయడం జరిగినది అలాగే బద్వేల్ పట్టణంలో జరుగు కోలాటం, రకరకాల వేషధారణలో, రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, జిల్లా కార్యవర్గ సభ్యులు, కౌన్సిల్ సభ్యులు, అభిమానులు, కళాకారులు, కార్మికులు, అభిమానులు అధిక సంఖ్యలో జిల్లా ప్రజలు, పేద బడుగు బలహీన వర్గాలకు చెందిన




ప్రజలందరూ హాజరు కాబోతున్నారు ఈ మహాసభల విజయవంతానికి ఆదరించిన మండల పట్టణ ప్రజలందరికీ విప్లవ ధన్యవాదాలు ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి కోడూరు కేశవ, కలసపాడు మండల కార్యదర్శి గుడిమే సునీల్, సనమాల చెన్నయ్య వీరయ్య , శాఖ కార్యదర్శి వెంకటేశ్వర్లు, విశ్వాసమ్మ, బాలమ్మ, షాహిదా, శ్రీనివాసులు, విషు?, రామ సుబ్బయ్య, వెంగయ్య, మండల కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

# పవిత్రమైన పాపాఘ్న నదిని కాపాడండి

**- పులివెందుల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ద్రవ కుమార్ రెడ్డి**



చక్రాయపేట జులై 17 పల్లె వెలుగు కడప జిల్లా చక్రాయపేట మండలంలో పాపాఘ్న నది తీర ప్రాంతాలు ఆక్రమునకు గురవుతున్నాయని కాంగ్రెస్ పార్టీ పులివెందుల నియోజకవర్గ ఇన్చార్జ్ ధ్రువ కుమార్ రెడ్డి ఆరోపించారు. ఈ నేపథ్యంలో గురువారం చక్రాయపేట తాసిల్దార్ విజయలక్ష్మిని కలిసి ఆక్రమణకు గురైన పాపాఘ్న నదిని కాపాడాలని వినతిపత్రం అందించారు. పాపాగ్ని నదీ తీర ప్రాంతంలో కొందరు వ్యక్తులు అక్రమంగా పంటలు సాగు చేయడం వంటి చర్యలకు పాల్పడుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. గాలివీడు నుండి వేంపల్లి వరకు నదిలో పంటలు సాగు చేస్తున్నారని దీంతో పాపాఘ్న నది కుంటలా కనిపిస్తోందని ఆయన చెప్పారు. గతంలో కూడా ఈ నది ఆక్రమణకు గురైందని అప్పట్లో వరదల కారణంగా నదీ తీర ప్రాంతాలు కొట్టుకుపోయాయని అయినా కూడా తిరిగి కొందరు అక్రమార్కులు పాపాఘ్న నదిలో పైర్లు సాగు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. పంటలకు రసాయన ఎరువులు, క్రిమిసంహారక మందులు వాడడం వల్ల స్వఛమైన పాపాఘ్న నది కలుషితం అవుతుందని చెప్పారు. పాపాఘ్న నది ఎంతో పవిత్రమైనదని, దాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని ఆయన చెప్పారు. సంబంధిత అధికారులు వెంటనే చర్యలు తీసుకుని పాపాఘ్న నదిని కాపాడాలన్నారు. లేనిపక్షంలో జిల్లా కలెక్టర్ ను కలిసి వినతిపత్రం అందిస్తానని చెప్పారు. అయినప్పటికీ కూడా చర్యలు లేకపోతే ఆమరణ నిరాహార దీక్ష చేస్తానని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చక్రాయపేట మండల అద్యక్షులు రామాంజనేయులురెడ్డి , వేంపల్లి మండల ఆదిక్షులు రామక ృష? ,జిల్లా నాయకులు యామయ్య, బద్రినాథ్, మండల నాయకులు నరేంద్ర, ఆంజనేయులు నాయక్ ,బద్రప్ప, నరేంద్ర, రమణ రెడ్డి, సాయి, వినయ్, శివారెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, శ్యామ్ , ఇతర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# మంచినీటి పైప్ లైన్ మరమ్మత్తులు

## కాలనీ సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తున్న కౌన్సిలర్ వెల్లాల లలితమ్మ.





ఆదోని పల్లె వెలుగు జూలై 17 అమరావతి నగర్ కాలనీలో సమస్యల పరిష్కారానికి క ృషిచేసి వెంటనే పరిష్కారం చూపుతున్న 35వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ వెల్లాల లలితమ్మ అమరావతి నగర్ పైపులైన్లు పగలిపోయి నీటి సరఫరాకు ఇబ్బందులు కలుగుతుండడం వల్ల,లీకులను పరిశీలించి మున్సిపల్ ఇంజనీర్ చలపతిరెడ్డి ద ృష్టికి తీసుకెళ్ళిన అమరావతి నగర్ 35వ వార్డు కౌన్సిలర్ వెల్లాల లలితమ్మ. వెంటనే స్పందించిన అధికారులు మంచినీటి పైపులైన్లు మరమ్మత్తుల పనులు ప్రారంభించిన మున్సిపల్ నీటి సరఫరా సిబ్బంది.

# కూటమి ప్రభుత్వంలో బిజెపి నాయకులకు గుర్తింపు,గౌరవం కాపాడండి.



**కూటమి ప్రభుత్వంలో బిజెపి కి రావాల్సిన వాటా వచ్చేలా చూడండి.**

**స్థానిక సంస్థల్లో బిజెపి కి రావాల్సిన మా కోటా కేటాయించండి.**

**బిజెపి పార్టీ బలోపేతానికి చేస్తున్న కార్యక్రమాలకు మిత్రపక్షంగా ఎలాంటి ఆటంకాలు కలగకుండా చూడండి.**

**ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు వినతిపత్రం అందించిన అభిరుచి మధు.**

నంద్యాల ప్రతినిధి. జూలై 17 . పల్లె వెలుగు :కూటమి ప్రభుత్వంలో బిజెపి నాయకులకు గుర్తింపు,గౌరవం టీడీపీ నేతలు ఇచ్చే విధంగా చూడాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు నంద్యాల జిల్లా బిజెపి అధ్యక్షులు అభిరుచి మధు వినతిపత్రం ఇచ్చారు.నంద్యాల జిల్లా నందికొట్కూరు నియోజకవర్గం మల్యాల ఎత్తిపోతల జల హారతి కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్యమంత్రిని నంద్యాల జిల్లా బిజెపి అధ్యక్షులు అభిరుచి మధు కలిశారు.ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ కుటమిప్రభుత్వం అధికారంలోకి రావడానికి బిజెపి నాయకులు ఎంతో సహకరించారని ,కూటమి ప్రభుత్వంలో బిజెపి నాయకులకు గుర్తింపు,గౌరవం ఇచ్చే విధంగా చూడాలని కోరారు.కూటమి ప్రభుత్వంలో బిజెపి కి రావాల్సిన వాటా వచ్చేవిధంగా చూడాలని కోరారు.ఎన్నికల సమయం నుంచి స్థానిక నేతలు బిజెపి నాయకులను విస్మరిస్తూ ప్రభుత్వం నిర్వహించే కార్యక్రమాలకు పిలవకుండా ఉన్నారని,అన్ని కార్యక్రమాల్లో బిజెపి భాగస్వామ్యం ఉండేలా చూడాలని కోరారు.స్థానిక సంస్థల్లో బిజెపికి రావాల్సిన సీట్ల కోటాను కేటాయించాలని కోరారు.జిల్లా లో బిజెపి బలోపేతానికి చేస్తున్న కార్యక్రమాలకు మిత్ర పక్షంగా ఎటువంటి ఆటంకాలు కలగకుండా చూడాలని కోరారు.జిల్లాల్లో మంత్రులు,ఎంపీ లు, ఎమ్మెల్యే లు బిజెపి నాయకులను విస్మరించకుండా సూచనలు ఇవ్వాలని కోరారు.ముఖ్యమంత్రికి శాలువా కప్పి వినతి పత్రం అందించారు. బిజెపి నాయకులకు గుర్తింపు,గౌరవానికి భంగం కలగకుండా చూస్తానని అన్నారు.





# ఎరువుల దుకాణాలను తనిఖీ చేసిన విజిలెన్స్ అధికారులు



దొర్నిపాడు జూలై 17 పల్లె వెలుగు న్యూస్ మండల కేంద్రమైన దొర్నిపాడు గ్రామంలో గలఈ %ావీ%ఆగ్రో ఏజెన్సీ %ఠ% విజయ లక్ష్మీ ఎరువులు %ఠ% పురుగు మందుల దుకాణాలను గురువారం స్టేట్ ఎక్ష్టర్నల్ స్మార్ట్ టీమ్ %ూణూా% నరసింహారెడ్డి విజిలెన్స్ %ా×% గోపాలుడు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.తనిఖీలో భాగంగా ఎరువులు %ఠ% పురుగు మందుల రికార్డు లను పరిశీలించారు.షాపు నందు గల ఎరువుల ధరల పట్టికను పరిశీలించారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ రైతులకు నాణ్యమైనమందులను ఎరువులను విక్రయించాలన్నారు అలా కాకుండా నకిలీ మందులను ఎరువులను విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తప్పమన్నారు,ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారిణి ప్రమీల స్టేట్ ఎక్ష్టర్నల్ స్మార్ట్ టీమ్ %ూణూా% నరసింహారెడ్డి విజిలెన్స్ %ా×% గోపాలుడు ఎరువులు దుకాణం యజమానులు వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.


# డ్రోన్ ద్వారా అసాంఘిక కార్యక్రమాలపై నిఘ .





రుద్రవరం. పల్లె వెలుగు : డ్రోన్ ద్వారా అసాంఘిక కార్యకలాపాలపై నిగా ఉంచినట్లు ఎస్సై మహమ్మద్ రఫీ తెలిపారు. గురువారం స్థానిక పోలీస్ స్టేషన్ లో ఆయన మాట్లాడుతూ నంద్యాల జిల్లా ఎస్పీ మరియు ఆళ్లగడ్డ సబ్ డివిజన్ పోలీస్ ఆఫీసర్ గారి ఆదేశాల మేరకు సబ్ డివిజన్ లో క్యూఆర్టి తోటి రుద్రవరం మండలం శివారు ప్రాంతాలైన పబ్లిక్ స్థలాల్లో ప్రజలు బహిరంగంగా మద్యం సేవించే వారిపై మరియు ఇతర అసాంఘిక శక్తులపై డ్రోన్ సాయంతో నిఘా పెట్టి బహిరంగ మద్యం సేవించే ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేయడమైనది. అలాగే రుద్రవరం మండలం లోని ప్రజలు గమనించి ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడినా డ్రోన్ సాయంతో కట్టుదిట్టమైన నిఘా ఉంచి కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై తెలిపారు.

# రేపు బనగానపల్లెలో మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో "వన్ డే స్పేస్ ఎడ్యుకేషన్ క్యాంప్" ప్రొగ్రామ్ కు శ్రీకారం







బనగానపల్లె నియోజకవర్గంలో తొలిసారిగా "ఒకరోజు స్పేస్ ఎడ్యుకేషన్ క్యాంప్" ను రేపు లాంఛనంగా ప్రారంభించనున్న రాష్ట్ర పెట్టుబడులు, మౌలిక సదుపాయాలు, రోడ్లు మరియు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడి గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మార్గ నిర్దేశకత్వంలో.. విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ఆలోచనలకు అనుగుణంగా.. మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంతాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్ధులకు అంతరిక్షం విజ్ఞానంపై సమగ్ర అవగాహణ కల్పించేందుకు %ాచీజు ణూ్ ్రూూజజు జుణఖజూు×ాచీ జూవీూ% నిర్వహిస్తున్న ఆంధ్రప్రదేశ్ సైన్స్ సిటీ రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాల విద్యార్ధులకు సైన్స్ అండ్ టెక్నాలజీపై అవగాహన కల్పించడంతో పాటు, టెక్నాలజీ రంగంలో సమగ్రాభివ ృద్ధిని ప్రోత్సహించే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిన ఆంధ్రప్రదేశ్ సైన్స్ సిటీ .తొలి విడతలో జూలై 18 నుంచి ఆగష్టు 6 వరకు రాష్ట్ర వ్యాప్తంగా ఎంపిక చేసిన 10 జిల్లాల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్న ఏపీ సైన్స్ సిటీ.. ఫస్ట్ ఫేజ్ లో నంద్యాల, సత్యసాయి, కడప, అన్నమయ్య, గుంటూరు, తూర్పు గోదావరి, కాకినాడ, కొనసీమ, అల్లూరి సీతారామరాజు %ఠ% పార్వతీపురం మన్యం జిల్లాలో "స్పేస్ ఎడ్యుకేషన్ క్యాంప్స్" నిర్వహించేందుకు ప్రణాళిక సిద్ధం చేసిన ఆంధ్రప్రదేశ్ సైన్స్ సిటీ (%ాజూూా) పాఠశాల విద్యార్థులలో శాస్త్రీయ ద ృక్పథం మరియు అంతరిక్ష విజ్ఞానంపై ఆసక్తిని ప్రోత్సహించడం.. ఇస్రో, అంతరిక్ష మిషన్లు, ఉపగ్రహాల, రాకెట్లు రంగంలో భారతదేశం సాధించిన విజయాలపై అవగాహన కల్పించడం, మోడల్ ప్రదర్శనలు, మల్టీమీడియా కంటెంట్ల ద్వారా విద్యార్థులను ఆకర్షించడం, జాతీయ విద్యా విధానం %--% 2020 లక్ష్యాలకు అనుగుణంగా %ాుజువీ% ( సైన్స్, టెక్నాలజీ, ఇంజనీరింగ్ %ఠ% మ్యాథమెటిక్స్) విద్యను ప్రోత్సహించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమ్యాలను చేపడుతున్న ఆంధ్రప్రదేశ్ సైన్స్ సిటీ (%ాజూూా) విద్యార్థులకు అంతరిక్ష శాస్త్ర ప్రపంచాన్ని ప్రయోగాత్మకంగా, ఆకర్షణీయ ప్రదర్శనల ద్వారా పరిచయం చేస్తూ, పాఠశాల స్థాయి పాఠ్యాంశాలు %ఠ% జాతీయ శాస్త్రీయ విద్యా లక్ష్యాలకు అనుగుణంగా రూపొందించిన కార్యక్రమం.. ఈ "స్పేస్ ఎడ్యుకేషన్ క్యాంప్స్" ఈ కార్యక్రమాన్ని క్షేత్ర స్థాయిలో సమన్వయము చేస్తున్న సమగ్ర శిక్షా అభియాన్ స్టేట్ ప్రాజెక్టు డైరెక్టర్ బి. శ్రీనివాసులు, ఏపీ సైన్స్ సిటీ సీఈవో కె. వెంకటేశ్వర్లు..



# నిషేధిత వస్తువులు విక్రయిస్తే కఠిన చర్యలు....

## ఎస్సై మహమ్మద్ రఫీ.



రుద్రవరం. పల్లె వెలుగు : నిషేధిత వస్తువులు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై మహమ్మద్ రఫీ తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ మండలంలోని ఆయా గ్రామాలలో ఉన్న పాఠశాలలకు కనీసం 100 మీటర్ల దూరంలో గుట్కా, పాన్ పరాక్, సౌభాగ్య (పేడ రంగు) విక్రయాలపై నిషేధాన్ని అమలు చేస్తూ పోలీసుల తో తనిఖీలు నిర్వహించామన్నారు. ఏఎస్ఐ భూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ తనిఖీల్లో నిషేధిత ఉత్పత్తులు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని దుకాణదారులను హెచ్చరించామన్నారు. ప్రభుత్వ ఆదేశాలను ఉల్లంఘిస్తే ఉపేక్షించేది లేదని ఎస్సై తెలిపారు. ఈ తనిఖీల్లో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# సుపరిపాలన లో తొలిఅడుగు కరిమద్దెల కొర్రపోలురు గ్రామాలలో పర్యటన

**యువతకు ఉపాధి ఉద్యోగావకాశాల కల్పనకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది. ఎమ్మెల్యే చరిత రెడ్డి.**



పల్లె వెలుగు దినపత్రిక నంద్యాల నంద్యాల జిల్లా గడివేముల మండల పరిధిలోగల కరిమద్దెల, కొర్రపోలురు గ్రామంలో సుపరిపాలన లో తొలిఅడుగు కార్యక్రమం గురువారం రోజు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాణ్యం నియోజకవర్గం ఎమ్మెల్యే శ్రీమతి గౌరు చరిత రెడ్డి, గడివేముల మండలం సాహకార సంఘం అధ్యక్షులు దేశం సత్యనారాయణ రెడ్డి, అంబటి శివారెడ్డి, ఈశ్వర్ రెడ్డి,హాజరయ్యారు. ఈ సందరరేగా వారు ఇంటింటికి వెళ్లి స్థానిక ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని, కూటమి ప్రభుత్వం అందించిన సంక్షేమం సాధించి ప్రగతిని వివరించారు. ఎమ్మెల్యే చరిత రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గత ఎన్నికలలో ఇచ్చిన హామీలలో భాగంగా నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాల కల్పనకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. అందుకనే బాబు ముఖ్యమంత్రి గా ప్రమాణస్వీకారం చేసిన వెంటనే సుమారు 16 వేల ఉపాధ్యాయ పోస్టుల భర్తీ కి నోటిఫికేషన్ ఇచ్చారని, రాబోయే ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా అనేక పరిశ్రమలు కంపెనీ లను రాష్ట్రానికి తీసుకు వచేందుకు కూటమి ప్రభుత్వంక ృషి చేస్తుందన్నారు. ఇంటింటికి వెళ్లి తెలుగుదేశం పార్టీ అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి వారికి వివరించి వారికి ఏమైనా సమస్యలు ఉంటే తెలుసుకోవడం జరిగిందని ఆమెతెలియజేశారు.

ఈ కార్యక్రమంలో మండల నాయకులు దిలీప్ కుమార్ రెడ్డి,సుభద్రమ్మ, ఒడ్డు లక్ష్మీదేవి, క ృష? యాదవ్, చిందుకూరు అనసూయమ్మ,జయప్రకాష్ రెడ్డి, గ్రామ టిడిపి నాయకులు జయన్న,ఆలీ భాష, షఫీ, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజల సంక్షేమమే ధ్యేయంగా చంద్రబాబు నాయుడు పరిపాలన

## టిడిపి నాయకుడు దూదేకుల ఉసేని

దొర్నిపాడు జూలై 17 పల్లె వెలుగు న్యూస్ ప్రజల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ పాలనసాగిస్తుందని దొర్నిపాడు టిడిపి యువ నాయకుడు దూదేకుల ఉసేని అన్నారు, గురువారం మండల కేంద్రంలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు ఇందులో భాగంగా సుమారు 100 గ ృహాలను సందర్శించి వారికి చంద్రబాబు పరిపాలన పథకాల అమలను గురించి వివరించి వారి వివరాలు సేకరిం చినట్లు డి ఉసేని తెలిపారు, ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా లేదా అని ప్రజలను అడిగి తెలుసుకోవడంతో పాటు , కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో అమలు చేసిన సంక్షేమం పథకాలను వివరించారు, ప్రభుత్వ పథకాలు అందని లబ్దిదారులకు అన్ని పథకాలు అందిస్తామని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామం టిడిపి నాయకులు కార్యకర్తలు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



# రైతులకు చివరి ఆయకట్టు వరకు నీటిని అందజేస్తాం.

## ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ.

శిరివెళ్ళ :- పల్లె వెలుగు మండలం పరిధిలోని కేసీ కెనాల్ 16వ లాక్ నుండి గోవిందపల్లె మరియు యర్రగుంట్ల దిగువన ఉన్న గ్రామాల రైతులకు కేసీ కెనాల్ కు గంగమ్మ కు జల హారతులు ఇచ్చి నీటిని విడుదల ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ గత వైసిపి ప్రభుత్వం రాయలసీమను రతనాలసీమ గా తీర్చిదిద్దుతానని చెప్పిరైతు లను మోసం చేసిన ప్రభుత్వం వైసిపి ప్రభుత్వం అని ,ఎన్డీఏ ప్రభు త్వం చంద్రబాబు నాయుడు రైతులు బాగు పడాలని వారికోసం సకాలంలో నీటిని అందించేలాగాచేస్తున్నా రని ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ తెలిపారు..ఎవరో చంద్రబాబు నాయుడు వస్తే వర్షాలు పడవు అని అన్నారని, ఇప్పుడు సకాలంలో వర్షం పడ డమే కాకుండా రైతులందరికీ చివరి ఆయకట్టు వరకు నీటిని అందిస్తున్నా ప్రభుత్వం ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ అన్నారు. కేసీ కెనాల్. తెలుగు గంగ. ఎస్సార్ బీసీ ప్రతి ఒక్క కాలువలు నీటితో నిండుగా ఉన్నాయని అధికారులందరూ అప్రమంతంగా ఉండి రైతులకు నీరు అందించే లాగా చూడాల ని,ఎక్కడైనా మీకు స్టాఫ్ తక్కు వగా ఉంటే ఉన్నతాధికారుల కు చెప్పి చేపించుకోవాలిఅని, రైతులను ఎవరిని ఇబ్బంది పెట్టకూడదని అధికారులకు ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ సూచించారు.ఆళ్లగడ్డ తాలూ కా రైతులు ఇప్పుడు ఎక్కువ గా మినుము వేశారని నీరు ఉన్నప్పుడే ప్రతి ఒక్క రైతు సద్వినియోగం చేసుకోవాలని, రెండవ పంట ఏమి వేయాలని, డబ్ల్యూ ఏ లు చైర్మన్లు నీటి సంఘాల నాయకులు. అగ్రికల్చర్ అధికారులతో మీటింగ్ ఏర్పాటు చేసుకొని రైతులకు తెలియజేస్తామని ఏ రైతు కూడా నీరు అందక నష్టపోకూడదని






ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తెలి పారు. ఈ కార్యక్రమంలో మండలంలోని టిడిపి నాయ కులు, గ్రామ నాయకులు,కార్య కర్తలు పలువురు అధికారులు పాల్గొన్నారు.

# పౌరులందరికీ అంతర్జాతీయ న్యాయ దినోత్సవ శుభాకాంక్షలు

## షేక్ మహబూబ్ బాషా : అడ్వకేట్



శిరివెళ్ళ : పల్లె వెలుగు– న్యాయం ప్రతి ఒక్కరి హక్కు. సామాన్యుడి గుండె తడిగా మారిన చోట, న్యాయం వెలుగులు విరజిమ్మాలని జూలై 17 తేదీన ప్రతి సంవత్సరం జరుపుకునే అంతర్జాతీయ న్యాయ దినోత్సవం సందర్భంగా షేక్ మహబూబ్ బాషా (ఇక్ర మాభాష) పౌరులందరికీ అంతర్జాతీయ న్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు .న్యాయ సంబంధిత అవగాహన పెంపొందించడానికి, అన్యాయాన్ని ఎదిరించే సాహసానికి గుర్తుగా పౌరులందరూ చట్టాల పట్టా అవగాహన కలిగి ఉండాలని న్యాయవాది మాభాష పిలుపునిచ్చారు. అంతర్జాతీయ న్యాయ దినోత్సవం సందర్భంగా, మానవ హక్కుల పరిరక్షణకు, సామాజిక సమానత్వానికి, న్యాయ వ్యవస్థపై నమ్మకానికి పౌరులందరూ మద్దతు పలికి భారతదేశ అత్యున్నత రాజ్యాంగ పరిరక్షణకు రాజ్యాంగ సూర్తే చైతన్యానికి ఎల్లవేళలా మద్దతుగా నిలవాలని సూచించారు. న్యాయమూర్తులు, న్యాయవాదులు, పోలీస్ శాఖ, న్యాయ సేవా సంస్థలు వీరందరి కృషికి అభినందనలు తెలియజేశారు. నేడు మనందరం న్యాయబద్ధమైన సమాజం కోసం పౌరులందరికీ న్యాయ సేవలు అందుబాటులో ఉండే విధంగా పనిచేయాలని, ప్రతిఒక్కరికీ న్యాయం అందేలా కృషి చేయాలని న్యాయవాది మహబూబ్ బాషా కోరారు. న్యాయం అంటే కేవలం కోర్టు తీర్పే కాదు అది ఒక జీవన విధానమని .ప్రతి హింసితునికి ధైర్యాన్ని, ప్రతి బాధితునికి న్యాయాన్ని అందించే న్యాయదేవతా నిలయం అని షేక్ మహబూబ్ బాషా అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

# భూమిలో భూసారం తగ్గిపోయి పంట దిగుబడులు తగ్గిపోతాయి




ఎమ్మిగనూరు పల్లె వెలుగు జూలై 17 పంట సాగులో రసాయనిక ఎరువులు అధికంగా వాడడం వల్ల ఆహార ఉత్పత్తులు విషతుల్యం ఆవుతున్నాయి. రసాయన ఎరువులు వాడకం వల్ల క్రమక్రమంగా భూమిలో భూసారం తగ్గిపోయి, పంట దిగుబడులు తగ్గిపోతాయి. మానవ జంతువాళికి ముప్పును కల్పిస్తాయి. పర్యావరణ కలుష్యాన్ని పెంచుతాయనీ "వినూత్న ఆగ్రో టెక్ ఎల్.ఎల్.పి" మార్కెట్ డెవలప్ మెంట్ ఆఫీసర్ కె.కిరణ్ కుమార్ పెర్కొన్నారు. కర్నూల్ జిల్లా, ఎమ్మిగనూరు మండలంలో తిమ్మాపురం,కలగట్ల, గ్రామాలలో ఆయన " రైతు అవగాహన సదస్సు" ఏర్పాటు చేసి రైతులకు సేంద్రీయ ఎరువులు, జీవన ఎరువులు గురించి వివరించారు. సేంద్రీయ ఎరువులు, జీవన ఎరువులు వాడడం వల్ల పెట్టుబడులను తగ్గించుకోవచ్చు అన్నారు. అలాగే అధిక దిగుబడులను సాధించ వచ్చు అన్నారు . "వినూత్న ఆగ్రో టెక్ ఎల్.ఎల్.పి" వారు రైతులకు అందించే సేంద్రీయ జీవన ఎరువులైనా "యోధ సేంద్రియ ఎరువులు, యోధ %జమీా%, జీవన్ గోల్డ్, రైతుమిత్ర, ప్రణయ్, గ్రో హై గ్రాన్యుల్స్, గ్రో హై లిక్విడ్, డెల్టా ప్రో, తులిప్, యువరాజ్, డైనమైట్, జనని, ట్రిగర్ %××%, టర్బో %××, ఖ+ఖీ%6, రోషిని, ఉజ్వల్ %××%, త్రిసూల్, ధర్మవీర్ , రత్నా, పృథ్వీరాజ్, తిరంగా, నైట్స్, త్రిలోక్, ఇగ్నిస్ 5 అవనీ న్యూట్రిన్, అవనీ గోల్డ్, అవనీ జింక్ ఫ్లస్ (%g33%యా%15%), అవనీ న్యూట్రిసోల్ (%ఖమీా%-22.18.20), అవనీ కాబన్, అవనీ సీ గోల్డ్ (పౌడర్/గ్రానువాల్స్) , అవనీ సీ గోల్డ్ (లిక్విడ్), అగ్ని, విభా ఫ్లస్, వాల్ట్, ధన్వి , వాల్ యు ప్యాక్, టిల్లరింగ్ బోస్టర్, సాయిల్ రిసువేటర్, లను పంటకు వాడి భూమిలోని మిత్ర పురుగులు అయినటువంటి సూక్ష్మజీవులను అభివృద్ధి చేసి మొక్కలకు కావాలసిన పోషకాలను అందించి మొక్కలలో వ్యాధి నిరోధక శక్తిని పెంచుతాయని రైతులకు తెలిపారు. "వినూత్న ఆగ్రో టెక్ఎల్.ఎల్.పి." సంస్థ గత 2 సం?రాలుగా సేంద్రీయ, జీవన ఎరువులను అందిస్తూన్నారు. పలు గ్రామాల్లో సేంద్రీయ జీవన ఎరువులపై "రైతు అవగాహన సదస్సు " కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు అయిన %+వీ% శ్రీనివాస రెడ్డి,మరియు లింగన్న, శేఖర్ %ఖ% కిరణ్ కుమార్ రైతులు

# ప్రభుత్వ కార్యాలయాల్లో వైద్య పరీక్షలు:



శిరివెళ్ళ పల్లె వెలుగు:– గురువారం నాడు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, ఎన్సీడీసీడీ జిల్లా నోడల్ అధికారి సూచనల మేరకు శి రివెళ్ళ పోలీస్ శాఖ సిబ్బందికి సర్కిల్ ఇన్స్పెక్టర్ దస్తగిరి బాబు సహకారంతో వైద్యాధికారి ఆంజనేయులు నాయక్ మరియు కమ్యూనిటీ హెల్త్ అధికారి రామ్మోహన్ రెడ్డి ఆరోగ్య సిబ్బందిచే బీపీ షుగర్ మరియు హిమగ్లోబిన్ పరీక్షలు నిర్వహించి సూచనలు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ఆంజనేయులు మాట్లాడుతూ బీపీ షుగర్ వ్యాధులను ముందస్తుగా గుర్తించి జీవనశైలిలో మార్పులు మరియు చికిత్స తీసుకుంటే కచ్చితంగా అదుపులో ఉంచవచ్చని తెలిపారు. సీఐ దస్తగిరి బాబు మాట్లాడుతూ వైద్య సిబ్బంది, వైద్యాధికారులుపోలీస్ స్టేషన్ కార్యాలయానికి వచ్చి పరీక్షలు నిర్వహించడం ఆహ్వానించుదగ్గ విషయమని తెలిపారు. తనతో పాటు సిబ్బందికి పరీక్షలు చేసుకోవలసిందిగా సూచించారు. తదనంతరము మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సిబ్బందికి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది ఆశా కార్యకర్తలు పోలీస్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# ఫోర్జరీ సంతకాలతో ఇంటి స్థలం కబ్జా



పోరుమామిళ్ల, జులై 17 పల్లె వెలుగు పిత్రార్జితంగా వస్తున్న పాత చాకలివీధిలో వున్న ఆలమూరి చిన్నబ్బికి చెందిన 3 సెంట్ల ఇంటి స్థలం సర్వే నెంబర్ 16/2బి1 ను ఆలమూరి మురళి అనే వ్యక్తి విఆర్ఓ ఇచ్చినట్లు నకిలీ ధ్రువపత్రం సృష్టించి రిజిస్ట్రేషన్ చేపించుకోవడం జరిగిందని చిన్నబ్బి కుమారుడైన వెంకట స్వామి గురువారం పోరుమామిళ్ల పట్టణంలోని తన నివాసంలో విలేఖరుల సమావేశం లో తెలిపారు. విఆర్ఓ సంతకం ఫోర్జరీ చేసి రెవిన్యూ అధికారులను, సబ్ రిజిస్టార్ అధికారిని కూడా తప్పుదోవ పట్టించాడని వెంకట స్వామి చెబుతున్నారు. విషయాన్ని ఆలస్యంగా తెలుసుకున్న చిన్నబ్బి కుమారుడు వెంకటస్వామి సమాచార హక్కు చట్టం ద్వారా రెవిన్యూ అధికారులను అడుగగా ఆ స్థలానికి సంబంధించి ఎవరికీ ఎలాంటి ధ్రువపత్రం తహసీల్దార్ కార్యాలయం నుంచి జారీ చేయలేదని తెలిపారు ఇంటి స్థలం ఆక్రమణ వెలుగులోకి రాగానే ఆలమూరి చిన్నిబ్బి వారసులకు చెందిన 231/1,23/2,231/4 సర్వే నెంబర్లలోని 0.82 సెంట్ల పొలం మీద కన్నేసి ఎదో రకంగా ఆక్రమించాలనే ఉద్దేశంతో ఆ పొలాన్ని దున్ని పైరు పెట్టి,సదరు భూమి తన సాగుబడిలో వున్నదని రెవిన్యూ అధికారులను నమ్మించి, తన పేరుమీద మార్పిడి చేసుకొనే ప్రయత్నం జరుగుతోందని వెంకటస్వామి వాపోతున్నారు. భూ కబ్జాలకు పాల్పడుతున్న ఆలమూరి మురళి పై సంబంధిత అధికారులు విచారణ జరిపి చర్యలు తీసుకొని, తనకు న్యాయం చేయాలని వెంకటస్వామి కోరుతున్నారు.

# విద్యార్థులు చదువుతోపాటు క్రీడలలోను రాణించాలి




## కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

భూపాలపల్లి జూలై 17 పల్లె వెలుగు ప్రతినిధి: విద్యార్థులు చదువుతో పాటు క్రీడలలోను రాణించి నెంబర్ వన్ స్థాయికి చేరాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు.గురువారం చిట్యాల మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాన్ని (కేజీబీవీ) జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆకస్మిక తనిఖీ చేశారు.10 వ తరగతి గదిని పరిశీలించి విద్యార్థులతో హిందీ పాఠం చదివించి అభినందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు విద్యలో బాగా రాణించాలంటే ఉదయం,సాయంత్రం అదనపు తరగతులు నిర్వహించాలని ప్రిన్సిపల్ కు సూచించారు. విద్యార్థులతో స్నేహపూర్వకంగా ఉండాలని,తల్లిదండ్రులు నుండి దూరం వచ్చి చదువుకుంటు న్నారని,విద్యార్థులను మన పిల్లలుగా భావించి వారిలో ఆత్మస్థైర్యాన్ని నింపుతూ, విద్యా ప్రగతికి బాటలు వేయాలని స్పష్టం చేశారు.అనంతరం పాఠశాలలో విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. స్టోర్ రూము, వంటగదిని పరిశీలించి వంట గది నిర్వహణను స్వయంగా ఫోటో తీసుకున్నారు.పాఠశాల నిర్వహణను పరిశీలించిన కలెక్టర్ భోజనం నాణ్యత, పరిశుభ్రత, నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ భోజనం బావుంది... స్టోర్ రూమ్ నిర్వహణ బావుంది.. ఇలానే మంచిగా నిర్వహించండని సిబ్బందిని అభినందించారు.విద్యార్థులకు వసతి, భోజనంతో విద్యాభ్యాసానికి మంచి వాతావరణం కల్పించడంలో ఉపాధ్యాయుల కృషిని ప్రశంసించారు

భోజన సమయంలో విద్యార్థులతో రాహుల్ శర్మ స్నేహపూర్వకంగా మాట్లాడి, వారి అభిప్రాయాలను సౌకర్యాలు గురించి అడిగి తెలుసుకున్నారు. పాఠశాలల్లో మురుగునీరు వెళ్లేందుకు అవుట్ లెట్, కాంపౌండ్ వాల్, సోలార్ విద్యుత్తు సౌకర్యం కల్పించాలని ప్రిన్సిపాల్ కోరగా తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో డీఈఓ రాజేందర్, ఎంపీడీవో జయశ్రీ, ప్రిన్సిపల్ సుమలత తదితర అధికారులు పాల్గొన్నారు.




# వివిధ ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్న బాధితులకు అండగా ఉంటా

## ఎమ్మెల్యే బి వి జయనాగేశ్వరరెడ్డి





ఎమ్మిగనూర్ పల్లె వెలుగు జూలై 17 కర్నూలు జిల్లా కేంద్రంలోని వివిధ ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్న ఎమ్మిగనూరు నియోజకవర్గానికి చెందిన పలువురు బాధితులను ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి పరామర్శించారు. అనారోగ్యంతో కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న గోనెగండ్ల మండలం కులుమాల గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్త రంగస్వామి తో పాటు మెడికవర్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న నందవరం మండలం పెద్దకోతిలి గ్రామానికి చెందిన సత్యారెడ్డి తల్లి ని ఎమ్మెల్యే పరామర్శించారు. అనంతరం కర్నూల్ కామినేని ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న గోనెగండ్ల మాజీ సర్పంచ్ రంగముని ని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. బాధితులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. పార్టీ తరపున అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. నందవరం మండల అధ్యక్షులు కాశీం వలి, సత్య రెడ్డి పాల్గొన్నారు

**పౌరులందరికీ అంతర్జాతీయ న్యాయ దినోత్సవ శుభాకాంక్షలు. షేక్ మహబూబ్ బాషా శిరివెళ్ల**

శిరివెళ్ల.జులై 17 :- న్యాయం ప్రతి ఒక్కరి హక్కు. సామాన్యుడి గుండె తడిగా మారిన చోట, న్యాయం వెలుగులు విరజిమ్మాలని జూలై 17 తేదీన ప్రతి సంవత్సరం జరుపుకునే అంతర్జాతీయ న్యాయ దినోత్సవం సందర్భంగా షేక్ మహబూబ్ బాషా (ఇక్ర మాభష) పౌరులందరికీ అంతర్జాతీయ న్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.న్యాయ సంబంధిత అవగాహన పెంపొందించడానికి, అన్యాయాన్ని ఎదిరించే సాహసానికి గుర్తుగా పౌరులందరూ చట్టాల పట్టా అవగాహన కలిగి ఉండాలని న్యాయవాది మాభాష పిలుపునిచ్చారు. అంతర్జాతీయ న్యాయ దినోత్సవం సందర్భంగా, మానవ హక్కుల పరిరక్షణకు, సామాజిక సమానత్వానికి, న్యాయ వ్యవస్థపై నమ్మకానికి పౌరులందరూ మద్దతు పలికి భారతదేశ అత్యున్నత రాజ్యాంగ పరిరక్షణకు రాజ్యాంగ సూర్తే చైతన్యానికి ఎల్లవేళలా మద్దతుగా నిలవాలని సూచించారు. న్యాయమూర్తులు, న్యాయవాదులు, పోలీస్ శాఖ, న్యాయ సేవా సంస్థలు వీరందరి కృషికి అభినందనలు తెలియజేశారు. నేడు మనందరం న్యాయబద్ధమైన సమాజం కోసం పౌరులందరికీ న్యాయ సేవలు అందుబాటులో ఉండే విధంగా పనిచేయాలని, ప్రతిఒక్కరికీ న్యాయం అందేలా కృషి చేయాలని న్యాయవాది మహబూబ్ బాషా కోరారు. న్యాయం అంటే కేవలం కోర్టు తీర్పే కాదు అది ఒక జీవన విధానమని .ప్రతి హింసితునికి ధైర్యాన్ని, ప్రతి బాధితునికి న్యాయాన్ని అందించే న్యాయదేవతా నిలయం అని షేక్ మహబూబ్ బాషా అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

# దేవాలయాల అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం కృషి







- గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఆలయాల అభివద్ధిని పూర్తిగా విస్మరించింది..
- జీవోలు జారీ చేసి నిధులు కేటాయించలేదు..
- సీజీఎఫ్ నిధులు రూ.247 లక్షలతో వివిధ ఆలయాల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన ఎమ్మెల్యే జీఎస్సార్..
- చిట్యాలలో ఇందిరా మహిళాశక్తి సంబురాల సభాస్థలాన్ని జిల్లా కలెక్టర్ తో కలిసి పరిశీలించిన ఎమ్మెల్యే జీఎస్సార్..
- గ్రామాల్లో అభివృద్ధి పనులను చూసి తట్టుకోలేక మాజీ ఎమ్మెల్యే తప్పుడు మాటలు మాట్లాడుతున్నారన్న ఎమ్మెల్యే జీఎస్సార్..

**భూపాలపల్లి జూలై 17 పల్లె వెలుగు ప్రతినిధి** : రాష్ట్రంలోని దేవాలయాల అభివ ృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం గొప్ప కార్యాచరణతో ముందుకు సాగుతున్నదని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు గారు అన్నారు.గురువారం నియోజకవర్గంలోని వివిధ గ్రామాలల్లో జిల్లా జడ్పీ సీఈవో, దేవాదాయ శాఖ అధికారులు, ఇతర శాఖల అధికారులతో కలిసి కామన్ గుడ్ ఫండ్(సీజీఎఫ్)పథకం నిధులు రూ.247 లక్షలతో కొత్తపల్లిగోరి మండల కేంద్రంలో శ్రీ బీరన్న ఆలయం, రేగొండ మండలం రావులపల్లి లో పోచమ్మ ఆలయం, చిట్యాల మండలం చల్లగరిగ లో శ్రీ అయోధ్య ఆలయం, చిట్యాల మండలం ముచినిపర్తి లో శ్రీ హనుమాన్ ఆలయం,మొగుళ్ళపల్లి మండల కేంద్రంలో శ్రీ పోచమ్మ ఆలయం మరియు శ్రీ పెద్దమ్మ ఆలయం, మొగుళ్ళపల్లి మండలం ఆకినపల్లి లో శ్రీ హనుమాన్ ఆలయం, టేకుమట్ల మండలం వెంకట్రావుపల్లి(బీ)లో పెద్దమ్మ తల్లి ఆలయం, గణపురం మండల కేంద్రంలో పెద్దమ్మతల్లి ఆలయం,గణపురం మండలం బుద్దారం లో శ్రీ పెద్దమ్మ తల్లి, శ్రీ పోచమ్మ తల్లి, శ్రీ బీరన్న ఆలయాలు, భూపాలపల్లి మండలం గుడాడుపల్లి లో పెద్దమ్మ ఆలయాలల్లో అభివ ృద్ధి పనులకు ఎమ్మెల్యే టెంకాయలు కొట్టి శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలల్లో ఏర్పాటు చేసిన సభా వేదికల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ..దేవాలయాల అభివ ృద్ధికి ప్రజా ప్రభుత్వం క ృషి చేస్తుందన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఆలయాల అభివద్ధిని పూర్తిగా విస్మరించిందని, పదేళ్లలో ఒక్క యాదగిరిగుట్ట నిర్మాణం తప్ప రాష్ట్రంలో ఎక్కడా ఆలయాల గురించి పట్టించుకోలేదని ఎమ్మెల్యే విమర్శించారు. జీవోలు జారీ చేసి నిధులు కేటాయించలేదని ఎద్దేవా చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత యాదగిరిగుట్టతో పాటు రాష్ట్రంలోని అన్ని ఆలయాల అభివృద్ధికి క ృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే చెప్పారు. చిట్యాలలో ఇందిరా మహిళాశక్తి సంబురాల సభాస్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే జీఎస్సార్.. శుక్రవారం ఉదయం 10 గంటలకు చిట్యాల మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ పాఠశాల మైదానంలో నిర్వహించ తలపెట్టిన ఇందిరా మహిళాశక్తి సంబురాల సభాస్థలాన్ని గురువారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తో కలిసి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ.. శుక్రవారం చిట్యాలలో నిర్వహించ తలపెట్టిన మహిళా సంబరాలకు ముఖ్య అతిథిగా రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివ ృద్ధి శాఖ మంత్రి ధనసరి అనసూయ(సీతక్క) రానున్నారని, ఇట్టి సభను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. అన్ని శాఖల అధికారులు సమన్వయం చేసుకుని ఎక్కువ మంది మహిళలు ఈ సభకు హాజరయ్యేలా చూడాలని కోరారు. రాష్ట్రంలోని మహిళలు ఆర్థికంగా ఎదగడానికి ప్రజా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతుందని తెలిపారు. మహిళల సాధికారతే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం నిరంతరం పాటు పడుతోందన్నారు. మహిళలను పారిశ్రామికవేత్తలుగా ఎదిగేలా రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక తోడ్పాటు అందిస్తుందని, మహిళల ఆర్థిక అభివ ృద్ధితో దేశాభివ ృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే అన్నారు.నియోజకవర్గంలో చేస్తున్న అభివ ృద్ధి పనులను చూసి ఓర్వలేకనే తప్పుడు మాటలు.. భూపాలపల్లి నియోజకవర్గంలో చేస్తున్న అభివ ృద్ధి, సంక్షేమ పనులను చూసి ఓర్వలేకనే మాజీ ఎమ్మెల్యే తప్పుడు మాటలు మాట్లాడుతున్నారని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఎద్దేవా చేశారు. గత ప్రభుత్వం హయాంలో కేవలం కొత్తపల్లిగోరి మండలాన్ని మాత్రమే ఏర్పాటు చేసిందని, ఇప్పుడు ప్రజా ప్రభుత్వం ఏర్పడిన కొన్ని నెలల్లోనే ఎమ్మార్వో, ఎంపీడీవో భవనాలను మంజూరీ చేశానని అన్నారు. మరో రెండు మూడు రోజుల్లోనే కొత్తపల్లిగోరిలో పోలీస్ స్టేషన్ ను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ప్రజా ప్రభుత్వం పేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసి తక్కువ ధరకు ఇసుకను అందిస్తుంటే అది చూసి మాజీ ఎమ్మెల్యే తట్టుకోలేక ధర్నాలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. ఇకనైనా ఇలాంటి తప్పుడు ఆరోపణలు మానుకోవాలని మాజీ ఎమ్మెల్యేకు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హెచ్చరించారు.





## గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో ఎక్సైజ్ సూపరింటెండెంట్ దంపతుల పూజలు



**భూపాలపల్లి జూలై 17 పల్లె వెలుగు ప్రతినిధి**: గణపురం మండల కేంద్రంలోని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో గురువారం భూపాలపల్లి, ములుగు జిల్లాల ఎక్సైజ్ సూపరింటెండెంట్ వేముల శ్రీనివాస్ రజిని దంపతులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా కోటగుళ్ళు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని సాదరంగా ఆహ్వానించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం అర్చకులు నాగరాజు వారిని శాలువాలు పూలమాలతో ఘనంగా సన్మానించి ఆశీర్వచనాలు తీర్థ ప్రసాదాలను అందజేశారు.



## మీ బ్లడ్ గ్రూప్ మీరు తెలుసుకోండి



**నాగల్ గిద్ద మండల్ /జులై /17/ పల్లె వెలుగు** సంగారెడ్డి జిల్లా నాగల్ గిద్ద మండలంలోని ఇరాక్ పల్లిలో గురువారం మీ బ్లడ్ గ్రూప్ మీరు తెలుసుకోండి అనే కార్యక్రమాన్ని అంబేడ్కర్ యూత్ నాయకులు గౌతమ్ సిద్ధు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ విట్టల్ రావు పాటిల్ ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా విట్టల్ రావు పాటిల్ మాట్లాడుతూ అత్యవసర సమయంలో తమ బ్లడ్ గ్రూపు ఏదో తెలుసుకోవాలని తద్వారా రక్తం అవసరం ఉన్నప్పుడు దాతల దగ్గర తమ రక్తం ను ఉపయోగించుకోవడానికి తోడ్పడుతుందని తెలియజేశారు. నారాయణఖేడ్ బ్లడ్ గ్రూప్ అధ్యక్షులు ముజామిల్ చిస్తీ, రక్తదాత అవార్డు గ్రహీత ఓం ప్రకాష్ మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో రోడ్డు ప్రమాదాలు వివిధ రకమవులైన వ్యాధులు, గర్భవతులకు రక్తం అవసరం ఉన్నప్పుడు తమ రక్తమేదో తెలుసుకుంటే నేరుగా తమ బ్లడ్ గ్రూప్ సంస్థ తమకు కావలసిన రక్తాన్ని అందించడానికి సులువుగా ఉంటుందని తెలియజేశారు. ఇప్పటివరకు తమ బ్లడ్ గ్రూప్ సంస్థ ద్వారా చాలామందికి రక్త అవసరాలను తీర్చమని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఇలా చిన్నచిన్న గ్రామాలలో ప్రజలకు అవగాహన కల్పించడం ద్వారా ప్రజలు వివిధ కారణాల ద్వారా రక్త విలువ తెలుసుకోవచ్చని గుర్తు చేశారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రజలు బ్లడ్ గ్రూప్ పరీక్ష చేసుకున్నారు. సుమారుగా 50 మందికి పైగా ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నారని డాక్టర్ జూవేరియా తెలిపారు. నాగల్ గిద్ద మండలంలోని మరిన్ని ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కరీం సాబ్, నాగిరెడ్డి పంచాయతీ కార్యదర్శి సురేందర్ భీమ్ ఆర్మీ నారాయణ ఖేడ్ డివిజన్ అధ్యక్షులు అనుముల తుకారం ఏఎన్ఎం సబితా, శాంతా, సునీత, రమేష్ ఆశ వర్కర్లు కవిత, అంబేద్కర్ సంఘం యువకులు లక్ష్మణ్,ప్రశాంత్,ఆకాష్ మోహన్,తదితరులు పాల్గొన్నారు



## వికలాంగ, వృద్ధుల, వితంతుల, ఆసరా పెన్షన్ ల పెంపు పోరాటాన్ని ఉధృతం చేస్తాం..





**ములుగు జిల్లా ప్రతినిధి జూలై 17 వెంకటాపూర్ (రామప్ప )పల్లె వెలుగు న్యూస్.** ములుగు జిల్లా వెంకటాపూర్ మండల కేంద్రంలోఎమ్మార్పియస్. ఎం ఎస్ పి ములుగు జిల్లా ఇంచార్జీలుచాతాళ్ళ రమేష్ మాదిగ. ఎం ఎస్ పి రాష్ట్ర నాయకులుతడుగుల విజయ్ మాదిగ.ములుగు జిల్లా కు - 23-07-2025 రోజున్న వికలాంగుల జిల్లా సదస్సుకు ముఖ్య అతిథులు వికలాంగుల హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మంద క ృష? మాదిగ రాక.వికలాంగుల హక్కుల పోరాట సమితి (వి ఎచ్ పి యస్), ఎమ్మార్పియస్, ములుగు జిల్లా (రామప్ప )వెంకటాపూర్ మండల కేంద్రంలో ముఖ్యుల సమావేశం వి హెచ్ పి ఎస్ రాష్ట్ర నాయకులు కొడారి సాంబయ్య మాదిగ అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ములుగు జిల్లా ఇంచార్జ్ చాతాళ్ళ రమేష్ మాదిగ. ఎం ఎస్ పి రాష్ట్ర నాయకులు తడుగుల విజయ్ మాదిగ. హాజరు అయ్యారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎన్నికల హామీ ప్రకారం వికలాంగుల పెన్షన్ 6000/-, ఇతర ఆసరా పెన్షన్లు 4000/-, తీవ్ర వైకల్యం గల వికలాంగులకు 15000/-లు వెంటనే ఇవ్వాలి. హామీ ఇచ్చిన తేది నుండి బకాయిలతో సహా చెల్లించాలి.ఎఐసిసి ఎన్నికల హామీ ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికలలో వికలాంగులకు వెంటనే రాజకీయ రిజర్వేషన్ ప్రకటిస్తూ చట్ట సవరణ ఆర్డినెన్స్ ఆదేశాలు జారీ చేయాలి.ఎన్నికల హామి ప్రకారం అన్ని ప్రభుత్వ శాఖలలో మరియు సంస్థలలో చట్ట ప్రకారం క్యాడర్ స్ట్రేంత్ ప్రకారం 4 శాతం ఉద్యోగాల బర్తి చేయాలి. వికలాంగుల రోస్టర్ సంఖ్యను 10లోపు సవరించాలి. ఎస్.ఆర్.డి జిఓ ను తక్షణమే ఇవ్వాలి. డ్రెస్ కోడ్ ఉద్యోగాలలో 4శాతం రిజర్వేషన్ కల్పించాలి, క్యారీ పార్వాడ్ చేసి ఉద్యోగాలను బర్తిచేయాలి ఎన్నికల హామీ ప్రకారం వికలాంగుల హక్కుల చట్టం 2016 సమర్ధవంతంగా అమలుకై వెంటనే స్వతంత్ర కమిషన్, రాష్ట్ర సలహా సంఘం, జిల్లా కమిటీలు వెంటనే నియమించాలి. ఎన్నికల హామి ప్రకారం అన్ని రకాల ఆర్టిసి బస్సులలో ఉచిత రవాణ సౌకర్యం కల్పించాలి.ఈ సమావేశం ఎం ఎస్ పి ములుగు జిల్లా అధ్యక్షులు మడిపల్లి శ్యాం బాబు మాదిగ. రెడ్డి లక్ష్మణ్ స్వామి.సంటి సదానందం. పరికిరాల సతీష్. మెట్టు సుజాత .మామిడి స్వరూప. మమత.సరిత. రవి. సుజాత. సరిత. లక్ష్మీ. సరోజన. యశోద తదితరులు పాల్గొన్నారు.

## మావోయిస్టులకు మరో బిగ్ షాక్...జన నాట్యమండలి ఫౌండర్ సంజీవ్ లొంగుబాటు



**హైదరాబాద్ జులై 17 పల్లె వెలుగు ప్రతినిధి:** మావోయిస్టు నేతలు లొంగుబాటు బాట పడుతున్నారు. తాజాగా జన నాట్యమండలి వ్యవస్థాపకుడు, దండకారణ్య స్పెషల్ జోన్ కమిటీ కార్యదర్శివర్గ సభ్యుడు సంజీవ్, అతని భార్య రాష్ట్ర కమిటీ సభ్యురాలు పెరుగుల పార్వతి రాచకొండ పోలీస్ కమీషనర్ సుధీర్ బాబు ఎదుట లొంగిపోయారు.

# జనంలోకి మావోయిస్టు నేతలు

**హైదరాబాద్, జులై 17 పల్లె వెలుగు ప్రతినిధి:** తెలంగాణలో మావోయిస్టులు జనజీవన స్రవంతిలో కలిసిపోతున్నారు. అనేక మంది మావోలు ఆయుధాలు విడిచిపెట్టి జనంలోకి వస్తున్నారు. తాజాగా రాచకొండ పోలీసుల ఎదుట ఇద్దరు కీలక మావోయిస్టు నేతలు లొంగిపోయారు. జననాట్య మండలి ఫౌండర్ సంజీవ్, ఆయన భార్య పోలీసులకు సరెండర్ అయ్యారు. ఆంధ్ర, తెలంగాణ, దండకారణ్య ప్రాంతంలో ఈ ఇద్దరు మావోయిస్టులు పనిచేస్తున్నారు. గద్దర్‌తో పాటు జననాట్య మండలి వ్యవస్థాపకుడిగా సంజీవ్ ఉన్నారు. అలాగే దండకారణ్యం స్పెషల్ జోనల్ సెక్రెటరీగా కూడా సంజీవ్ పనిచేశారు. సంజీవ్‌తో పాటు ఆయన భార్య దీనా కూడా పోలీసుల ఎదుట లొంగిపోయారు. వీరిద్దరిని గురువారం మధ్యాహ్నం 12 గంటలకు సీపీ సుధీర్ బాబు మీడియా ముందు రెండు రోజుల క్రితం ఆత్రం లచ్చన్న, చౌదరీ అంకు భాయి రామగుండం పోలీసుల ఎదుట లొంగిపోయిన విషయం తెలిసిందే. వారం వ్యవధిలోనే నలుగురు కీలక నేతలు పోలీసుల ఎదుట లొంగిపోయారు.కాగా మావోయిస్టు పార్టీని అంతమొందించడమే లక్ష్యంగా 2024, జనవరి నుంచి కేంద్ర ఆపరేషన్ కగార్‌ను చేపట్టింది. ఈ ఆపరేషన్‌లో ఎంతో మంది మావోలు ప్రాణాలు కోల్పోయారు. మావోయిస్టు కీలక నేతలు ఒక్కొక్కరిగా నేలరాలుతున్నారు. దీంతో మావోయిస్టు ఉద్యమం బలహీనపడింది. ఆపరేషన్ కగార్‌తో మావోయిస్టుల్లో కూడా భయాందోళన నెలకొంది. దీంతో చాలా మంది మావోలు పోలీసుల ఎదుట లొంగిపోతున్న పరిస్థితి. గత ఆరు నెలల్లో వందల సంఖ్యలో మావోస్టులు పోలీసులకు సరెండర్ అయ్యారు. ఆపరేషన్ కగార్ మొదలైనప్పటి నుంచి ఇప్పటి వరకు దాదాపు 85 మంది మావోయిస్టులు హతమయ్యారు. వేల సంఖ్యలో జవాన్లు ఆపరేషన్ కగార్‌లో పాల్గొని మావోయిస్టులను మట్టుబెట్టే పనిలో ఉన్నారు. మావోయిస్టులు ఎటూ తప్పించుకోకుండా చేయడంతో పాటు వారి నివాస స్థావరాలను ధ్వంసం చేస్తున్నారు. వారికి నిలువ నీడ లేకుండా చేయడంతో ఆర్థికంగా, ఆరోగ్య పరంగా కూడా మావోయిస్టులు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు. ఈ క్రమంలో పెద్ద సంఖ్యలో మావోయిస్టులు పోలీసుల ఎదుట లొంగిపోతున్న పరిస్థితి..



# ఎట్టకేలకు కొండాయి బ్రిడ్జి పనులను ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ.





**ములుగు జిల్లా ప్రతినిధి (పల్లె వెలుగు న్యూస్) జులై 17** ములుగు జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ నాయకులుజిల్లా పార్టీ అధ్యక్షులు శ్రీ,కాకులమర్రి. లక్ష్మీనరసింహారావు. లిమరియు ములుగు నియోజకవర్గ ఇన్చార్జి శ్రీమతి,బడే.నాగజ్యోతి గార్ల డిమాండ్ మేరకు ఎట్టకేలకు కొండాయి బ్రిడ్జి పనులను ప్రారంభించిన అధికార కాంగ్రెస్ పార్టీ! ఈరోజు ఏటూరునాగారం మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి కొండాయి బ్రిడ్జి పని పురోగతిని పరిశీలించిన మండల పార్టీ అధ్యక్షులు గడదాసు సునీల్ కుమార్.....ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలం నెత్తిమీదికి వచ్చి వర్షాలు భారీగా కురుస్తున్నప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం పనుల మీద ఇంకా మొద్దు నిద్రనే నటిస్తుంది.బ్రిడ్జికి శంకుస్థాపన చేసి సుమారుగా 18 నెలలు కావస్తుంది శంకుస్థాపన చేసిననాటి నుండి నేటి వరకు బ్రిడ్జి నిర్మాణ పనులు పూర్తి చేయాల్సి ఉండే! కానీ కార్యకర్తకు దోచిపెట్టడానికి తాత్కాలిక ఐరన్ బ్రిడ్జి పేరుతో లక్షలాది రూపాయలను నీటి పాలు చేశారు.ఇప్పుడు స్థానిక సంస్థలు ఎన్నికలు వస్తున్న సందరరేగా ప్రజలను మరోసారి మోసం చేయడం కోసం పనులు ప్రారంభించారా?లేక ఈ ప్రాంత గ్రామాల ప్రజల రవాణా సౌకర్యం కోసం పనులు ప్రారంభించారా? నిజంగా మీకు చిత్తశుద్ధి ఉంటే 2026 జనవరి మాసంలో నిర్వహించ నున్న ఆసియా ఖండంలోనే అతి పెద్దదైన శ్రీ,సమ్మక్క- సారలమ్మ అమ్మవారల ఆదివాసి జాతరకు లక్షలాదిగా తరలి రానున్న భక్తుల రవాణాాకర్యార్థంచేస్తున్నారా? ఆంధ్రప్రదేశ్,చత్తీస్గడ్,మహారాష్ట్ర,ఒరిస్సా రాష్ట్రాల నుండి అధిక సంఖ్యలో వచ్చే ప్రైవేటు వాహనాల,భక్తుల రాకపోగలను వయా చిన్న బోయినపల్లి నుండి కొండాయి మీదుగా మేడారం అధికారులు తరలిస్తారు. కాబట్టి పని నాణ్యత ప్రమాణాలను,పని పురోగతిని ఎప్పటికప్పుడు పరిశీలన చేసి మేడారం జాతరలోపు బ్రిడ్జి నిర్మాణ పనులను పూర్తి చేయించాలని %దీ=ా% పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నాము. ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో 2011-12 సంవత్సరంలో కొండాయి బ్రిడ్జి పనులు ప్రారంభించిన సమయంలో ఈనాటి ములుగు ఎమ్మెల్యే ఈరోజు ఎమ్మెల్యే గా ఇప్పుడు పంచాయతీ రాజ్ శాఖ మినిస్టర్ గా శ్రీమతి,దనసరి.అనసూర్య( సీతక్క) గారు ఆరోజు టిడిపి పార్టీ ఎమ్మెల్యేగా ఉన్నారు. అన్న విషయాన్ని సందరరేగా గుర్తు చేస్తున్నన్నాము.గుర్తు చేయాల్సిన సందరరే ఎందుకు వచ్చింది అంటే.....ఆరోజు బ్రిడ్జి నిర్మాణ పని నాణ్యత ప్రమాణాలను బాధ్యత కలిగిన ఎమ్మెల్యే ధనసరి అనసూర్య( సీతక్క). తగువిధంగా పరిశీలన చేయకపోవడం నాణ్యత ప్రమాణం గురించి పట్టించుకోకపోవడం వల్ల ఆనాటి మరియు ఈనాటి కాంగ్రెస్ ప్రభుత్వం బ్రిడ్జి నిర్మాణ పనులను నాణ్యత లేకుండా చేయడం జరిగింది. ఆ విషయాన్ని ఈ సందరరేగా గుర్తు చేస్తున్నాము.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు తుమ్మ. మల్లారెడ్డి ఎండి.ఖజా పాషా,తాడూరి.రఘు,కుమ్మరి చంద్రబాబు,కాళ్ళ.రామక ృష?,గండపల్లి.నర్సయ్య మందపల్లి చంద్రం షాపల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడు మాదరి రాంబాబు శ్రీనివాస్ రెడ్డి వావిలాల ముత్తయ్య చిప్ప నాగరాజు పర్వతాల ఎల్లయ్య బాసాని శేఖర్ వావిలాల కిషోర్ బాస శరత్ కట్కూరి రాఖి వావిలాల నర్సింగరావు మందపల్లి సాగర్ కావేరి అంజన్ రావు మరియు కొండాయి మల్యాల దొడ్ల గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# అడ్డంగా దొరికిన అవినీతి విలేకరులు

**ఘట్కేసర్:** మేము విలేకరులం... ఏం చేసినా చెల్లుతుంది... మమ్మల్ని అడ్డుకునేవాడు లేడు, మా ఇష్టం వచ్చినట్లు చేస్తాం అనుకున్నారు. నిర్మాణంలో ఉన్న భవనం వద్దకు వెళ్లి యజమానిని నానా విధాలుగా వేధింపులకు గురిచేసి లక్షల రూపాయలు ఇవ్వాలని, లేకపోతే భవనాన్ని కూల్చివేయిస్తామని బ్లాక్ మెయిల్ కి పాల్పడ్డారు. కానీ వారి పాపం పండి అడ్డంగా బుక్కయ్యారు. అవినీతి విలేకరుల వేధింపులు తట్టుకోలేక ఓ బాధితుడి ఫిర్యాదుతో రాచకొండ కమిషనరేట్ ఘట్కేసర్ పోలీస్ స్టేషన్ లో ముగ్గురు విలేకరులపై కేసు నమోదు అయింది. బాధితుడు పోలీసులకు కథనం ప్రకారం వివరాల్లోకి వెళితే... ఘట్కేసర్ పట్టణ కేంద్రం ఈ డబ్ల్యూ ఎస్ కాలనీ సమీపంలో పడకంటి నరసింహాచారి(45) తనకున్న రెండంతస్తుల భవనంపై మరో అంతస్తు నిర్మాణం చేసుకుంటున్నాడు. అయితే ఈ విషయం తెలుసుకున్న ముగ్గురు విలేకరులు ఈనెల నాలుగో తేదీన నరసింహ చారి కి చెందిన నిర్మాణంలో ఉన్న భవనం వద్దకు వెళ్లారు. వారిలో ఒకరైన వేణు తాను ఓ ప్రైవేట్ ఛానల్ లో రిపోర్టర్, ఘట్కేసర్ ఉమ్మడి మండల ఎలక్ట్రానిక్ మీడియా ప్రెసిడెంట్ గా ముందుగా పరిచయం చేసుకున్నాడు. తన వెంట మరో ఇద్దరు విలేకరులు కార్తీక్, సుందర్లను పరిచయం చేసి యజమాని నరసింహాచారి తో మంతనాలు జరిపారు. అనుమతి లేకుండా నిర్మాణం జరుపుతున్నావని, విషయం పత్రికలలో రాకుండా చూడాలంటే ఒక్కొక్కరికి రూ.10 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అయితే తనకు జి ప్లస్ టు అనుమతి ఉందని అదనంగా నిర్మాణం కోసం మౌఖికంగా అధికారులకు తెలియజేశానని అసెస్మెంట్ టాక్స్ విధిస్తామని చెప్పడంతో నిర్మాణం ప్రారంభించానని తెలిపారు. నరసింహ చారి ఎంత చెప్పినా వినకుండా నీ దగ్గర ఎలా వసూలు చేయాలో తెలుసు అని బెదిరించి వెళ్లిపోయారు. ఆ తర్వాత రోజు వేధింపులకు గురి చేసేవారు. సుందర్ అనే వ్యక్తి పత్రికలకు పంపాల్సిన వార్తలను 9550730645 ఫోన్ నెంబర్ ద్వారా వాట్సాప్ లలో నరసింహచారి కి పంపి ఈ వార్త రేపు వస్తుంది, ఎల్లుండి వస్తుంది. తొందరగా సెటిల్ చేసుకో... మా నాయకుడు వేణు ఒప్పుకోవటం లేదు ఏదో ఒకటి సెటిల్ చేసుకోమంటూ బెదిరింపులకు పాల్పడేవాడని తెలిపారు. వీరి తత్వాన్ని గ్రహించిన నరసింహ చారి ముందుగానే వీరి రాకపోకలను, సంభాషణలు మొబైల్ ఫోన్లలో రికార్డు చేసి పెట్టుకున్నాడు అవినీతి విలేకరుల వేధింపులు మితిమీరిపోవడంతో బాధితుడు నరసింహాచారి బుధవారం ఘట్కేసర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధితుడి ఫిర్యాదు మేరకు ఘట్కేసర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## అభివృద్ధిపై అబద్ధాలు ఎందుకు?

### మాజీ ఎమ్మెల్యే పై గండ్ర సత్యనారాయణ రావు ధ్వజం



**భూపాలపల్లి జూలై 17 పల్లె వెలుగు ప్రతినిధి:** తన ఉనికిని కాపాడుకోవడానికే మాజీ ఎమ్మెల్యే అభివ ృద్ధిపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మండిపడ్డారు. గురువారం రేగొండ గోరుకొత్తపల్లి మండలాల్లో పలు దేవాలయాల అభివ ృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందరరేగా మాట్లాడుతూ తాను గెలిచిన 18 నెలల్లోనే గోరి కొత్తపల్లికి రూ 3.20 కోట్లతో ఎమ్మార్వో ఎంపీడీవో కార్యాలయాలు మంజూరు చేయించానని, గత ఎమ్మెల్యే ఎందుకు తేలేకపోయారని ప్రశ్నించారు. నెల రోజుల్లో రేగొండలో రూ.4 కోట్లతో బస్టాండు నిర్మిస్తామన్నారు. రావులపల్లి పోచమ్మ ఆలయానికి రూ.10 లక్షలు గోరి కొత్తపల్లి బీరన్న ఆలయానికి రూ. 50 లక్షల సిజిఎఫ్ నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు.

## తమ్మడేపల్లిలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం



**అమరాపురం పల్లె వెలుగు జులై 17:** మండల పరిధిలోని తమ్మడేపల్లి గ్రామం పరిసర ప్రాంతాలలో తెలుగు దేశం పార్టీ యువ నాయకులు వాల్మీకి జిటి అనిల్ కుమార్ మరియు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు హనుమంతరాయ వారి సన్నిహితులతో కలిసి సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పాటు ఏడాదిలో తల్లికి వందనం ప్రతి విద్యార్థికి 15000, ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు, యువతకు ఉద్యోగాలు, దీపం పథకం, రైతు సంక్షేమం, మహిళకు ఉచిత బస్సు ప్రయాణం వచ్చే నెల ఆగస్టు 15 నుండి ప్రారంభించే కార్యక్రమం, అన్న క్యాంటీన్ల పునరుద్ధరణ, ఈ ఏడాదిలో రాష్ట్రానికి తెచ్చిన కంపెనీలు తదితర ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి ఇంటింటికి వెళ్లి కరపత్రాల అందించి సంక్షేమ కార్యక్రమాలను తెలియజేశారు.

## అహోబిలం దేవస్థానం సిబ్బందికి వైద్య పరీక్షలు

**ఆళ్లగడ్డ ప్రతినిధిజులై 17 పల్లె వెలుగు** ఆళ్లగడ్డ మండలంలోని అహోబిలంలో గురువారం దేవస్థానం సిబ్బందికి స్థానిక ప్రభుత్వాసుపత్రి వైద్యులు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. మెడికల్ ఆఫీసర్ డాక్టర్ స్వాతి ఆధ్వర్యంలో కార్యాలయ సిబ్బందికి ఉచిత బిపి,షుగర్ పరీక్షలను నిర్వహించారు. ఈ సందరరేగా డాక్టర్ స్వాతి మాట్లాడుతూ.. 40 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరు తరచుగా వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆళ్లగడ్డ మున్సిపాలిటీకి 3.5 కోట్లు మంజూరు ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ

### నాయి బ్రాహ్మణ కాలనిలో సిసి రోడ్లకు 35 లక్షలతో భూమి పూజ చేసిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ



**ఆళ్లగడ్డ ప్రతినిధి జులై 17 పల్లె వెలుగు** ఆళ్లగడ్డ పట్టణంలోని నాయి బ్రాహ్మణ కాలనీలో 35 లక్షల రూపాయలతో సిసి రోడ్ల భూమి పూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ పాల్గొని అక్కడ ఉన్న ప్రజలతో మమేకమై మాట్లాడుతూ అందరినీ పలకరిస్తూ ముందుకు సాగారు. అనంతరం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో డోర్ టు డోర్ తిరుగుతూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం చేసిన అభివ ృద్ధి పనుల గురించి వివరించడం జరిగిందన్నారు. ఆళ్లగడ్డ మున్సిపాలిటీ అభివ ృద్ధికి సంబంధించి సీఎం చంద్రబాబు నాయుడుతో మరియు సంబంధిత మంత్రితో మాట్లాడడం జరిగిందని ఆళ్లగడ్డ మున్సిపాలిటీ కి 3.5 కోట్ల రూపాయలు అధికంగా నిధులు మంజూరు చేయడం జరిగిందని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తెలిపారు. చంద్రబాబు నాయుడుకి రైతులందరూ ఒకటే చెప్తున్నారు మీరు ఇప్పుడు చేసే మేలు తరతరాలు కూడా మర్చిపోలేరని ఈరోజు రైతులు అందరూ ఒక పండగ వాతావరణం జరుపుకుంటున్నారని ఎమ్మెల్యే అన్నారు జగన్మోహన్ రెడ్డి వైసిపి నాయకులు మేము చేసే అభివ ృద్ధి పనులు చూసి ఓర్వలేక పోతున్నారని. జగన్మోహన్ రెడ్డి మీడియా సమావేశంలో ఇంక మూడు సంవత్సరాలే తర్వాత మేమే వస్తామంటూ మాట్లాడుతున్నాడు. దయచేసి మీరు ప్రజల్లోకి రావద్దని వస్తే చిన్నపిల్లలు బుద్ధి చెబుతారని ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ అన్నారు గతంలో స్కూల్ బ్యాగ్ లపై మీ ఫోటోలు వేసుకొని పబ్లిసిటీ చేసుకున్నారని. ఈ ప్రభుత్వం అలా కాదు అని ఎక్కడ కూడా ఎవరి ఫోటో ఉండదని అభివ ృద్ధి దేయంగా నడుస్తున్న ప్రభుత్వం ఎన్డీఏ కూటమి ప్రభుత్వమని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తెలిపారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ జ్యోతి రత్నకుమారి కమిషనర్ పి కిషోర్ ఎంపీడీవో నూర్జహాన్ బేగం, ఎస్సై జయప్ప, మున్సిపల్ కౌన్సిలర్ హుస్సేన్ భాష ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షుడు గుండా మనోహర్,చింతకుంట్ల శేఖర్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి, బీరువాల భాస్కర్, ఆచారి, టిడిపి నాయకులు కార్యకర్తలు, భూమా అభిమానులు,, తదితరులు పాల్గొన్నారు.



## డిఆర్డిఓ నరేష్ సేవలు అభినందనీయం : జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**భూపాలపల్లి జూలై 17 పల్లె వెలుగు ప్రతినిధి:** జిల్లాకు గత సంవత్సరం ఫిబ్రవరి 14న విధులలో చేరిన నరేష్ డిఆర్డిఓ విధుల నిర్వహణలో అమూల్యమైన సేవలు అందించారని అన్నారు. జగిత్యాల జిల్లాకు మే 28న వెళ్లిన సందరరేలో గురువారం కలెక్టర్ కార్యాలయంలో నరేష్ను శాలువాతో సన్మానించి అభినందించారు.డిఆర్డిఓగా నరేష్ విధులు నిర్వర్తించిన కాలంలో ఉపాధిహామీ పథకం పనులు, మహిళా సంఘాలకు రుణాల పంపిణీ, ఇందిర మహిళా శక్తి క్యాంటీన్ల ఏర్పాటు, మహిళా సంఘాలకు బ్యాంక్ లింకేజీ కార్యక్రమాలపై ప్రత్యేక ద ృష్టి సారించారని అన్నారు. అలాగే సరస్వతి పుష్కరాల నిర్వహణలో స్టాళ్లు ఏర్పాటు, గిరి వికాసం వంటి అభివ ృద్ధి కార్యక్రమాల్లో తనదైన శైలిలో చురుకుగా వ్యవహరించారని తెలిపారు. జిల్లా అభివ ృద్ధికి అందించిన సేవలకు నరేష్ను జిల్లా యంత్రాంగం తరపున కలెక్టర్ అభినందించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, పరిశ్రమల శాఖ జిఎం సిద్ధార్థ, డిఆర్డీఓ బాలక ృష?, డిపిఆర్వో శ్రీనివాస్, డిఆర్డీఓ ఎస్బిఎం కో ఆర్డినేటర్ భాస్కర్, నాల్గవ తరగతి ఉద్యోగుల సంగం జిల్లా అధ్యక్షులు శంకరయ్య, స్వామి, ఉదయ్, రఘు పాల్గొన్నారు.

## బీసీ ఎస్సీ ఎస్టీ- జెఏసి ఆధ్వర్యంలో తాసిల్దార్ కు మెమోరాండం




**మొగుళ్ళపల్లి పల్లెవెలుగు ప్రతినిధి జులై 17** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో తాసిల్దార్ కు వినతి పత్రం సమర్పించారు అనంతరం వారు మాట్లాడుతూ మొట్లపల్లి గ్రామంలో ఉన్నటువంటి అంగన్వాడి కేంద్రాలకి శాశ్వత భవనం నిర్మాణంకై స్థలం కేటయించుట గురించి అలాగే మొట్లపల్లి గ్రామంలో అధిక జనాభా ఉన్న ఎస్సీ కాలనీకి రేషన్ షాప్ కేటాయించాలని ప్రస్తుతం మొట్లపల్లి గ్రామంలో రెండు అంగన్వాడీ కేంద్రాలు ఉన్నాయి అందులో ఒకటి బీసీలకు రెండవది ఎస్సీలకి అంగన్వాడి సెంటర్లు ఉన్నాయి కానీ ఈ యొక్క సెంటర్లకి శాశ్వత భవనాలు లేవు తాత్కాలిక అద్దె రూం లు మాత్రమే అంగన్వాడీ కేంద్రాలుగా కొనసాగుతున్నాయి కావున శాశ్వత స్థలంతో పాటు భవనం నిర్మించాలని కోరారు ఈ కార్యక్రమంలో బీసీ ఎస్సీ ఎస్టీ- జెఏసీ మండల నాయకులు మంద రమేష్, దూడపాక శ్రీ క్రిష? ,జన్నె లక్ష్మణ్ ,దూడపాక రాజు, బండారి కుమార్ లు పాల్గొన్నారు

## మహిళా శక్తి సంబరాలను విజయవంతం చేయాలి

**నేడు చిట్యాలకు మంత్రి సీతక్క రాక -మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనాలి**

**ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి - ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**



**భూపాలపల్లి జూలై 17 పల్లె వెలుగు ప్రతినిధి:** చిట్యాల మండల కేంద్రంలో నేడు ఉదయం 10 గంటలకు నిర్వహించే మహిళా శక్తి సంబరాలకు మంత్రి సీతక్క హాజరుకానున్నట్లు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. గురువారం చిట్యాల మండల కేంద్రంలోని మంత్రి సీతక్క పర్యటన ఉన్నందున జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి పర్యవేక్షించారు. ఈ సందరరేగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలను కోటీశ్వరులను చేయాలని సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు అనేక రంగాల్లో పెద్దపీట వేస్తూ ముందుకు సాగుతుందని అన్నారు. మహిళ సంఘాలకు వడ్డీలేని రుణాలను అందజేయడంతో పాటు ఉపాధి అవకాశాలను కల్పిస్తుందని మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించిందని తెలియజేశారు. ఇందులో భాగంగా నియవర్గంలోని చిట్యాల మండల కేంద్రంలో మహిళా శక్తి సంబరాల కార్యక్రమం పెద్ద ఎత్తున నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమానికి మంత్రి సీతక్క అవుతున్నందున ఆయా గ్రామాల్లోని మహిళలు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా రాష్ట్రప్రభుత్వం అంచలంచలుగా అనేక పథకాలను ప్రవేశపెడుతుందని అన్ని వర్గాల శ్రేయస్సుకోసం అమలు చేస్తున్న పథకాలను నిరుపేదల చెంతకు చేరేలా పార్టీ నాయకులు కార్యకర్తలు క ృషి చేయాలన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలన్నారు. ఇందిరమ్మ ఇండ్లను లబ్ధిదారులు సకాలంలో నిర్మించుకునేలా క ృషి చేయాలన్నారు.

## జడ్చర్ల సబ్ రిజిస్టర్ ఆఫీసులో ఏ సి బి రైట్స్

### కార్యాలయంలోని రికార్డులు రిజిస్ట్రేషన్ తీరుపై తనిఖీలు ఫిర్యాదులు రావడంతో తనిఖీలు ఏసిపి డిఎస్పీ బాలకృష్ణ

**జడ్చర్ల జులై 17 పల్లె వెలుగు దినపత్రిక** అవినీతి అక్రమాలకు నిలయంగా మారిన జడ్చర్ల సబ్ రిజిస్టార్ ఆఫీస్ పై ఏసీబీ అధికారులు దాడులు నిర్వహిస్తున్నారు. కార్యాలయంలో ప్రతిరోజు చేతులు తడవనిదే పనులు జరగవు అని ఆఫీసులో పనిచేసే అధికారులతో పాటు కిందిస్థాయి ఉద్యోగుల వరకు జేబులు నింపుకొని ఇండ్లకు వెళ్ళ రన్న ఫిర్యాదులో ఏసీబీ అధికారులు ఇవాళ మధ్యాహ్నం తనిఖీలు ప్రారంభించారు పలు రికార్డులు రిజిస్ట్రేషన్ జరుగుతున్న తీరును ప్రత్యేకంగా పరిశీలిస్తున్నారు తనిఖీల ప్రక్రియ పూర్తయ్యాకే మీడియాకు వివరాలు వెల్లడిస్తామని సంబంధిత అధికారులు అంటు న్నారు కాగా జడ్చర్ల సబ్ రిజిస్టార్ కార్యాలయం పై ఏసీబీ దాడులు మున్సిపాలిటీతో పాటు నియోజకవర్గంలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది



## సింగల్ విండో అధ్యక్షునిగా బాధ్యతల స్వీకరణ



**అమరాపురం పల్లె వెలుగు న్యూస్ జులై 17:** మండల కేంద్రంలోని స్థానిక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయం నందు నూతన సింగల్ విండో అధ్యక్షునిగా మాజీ మండల కన్వీనర్ గణేష్ బాధ్యతలు స్వీకరించారు. అనంతరం డైరెక్టర్లుగా జనసేన నాయకులు ధనుంజయ మరియు తెదేపా మైనారిటీ నాయకుడు దాదా పీర్ వారితో పాటు బాధ్యతలు స్వీకరించారు. వారు మాట్లాడుతూ మడకశిర నియోజకవర్గం శాసనసభ్యులు ఎమ్మెస్ రాజు మరియు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామిలు ఎంపిక చేసి ఈ బాధ్యతలను అప్పగించినందుకు వారికి ప్రత్యేక క ృతజ్ఞతలు తెలియజేశారు. తమ వంతు క ృత్తి క ృషిగా రైతులకు అన్ని విధాల సహాయ సహకారాలు అందించి రైతుల అభివ ృద్ధికి సహకార బ్యాంక్ అభివ ృద్ధికి తమ వంతు బాధ్యత నిర్వహిస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఈఓ మంజునాథ్ ఎక్స్ సీఈఓ గురుమూర్తి, ఎంపీటీసీ చంద్రప్ప తీరా సంఘం అధ్యక్షుడు తిప్పేస్వామి, క్లర్కు దేవరాజు, కంప్యూటర్ ఆపరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

## కందుల విత్తన పంపిణీ చేసిన తెదేపా శ్రేణులు




**అమరాపురం పల్లె వెలుగు న్యూస్ జులై 17:** మండలంలోని అమరాపురం రైతు సేవ కేంద్రం, బసవనపల్లి రైతు సేవా కేంద్రాల్లో కందులు మరియు రాగులు చిరు సంచులను మండల కన్వీనర్ క ృష?మూర్తి మరియు సింగల్ విండో అధ్యక్షుడు గణేష్ ల సమక్షంలో మండల వ్యవసాయ అధికారి మంజునాథ్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. వ్యవసాయ అధికారి మాట్లాడుతూ ప్రతి రైతు సేవా కేంద్రానికి ఒక క్వింటాలు కంది చిరు సంచులు రావడం జరిగిందని ఈరోజు పంపిణీ చేస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కె నరసింహమూర్తి, మండల ప్రధాన కార్యదర్శి నాగరాజు, డీలర్ సంఘం అధ్యక్షుడు తిప్పేస్వామి, బిజెపి నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ హనుమంతరాయప్ప, రఘు, క ృష?మూర్తి, మంజన్న, ఎంపీటీసీ చంద్రప్ప, మాజీ సర్పంచ్ శకనప్ప, డీలర్ నాగరాజప్ప, రైతు సేవా కేంద్రం అధికారులు నరసింహమూర్తి, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ పరిధిలో ఫాగింగ్ చేపట్టాలి.



**కేసముద్రం, జులై 17(పల్లె వెలుగు ):** మున్సిపాలిటీ పరిధి లోని విలీన గ్రామాలలో దోమల నివారణకై ఫాగింగ్ చేపట్టాలని సిపిఐ మండల నాయకులు మంద భాస్కర్ అన్నారు. గురువారం కేసముద్రం మున్సిపల్ కార్యాలయంలో వార్డ్ ఆఫీసర్ ప్రభాకర్ కు సిపిఐ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేసి మాట్లాడుతూ వర్షాకాల సీజన్ నేపథ్యంలో విలీన గ్రామాలలో దోమలు స్వైర విహారం చేస్తున్నాయన్నారు. దీంతో పగలైనా, రాత్రి అయినా కంటిమీద కునుకు లేకుండా పోతుందన్నారు. దోమల వలన ప్రజలు విష జ్వరాల బారిన పడే ప్రమాదం ఉందన్నారు. ప్రజల ఆరోగ్యాన్ని ద ృష్టిలో ఉంచుకొని అధికారులు స్పందించి తక్షణమే దోమల నివారణకై ఫాగింగ్ చేపట్టాలని, సైడ్ కాలువలలో ఆయిల్ బాల్స్ వేయించాలని, పారిశుధ్యం పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు జన్ను రాజేందర్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## లింగాల విజయలక్ష్మికి
## మండల నాయి బ్రాహ్మణ సంఘం నివాళులు.



**కేసముద్రం, జులై 17(పల్లె వెలుగు :** కల్వల గ్రామ నాయి బ్రాహ్మణ సంఘ సభ్యుడు, పట్టణ ఉపాధ్యక్షులు లింగాల సుదర్శన్ సతీమణి విజయలక్ష్మి గురువారం గుండె పోటుతో అకాల మరణం చెందారు. కాగా మండల నాయి బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో విజయలక్ష్మి పార్థీవ దేహానికి నివాళులర్పించి, ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకున్నారు. సుదర్శన్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షులు లింగాల నేతాజీ, పట్టణ అధ్యక్షులు జంపాల రమేష్, క ృష?మూర్తి, లింగాల నరసయ్య, జంపాల అంజయ్య, రామ్మూర్తి, విక్రమ్, సుధాకర్, రాము, రాజు, ఉపేందర్, వెంకటేష్, వెంకటేశ్వర్లు, శివ, జంపాల లక్ష్మీనారాయణ, లింగాల రమేష్, లింగాల యాకయ్య, నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## నాటో చీఫ్ వార్నింగ్ పై భారత్ స్పందన

రష్యాతో వాణిజ్య సంబంధాలను కొనసాగిస్తే తీవ్ర ఆంక్షలు విధించే అవకాశం ఉందని నాటో (నార్త్ అట్లాంటిక్ ట్రీటీ ఆర్గనైజేషన్) సెక్రటరీ జనరల్ మార్క్ రూట్ హెచ్చరించిన నేపథ్యంలో, భారత్ గట్టి స్పందనను వ్యక్తం చేసింది. ఈ విషయంపై ద్వంద్వ ప్రమాణాలను అనుసరించవద్దని భారత విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రంధీర్ జైస్వాల్ స్పష్టం చేశారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ చేసిన నాయకులు.



**కేసముద్రం, జులై 17(పల్లె వెలుగు ):** కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని లక్ష్మీనగర్, బ్రహ్మగారి తండా, కిష్టాపురం, జమలాపురం, బీసీ కాలనీ, లచ్చిరామ్ నాయక్ తండా కాలనీలలో గురువారం మహబూబాబాద్ ఎంఎల్ఏ డాక్టర్ భూక్య మురళి నాయక్ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకంలో లబ్ధిదారులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులతో కలిసి కేసముద్రం కాంగ్రెస్ మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా నాగేశ్వర్ రావు మాట్లాడుతూ పార్టీలు, రాజకీయాలకు అతీతంగా పేదల సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం క ృషి చేస్తుందన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మొదటి విడతలో కేసముద్రం పట్టణానికి 88 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసిందని అన్నారు. అర్హులైన ప్రతీ ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చి తీరుతామన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాన్స్ పోర్ట్ అథారిటీ మహబూబాబాద్ జిల్లా మెంబర్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు రావుల మురళి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు బానోత్ బాలు నాయక్, జల్లంపల్లి శ్రీనివాస్, బధ్య నాయక్, మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ ఓలం రమేష్, ఎండీ ఆయుబ్ ఖాన్, చింతకుంట్ల యాదగిరి, తేరాల శ్రీనివాస్, యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు అల్లం గణేష్, మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు రఫీ ఖాన్, ఎండీ రషీద్ ఖాన్, మాజీ ఉప సర్పంచ్ రఫీ, ఎండీ తాజోద్దీన్, అల్లం నిరంజన్, బనిశెట్టి వెంకటేష్, ఎలెందర్, గొట్టం రమేష్, ముజ్జు షేక్, కోదండపాణి, ఎండీ రఫీ, హరిక ృష?, ఎండీ సమీర్, ఆగే శ్రీను, సేవల్ శ్రీను, విక్కి, దాస్యం లక్ష్మణ్, ప్రేమ్, సుందర్ వెంకన్న, కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్థానికులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపిపిఎస్ కోమటిపల్లిలో వనమహోత్సవం.



**కేసముద్రం, జులై 17(పల్లె వెలుగు :** తెలంగాణ అటవీ అభివ ృద్ధి సంస్థ కేసముద్ర%శీ% రేంజ్ ఆధ్వర్యంలో గురువారం ఎంపిపిఎస్ కోమటిపల్లిలో వనమహోత్సవం నిర్వహించారు. ఈ ములుగు డివిజనల్ మేనేజర్ ఎం.మాధవి, కేసముద్రం రేంజ్ ఇంచార్జ్ ప్లాంటేషన్ మేనేజర్ డి.రాకేష్ లు ముఖ్య అతిథులుగా, కాంగ్రెస్ ఇనుగుర్తి మండల అధ్యక్షుడు కూరెల్లి సతీష్, గ్రామ మాజీ సర్పంచ్ నీలం యాకయ్య అతిథులుగా హాజరై పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోటేశ్వర్ లతో కలిసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ప్లాంటేషన్ మేనేజర్ శ్రీనివాస రావు, ఫీల్డ్ సూపర్ వైజర్ జె.శ్రీనివాస్, వాచర్లు సమ్మయ్య, భిక్షం, సోమాని, నరేష్, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## నారాయణపురం రైతుల పట్టాదారు పాస్ పుస్తకాల సమస్యపై ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేసిన రైతులు.




**కేసముద్రం, జులై 17(పల్లె వెలుగు** మండలంలోని నారాయణపురం గ్రామ రైతులు పట్టాదారు పాసుపుస్తకాల సమస్యను తీర్చి రైతులను ఆదుకోవాలని కోరుతూ గురువారం మహబూబాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నారాయణపురం గ్రామ రైతులు వినతి పత్రం అందజేశారు. ఈ సందరరేగా రైతులు ఎమ్మెల్యే కు తమ సమస్యను వివరిస్తూ 1959 సంవత్సరంలోని జి.ఓ. నెం.2384 ప్రకారం నారాయణపురం గ్రామంలోని 1827 ఎకరాల వ్యవసాయ భూములను 2021 ఫిబ్రవరిలో సిసిఎల్ రెవెన్యూ పట్టా భూములుగా పేర్కొందని, 2021 జూన్ లో 6 రెవెన్యూ బ ృందాల ద్వారా ఎంజాయ్ మెంట్ సర్వే చేసి 1827 ఎకరాల్లో 1633 ఎకరాలు సాగు భూమిగా తేల్చి, 633 ఎకరాలకు పట్టాదారు పాస్ పుస్తకాలు ఇచ్చారని తెలిపారు. 2025 ఫిబ్రవరిలో రెవెన్యూ సర్వే బ ృందాలు మరోసారి క్షేత్రస్థాయిలో ఎంజాయ్మెంట్ సర్వే చేసినా ఇప్పటివరకు మిగిలిన 1800 ఎకరాల భూమికి సుమారుగా 600 మంది రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు మంజూరు కాలేదన్నారు. ఎంజాయ్ మెంట్ సర్వేలో లేని భూములు, రైతులకు సుమారు 80 ఎకరాలకు ఇచ్చిన పట్టాదారు పాసుపుస్తకాలను రద్దు చేయించాలన్నారు. టీఎం 33 మాడ్యూల్ లో ఎంజాయ్ మెంట్ సర్వే ప్రకారం 2022 నుండి పెండింగ్ లో ఉన్న 145 దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలన్నారు. జీవో నెంబర్ 94 ప్రకారం రైతు పేరు, తండ్రి పేరు అడవి గా ఉన్న పదాలను వెంటనే తొలగించి పట్టాదారు పేరు, తండ్రి పేరు వచ్చే విధంగా మార్పు చేయాలని, ఈ విధంగా చేస్తే సుమారు 98 శాతం నారాయణపురం రైతుల సమస్య పరిష్కరించబడతాయని ఎమ్మెల్యేకు వివరించారు. పట్టాదారు పాసుపుస్తకాలు లేకపోవడం వల్ల 2017 నుండి 8 ఏళ్లుగా గ్రామంలోని 600 మంది రైతులు పంట రుణాలు, రుణమాఫీ, రైతు బీమా తదితర ప్రభుత్వ పథకాలు అందుకొక రూ.15 కోట్ల పథకాలను నష్టపోయారని తెలిపారు. ఇప్పటికైనా ప్రజా ప్రభుత్వం రైతు ప్రభుత్వమని చెబుతున్న నాయకులు చొరవ చూపి నారాయణపురం రైతుల పట్టాదారు పాసుపుస్తకాల సమస్యను పరిష్కరించాలని ఎమ్మెల్యేలు కోరారు. ఈ కార్యక్రమంలో నారాయణపురం గ్రామ మాజీ సర్పంచ్ లు పి లక్ష్మీపతి, వై రవీందర్, మాజీ ఎంపిటిసి అన్నారపు యాకయ్య, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు ప్రతాపచారి, రైతులు సంపత్ రెడ్డి, నరేష్, నరసింహారెడ్డి, విష?వర్ధన్ రెడ్డి, కేశవరెడ్డి, వెంకట్ రెడ్డి, భాస్కర్, రత్నమాచారి, రవీందర్ రెడ్డి, రామచంద్రు తదితరులు పాల్గొన్నారు.

## మేగ్య తండాలో పోలీసుల కళాజాత.



**కేసముద్రం, జులై 17(పల్లె వెలుగు ):** గురువారం మండలం లోని కోరుకొండపల్లి శివారు మేగ్య తండాలో పోలీసుల ఆధ్వర్యంలో అసాంఘీక చర్యలపై కళాజాత నిర్వహించారు. ఈ సందరరేగా కేసముద్రం ఎస్సై మురళీధర్ రాజ్ అసాంఘిక కార్యకలాపాలైన సైబర్ నేరాలు, మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలు, మత్తు పదార్థాల, మూఢ నమ్మకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కేసముద్రం పోలీస్ స్టేషన్ మూడవ ఎస్సై నరేష్, కానిస్టేబుల్ రాజు, కళాజాత బ ృందం, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగికి బదిలీలు సర్వసాధారణం
### - వెలుగు ఏరియా కోఆర్డినేటర్ పుల్లయ్య



**కొత్తపల్లి- పల్లె వెలుగు :** ప్రభుత్వ ఉద్యోగులుగా పనిచేస్తున్న ప్రతి ఉద్యోగికి బదిలీ అనేది సర్వసాధారణమని వెలుగు ఏరియా కోఆర్డినేటర్ పుల్లయ్య తెలిపారు. గురువారం మండల కేంద్రమైన కొత్తపల్లిలో ఉన్న వెలుగు కార్యాలయంలో బదిలీపై వెళ్తున్న సిసి లకు సన్మాన సభ ఏర్పాటు చేసి పూలమాలలు, శాల్వలతో సన్మానించారు ఈ సందరరేగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులుగా పనిచేస్తున్న ప్రతి ఉద్యోగి అంకితభావంతో పనిచేయాలి అన్నారు. ఉద్యోగంలో చేరిన ప్రతి ఒక్కరికి ఉద్యోగ జీవితంలో బదిలీలు సర్వసాధారణం అన్నారు. ఉద్యోగులు ఎక్కడ ఉద్యోగం చేసిన చేస్తున్న ఉద్యోగానికి న్యాయం చేసే విధంగా విధులు నిర్వహించాలి అన్నారు. ప్రతి ఉద్యోగి తన ఉద్యోగ జీవితంలో ప్రజలకు సేవ చేయాలన్న సంకల్పం ఉండాలి అన్నారు. గత కొంతకాలం నుంచి మండలంలో పనిచేస్తున్న సీసీలు ముర్తుజా, మదన కుమారి లు బదిలీ కావడం బాధాకరమన్నారు. ముర్తుజా పత్తికొండకు, మదన కుమారి కౌతాళం కు బదిలీ కావడం జరిగిందన్నారు. ఎక్కడ పనిచేస్తున్న ఉద్యోగ ధర్మం పాటిస్తూ ప్రజలకు చేరవేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో సీసీలు రమణ, రత్నకుమారి, పుల్లయ్య శివుడు రామక ృష? మండల ఐక్య సంఘం సెక్రెటరీ తిరుపతమ్మ గ్రామాల బుక్ కీపర్లు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఘనంగా ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ



**ఆళ్లగడ్డ ప్రతినిధి జులై 17 పల్లె వెలుగు** హంద్రీనీవా నీటి విడుదల కార్యక్రమానికి మల్యాల వద్దకు వచ్చిన సీఎం చంద్రబాబు నాయుడుకు ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ ఘనంగా స్వాగతం పలికారు. ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ సీఎం చంద్రబాబు నాయుడుకు పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందనలు తెలిపారు. అనంతరం చంద్రబాబు నాయుడుతో కలిసి జలహారతి కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఈఓఆర్డి గా బాధ్యతలు చేపట్టిన సుబ్బారావు



**కొత్తపల్లి- పల్లె వెలుగు** మండల కేంద్రమైన కొత్తపల్లిలో ఈ ఓ ఆర్ డి గా సుబ్బారావు గురువారం బాధ్యతలు చేపట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గోస్పాడు మండలంలోని యాలూరు మేజర్ గ్రామపంచాయతీలో గ్రేడ్ వన్ పంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తూ పదోన్నతిపై ఈ ఓ ఆర్ డి గా రావడం జరిగింది అన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో ఉన్న పంచాయతీ కార్యదర్శుల సహకారంతో అనునిత్యం అందుబాటులో ఉండి ప్రజలకు సేవలు అందిస్తామన్నారు. తాను ఉపాధ్యాయునిగా ఉద్యోగం లో చేరి సుమారు 20 సంవత్సరాలు హై స్కూల్ విద్యార్థులకు విద్యను అందించడం జరిగిందన్నారు. ఉపాధ్యాయునిగా ఉంటూ గ్రూప్ 2 పరీక్ష ఉత్తీర?త సాధించి గ్రేడ్ వన్ ఈవోగా మేజర్ పంచాయతీకి 2022 సంవత్సరంలో నియమితులు కావడం జరిగింది. పదోన్నతిపై మండలానికి ఈఓఆర్డిగా రావడం జరిగింది.

## సెకి ఒప్పందాన్ని రద్దు చేసేంత వరకు పోరాటం.. సిపిఎం

**బనగానపల్లె జులై 17 పల్లె వెలుగు** పెరిగిన విద్యుత్ ఛార్జీలు, స్మార్ట్ మీటర్స్ ను వ్యతిరేకిస్తూ సెకి ఒప్పందాన్ని రద్దు చేయాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 18న అనగా రేపు సాయంత్రం స్థానిక రోటరీ క్లబ్ నందు రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించనున్నట్లు.సిపిఎం జిల్లా కార్యదర్శి సుధాకర్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రజా సంఘాల నాయకులు వివిధ పార్టీ ల నాయకులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

## ఫోర్జరీ సంతకాలతో ఇంటి స్థలం కబ్జా



**పోరుమామిళ్ల, జులై 17 పల్లె వెలుగు** పిత్రార్జితంగా వస్తున్న పాత చాకలివీధిలో వున్న ఆలమూరి చిన్నబ్బికి చెందిన 3 సెంట్ల ఇంటి స్థలం సర్వే నెంబర్ 16/2బి1 ను ఆలమూరి మురళి అనే వ్యక్తి విఆర్ఓ ఇచ్చినట్లు నకిలీ ధ్రువపత్రం స ృష్టించి రిజిస్ట్రేషన్ చేపించుకోవడం జరిగిందని చిన్నబ్బి కుమారుడైన వెంకట స్వామి గురువారం పోరుమామిళ్ల పట్టణంలోని తన నివాసంలో విలేఖరుల సమావేశం లో తెలిపారు. విఆర్ఓ సంతకం ఫోర్జరీ చేసి రెవిన్యూ అధికారులను, సబ్ రిజిస్టార్ అధికారిని కూడా తప్పుదోవ పట్టించాడని వెంకట స్వామి చెబుతున్నారు. విషయాన్ని ఆలస్యంగా తెలుసుకున్న చిన్నబ్బి కుమారుడు వెంకటస్వామి సమాచార హక్కు చట్టం ద్వారా రెవిన్యూ అధికారులను అడుగగా ఆ స్థలానికి సంబంధించి ఎవరికీ ఎలాంటి ధ్రువపత్రం తహసీల్దార్ కార్యాలయం నుంచి జారీ చేయలేదని తెలిపారు ఇంటి స్థలం ఆక్రమణ వెలుగులోకి రాగానే ఆలమూరి చిన్నబ్బి వారసులకు చెందిన 231/1,23/2,231/4 సర్వే నెంబర్లలోని 0.82 సెంట్ల పొలం మీద కన్నేసి ఎదో రకంగా ఆక్రమించాలనే ఉద్దేశంతో ఆ పొలాన్ని దున్ని పైరు పెట్టి,సదరు భూమి తన సాగుబడిలో వున్నదని రెవిన్యూ అధికారులను నమ్మించి, తన పేరుమీద మార్పిడి చేసుకొనే ప్రయత్నం జరుగుతోందని వెంకటస్వామి వాపోతున్నారు. భూ కబ్జాలకు పాల్పడుతున్న ఆలమూరి మురళి పై సంబంధిత అధికారులు విచారణ జరిపి చర్యలు తీసుకొని, తనకు న్యాయం చేయాలని వెంకటస్వామి కోరుతున్నారు.

## పార్టీని నమ్ముకుంటే పదవులు అవే వస్తాయి
### కష్టపడ్డ వారికి గుర్తింపు ఉంటుంది
### ఆదోని మార్కెట్ యార్డ్ చైర్మన్ గా జిందే శారద



**ఆదోని ప్రతినిధి, జులై 17, పల్లె వెలుగు :** పార్టీని నమ్ముకుంటే పదవులు అవే వస్తాయి అనడానికి ఉదాహరణ ఆదోని మార్కెట్ యార్డ్ చైర్మన్ ఎన్నిక అని చెప్పవచ్చు. రాష్ట్ర ప్రభుత్వం మొత్తం 66 మార్కెట్ యార్డ్ చైర్మన్ లను గురువారం సాయంత్రం ప్రకటించింది. ఇందులో భాగంగా ఆదోని మార్కెట్ యార్డ్ చైర్మన్ గా జిందె శారదనను ఎంపిక చేశారు. ఈమె బీసీ సామాజిక వర్గానికి చెందిన మహిళ. ఈమె భర్త తెలుగుదేశం పార్టీ పుట్టినప్పటి నుండి ఆదోని మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు కు అత్యంత సన్నితుడుగా పార్టీలో అనేక సేవలు చేస్తూ, అటు వ్యాపార రంగాల్లో కూడా తనదైన శైలిలో ముద్ర వేసుకున్న వ్యక్తి జిందె శంకర్ అని చెప్పవచ్చు. ఈయన గతంలోనే మార్కెట్ యార్డ్ చైర్మన్ రేస్ లో ఉన్నప్పటికీ కొన్ని రాజకీయ సమీకరణ నేపథ్యంలో తప్పుకోవడం జరిగింది. అప్పట్లో మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు జిందె శంకర్ కు ఎప్పటికైనా మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవిని ఇస్తానని హామీ ఇచ్చారని, అందులో భాగంగానే నేడు మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవి దక్కిందని చెప్పవచ్చు. తెలుగుదేశం పార్టీలో మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నమ్ముకున్న ప్రతి వ్యక్తి కూడా ఉన్నత స్థాయిలో ఉన్నారని చెప్పవచ్చు... ఆయన వెంట ఉన్న ప్రతి ఒక్కరికి అవకాశం ఉన్న ప్రతి చోట పదవులు కట్టబెట్టడం ఆయనకు ఆయనే సాటి అని చెప్పవచ్చు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన ఎంఎల్ఏ.





## పేదల కోసం పరితపించే ఏకైక పార్టీ కాంగ్రెస్:ఎమ్మెల్యే మురళీ నాయక్.

**కేసముద్రం, జులై 17(పల్లె వెలుగు :**కాంగ్రెస్ అంటేనే పేదల పార్టీ అని, పేదల అభివ ృద్ధి కోసమే రేవంత్ రెడ్డి ప్రభుత్వం క ృషి చేస్తుందని మహబూబాబాద్ ఎమ్మెల్యే డా.మురళీ నాయక్ అన్నారు. గురువారం మహబూబాబాద్ లోనీ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందరరేగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా పాలనలో రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందుతాయని తెలిపారు. 18 నెలల్లోనే ప్రజల మన్ననలు పొందుతూ, ప్రజల్లో ఎనలేని అభిమానం పొందిందని, బడుగు, బలహీన వర్గాలు కాంగ్రెస్ కు అండగా నిలవాలన్నారు. గత 10 ఏండ్ల బీఆర్ఎస్ హయాంలో కేవలం కల్వకుంట్ల కుటుంబం తప్ప, మరెవ్వరూ బాగుపడలేదని విమర్శించారు. ప్రజా పాలనలో పారదర్శకంగా ప్రభుత్వ పథకాలు అమలు జరుగుతుందన్నారు. ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు, వైద్య చికిత్సల కోసం లేదా అత్యవసర సమయంలో ఆర్థిక సహాయం అవసరమైన సందరాల్లో సీఎం సహాయనిధి ద్వారా అందిస్తున్న సాయాన్ని విశేషంగా కొనియాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రతి పేద కుటుంబానికి అండగా నిలబడే విధంగా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని వెల్లడించారు. సీఎం సహాయనిధి పథకం, కేవలం ఆర్థిక సాయం మాత్రమే కాకుండా, సంక్షోభ సమయాల్లో ప్రజలకు ఆశాకిరణంగా ఉంటుందన్నారు.

ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షుడు అంబటి మహేందర్ రెడ్డి, కేసముద్రం మండల అధ్యక్షుడు అల్లం నాగేశ్వరరావు, ఇనుగుర్తి మండల అధ్యక్షుడు కూరెల్లి సతీష్, మాజీ పిసిసి సభ్యులు దశ్రు నాయక్, పట్టణ నాయకులు శంతన్ రామరాజు, మాజీ ప్రజా ప్రతినిధులు, మహిళ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మహిళల అభివ ృద్ధి కోసం రాష్ట ప్రభుత్వం పెద్దపీట.

## మహిళల అభివ ృద్ధి కోసం రాష్ట ప్రభుత్వం పెద్దపీట.
## పలు వ్యాపారుల్లో మహిళలు ఆర్థికంగా ఎదుగాలి.
## మహిళల పేరు మీదే ఇందిరమ్మ ఇండ్ల మంజూరు.
## మహిళా సంఘాలలో నూతన సభ్యులను చేర్పించాలి.
## మంత్రి సీతక్క.

**ములుగు జిల్లా బ్యూరో( పల్లె వెలుగు) జూలై 17 :** రాష్ట్రంలోని మహిళలు ఆర్థికంగా ఎదగడానికి ప్రజా ప్రభుత్వం ప్రత్యేక కార్యచరణ రూపొందించి ఆర్థికంగా ఎదగడానికి క ృషి చేస్తున్నదని, మహిళలు ఆర్థికంగా లబ్ధి పొందడానికి ప్రతి మహిళను సంఘాలలో సభ్యులుగా చేర్పించాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివ ృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని గిరిజన భవన్ లో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివ ృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క , భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, అదనపు సి ఈ ఓ సేరో ేపి. కట్యాయని దేవి, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ములుగు మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోత్ రవి చందర్ లతో కలిసి ఇందిరా మహిళా శక్తి సంబరాలలో పాల్గొని వడ్డీ లేని రుణాల చెక్కులు, లోన్ భీమా, ప్రమాద చెక్కులను పంపిణీ చేసారు. ఈ సందరరేగా మంత్రి సీతక్క మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం ఇందిరమ్మ కళలను నెరవేర్చడానికి పలు పథకాలను అమలు చేయడం జరుగుతుందని, మహిళా జీవితాల్లో వచ్చిన మార్పును గుర్తు చేసుకుంటూ సంబరాలు చేసుకునేందుకు ఈ కార్యక్రమం ఏర్పాటు చేసుకున్నామని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మహిళా సంఘాలకు దాదాపు 26 వేల కోట్ల రూపాయలు బ్యాంక్ లింకేజ్ రుణాలు పంపిణీ చేశామని అన్నారు. రాష్ట్రంలోని మహిళా సంఘాలకు లక్షల కోట్లు కేటాయించడంతో పాటు వడ్డీ రుణమాఫీ చేసిన ఘనత తమ దేనని, మహిళలు అన్ని రంగాలలో రాణించడానికి పలు సంక్షేమ ఫలాలను అమలు చేయడంతో పాటు పలు రంగాలలో రాణించడానికి ప్రత్యేక క ృషి చేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగాల కన్నా ప్రైవేట్ రంగంలో పలు వ్యాపారంలో మహిళలు రాణించడానికి అవకాశం ఉందని, ప్రభుత్వం కల్పిస్తున్న సంక్షేమ ఫలాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ములుగు జియోజకవర్గం లో 9 మండల సమాఖ్యలు, 330 గ్రామ సమాఖ్యలు, 6 వేల 904 స్వయం సహాయక సంఘాలు, 69,736 స్వయం సహాయక సంఘాల సభ్యులు పాల్గొంటున్న ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా క ృషి చేయడానికి బ్యాంకు లింకేజీల ద్వారా 2024- 25 ఆర్థిక సంవత్సరంలో 249.07 కోట్ల రూపాయల రుణాలను అందించడం జరిగిందని, 2025- 26 ఆర్థిక సంవత్సరానికి గాను 618 స్వయం సహాయక సంఘాలకు 54.79 కోట్ల రుణాలను అందించడం జరిగిందని వివరించారు. బ్యాంకుల ద్వారా రుణాలు పొందిన 5109 స్వయం సహాయక సంఘాల లోని సభ్యులకు మహిళా 884.53 కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలను అందించడం జరిగిందని, 5212స్వయం సహాయక సంఘాల లోని 52615 మంది సభ్యులకు 10 కోట్ల 74 లక్షల వడ్డీ లేని రుణాలను మహిళా శక్తి సంబరంలో అందించడం జరిగిందని తెలిపారు. మహిళల ఆర్థిక స్వలంబం కోసం ఇప్పటికే ఆర్టీసీ బస్సులను అందజేయడంతో పాటు లోన్ బీమా పథకం, ప్రమాద బీమా పథకం ఏర్పాట్లు, కొత్త సంఘాల ప్రారంభం, స్త్రీ నిధి రుణాలు అందజేయడం, మైక్రో ఎంటర్ప్రైజెస్, పాడి గేదెల పెంపకం, పెరటి కోళ్ల పెంపకం, పౌల్ట్రీ మదర్ యూనిట్, సంచార చేపల విక్రయ కేంద్రం, వ్యవసాయ అనుబంధ జీవనోపాధి కల్పన కోసం, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ లో ఏర్పాటు, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాట్లు తదితర కార్యక్రమాలను మహిళా సంఘాల చే నిర్వహించడం జరుగుతుందని వివరించారు. గతంలో ఎన్నడు లేని విధంగా మహిళలు అన్ని రంగాలలో ఆర్థిక అభివ ృద్ధి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం క ృతనిశ్చత తో ఉందని మంత్రి తెలిపారు. ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ వంటి వివిధ వ్యాపారాలు చేయడం వల్ల నెలకు మహిళలకు అదనపు ఆదాయం లభిస్తుందని అన్నారు. ఆర్టిసి కు పెట్టిన అద్దె బస్సు ద్వారా నెలకు 75 వేల రూపాయల ఇస్తున్నామని అన్నారు. మహిళా సంఘాలకు అందించిన రుణాలు 99 శాతం తిరిగి చెల్లిస్తున్నామని అన్నారు. బ్యాంకులు నేడు మహిళా సంఘాలకు క్యూ కట్టి రుణాలు అందిస్తున్నారని మంత్రి తెలిపారు. మహిళా సంఘాల్లో ఉన్న సభ్యులు ప్రమాదవశాత్తు మరణిస్తే 10 లక్షల రూపాయల అందిస్తున్నామని అన్నారు. మహిళ సభ్యులు



సాధారణంగా మరణిస్తే 2 లక్షల రూపాయల వరకు లోన్ బీమా అమలు అవుతుందని అన్నారు. 60 సంవత్సరాల నిండిన వారిని కూడా మహిళా సంఘాలలో చేర్చాలని, 15 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళ సంఘంలో ఉండేలా చూడాలని అన్నారు. మహిళా సంఘం సామాజిక భరోసాగా పని చేయాలని అన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదిగినప్పుడే ఆ కుటుంబం ఎదగడానికి దోరపడుతుందని ప్రతి మహిళ ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు.

**మహిళలను కోటీశ్వరులు చేయడమే ప్రభుత్వ లక్ష్యం.**
**భద్రాచలం శాసన సభ్యులు తెల్లం వెంకట్రావు.**

మహిళలను కోటీశ్వరులు చేయాలనే లక్ష్యంతో ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం కింద ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని భద్రాచలం శాసన సభ్యులు తెల్లం వెంకట్రావు అన్నారు. ఈ సందరరేగా భద్రాచలం శాసన సభ్యులు తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ, గత పాలకుల హయాంలో నిర్లక్ష్యం చేసిన వడ్డి లేని రుణాలను ప్రజా ప్రభుత్వంలో పునరుద్దరించామని అన్నారు. మహిళలను కోటీశ్వరులు చేయాలనే లక్ష్యంతో ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం కింద ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని అన్నారు. మహిళల చేతిలో డబ్బులు ఉండాలని లక్ష్యంతో ఇందిరమ్మ ప్రభుత్వం అనేక కార్యక్రమాలను అమలు చేస్తుందని తెలిపారు. పేద కుటుంబాలకు రాష్ట్రంలో సన్న బియ్యం రేషన్ కార్డు ద్వారా సరఫరా చేస్తున్నామని, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని అన్నారు. ఆర్థికంగా అనేక కష్టాలు ఉన్నప్పటికీ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. మహిళల ఆశీర్వాదం ఉంటే ప్రభుత్వం చల్లగా ఉంటుందని అన్నారు.

# ప్రభుత్వ పథకాలతో జిల్లాలో మహిళలు అభివ ృద్ధి.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం లక్ష రూపాయల ఆర్థిక సాయం.
## జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఆర్థిక అభివ ృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను జిల్లాలో విజయవంతంగా అమలు చేస్తున్నామని, మహిళా సంఘాల్లో ఉన్న మహిళలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన మహిళలు ఆర్థికంగా పెట్టుబడి పెట్టని పరిస్థితిలో ఉన్న మహిళలకు లక్ష రూపాయల ముందస్తు రుణాలను ముందస్తు అందజేస్తున్నామని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. ఈ సందరరేగా కలెక్టర్ మాట్లాడుతూ ఇప్పటికే మహిళలు ఆర్థికంగా అభివ ృద్ధి చెందడానికి కలెక్టరేట్, రామప్ప, ఐటీడీఏ, బోగత జలపాతం, జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి ముందు మహిళా శక్తి క్యాంటీన్లను ఏర్పాటు చేశామని, రానున్న రోజులలో లక్నవరం, బ్లాక్ బెర్రీ పర్యటక ప్రాంతంలో ఏర్పాటు చేస్తామని అన్నారు. జిల్లాలోని మహిళా సంఘాల మహిళలకు ఇప్పటివరకు 300 కోట్ల రూపాయల రుణాలను మంజూరు చేయగా, 10 కోట్ల రూపాయల వడ్డీ రుణాలను వారి ఖాతాలోని జమ చేయడం జరిగిందని వివరించారు. రానున్న రోజులలో పర్యాటక ప్రాంతంగా అభివ ృద్ధి చెందుతున్న ములుగు జిల్లాలో మహిళలు అన్ని రంగాలలో ఆర్థికంగా ఎదగడానికి వినూత్న కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని ఆయన తెలిపారు. అనంతరం ఇంద్ర మహిళా శక్తి సంఘ సభ్యులకు వడ్డీ లేని రుణాల చెక్కులు, లోన్ భీమా, ప్రమాద చెక్కులను పంపిణీ చేసారు. మైనార్టీ శాఖ ఆధ్వర్యంలో 4



గురికి కుట్టు మిషన్లను మంత్రి సీతక్క అందచేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, సంబంధిత అధికారులు, మండల సమాఖ్య సభ్యులు, ఏ.పి.ఎం.లు, మహిళలు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# కందుల విత్తన పంపిణీ చేసిన తెదేపా శ్రేణులు

**అమరాపురం పల్లె వెలుగు జులై** 17: మండలంలోని అమరాపురం రైతు సేవ కేంద్రం, బసవనపల్లి రైతు సేవా కేంద్రాల్లో కందులు మరియు రాగులు చిరు సంచులను మండల కన్వీనర్ క ృష?మూర్తి మరియు సింగల్ విండో అధ్యక్షుడు గణేష్ ల సమక్షంలో మండల వ్యవసాయ అధికారి మంజునాథ్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. వ్యవసాయ అధికారి మాట్లాడుతూ ప్రతి రైతు సేవా కేంద్రానికి ఒక క్వింటాలు కంది చిరు సంచులు రావడం జరిగిందని ఈరోజు పంపిణీ చేస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కె నరసింహమూర్తి, మండల ప్రధాన కార్యదర్శి నాగరాజు, డీలర్ సంఘం అధ్యక్షుడు తిప్పేస్వామి, బిజెపి నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ హనుమంతరాయప్ప, రఘు, క ృష?మూర్తి, మంజన్న, ఎంపీటీసీ చంద్రప్ప, మాజీ సర్పంచ్ శకనప్ప, డీలర్ నాగరాజప్ప, రైతు సేవా కేంద్రం అధికారులు నరసింహమూర్తి, పురుషోత్తం పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇంటి నిర్మాణ లబ్ధిదారులకు ఇసుక సరఫరా ఉచితం



**ములుగు జిల్లా బ్యూరో( పల్లె వెలుగు ) జూలై 17 :** ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలు చేపట్టే లబ్ధిదారులకు రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా ఇసుక అందించడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. గురువారం ఒక ప్రకటన లో తెలిపారు. జిల్లా లోని ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలు చేపట్టే లబ్ధిదారులు ఉచిత ఇసుక కోసం సంబంధిత పంచాయితి సెక్రటరీల ద్వారా ఎం పి డి ఓ కార్యాలయంలో బుక్ చేసుకోవాలని, ఒక ఇంటి నిర్మాణం కోసం 25 క్యూబిక్ మీటర్ల ఇసుకను ఉచితంగా పొందవచ్చని కలెక్టర్ తెలిపారు. ఇసుక తోలకాలకు సంబంధించి కొంత మంది ట్రాక్టర్ల యజమానులు రిజిస్ట్రేషన్ ను చేసుకున్నారని, వాళ్ల ద్వారా లేదా స్వంత ట్రాక్టర్ ద్వారా ఇసుక తొలకాలు జరపాల్సి ఉంటుందని తెలిపారు. ఇతర వ్యక్తుల ట్రాక్టర్లలో ఇసుకను తరలిస్తే వాహనాన్ని సీజ్ చేయాల్సి ఉంటుందని హెచ్చరించారు.

## బస్సు షెల్టర్ లేక ఇబ్బంది పడుతున్న ప్రయాణికులు
### ములుగులో బండారుపల్లి రోడ్డుకు బస్ షెల్టర్ నిర్మించాలి
### జిల్లా కలెక్టర్కు విజ్ఞప్తి చేసిన ఎన్ హెచ్ ఆర్ సి.
### ములుగు మండల అధ్యక్షులు వీరమల్ల రాము



**ములుగు జిల్లా బ్యూరో:( పల్లె వెలుగు): జూలై 17 :** ములుగు- బుద్ధారం రోడ్డుకు జిల్లా కేంద్రంలో బస్సు షెల్టర్ నిర్మించాలని జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) ములుగు మండల అధ్యక్షులు వీరమల్ల రాము ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ జిల్లా కేంద్రానికి నిత్యం వచ్చిపోయే ప్రజలు, ప్రయాణికులకు కనీసం నిలువ నీడ లేక, కూర్చోవడానికి కూడా తగిన సదుపాయాలు లేవని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బస్సుల కోసం, ఆటోల కోసం నిరీక్షించేవారు చాలా ఇబ్బందులు పడుతున్నారని ఆయన తెలిపారు. ఈ స్టేజి వద్ద వ ృద్ధులు, వికలాంగులు, మహిళలు, ముఖ్యంగా ఆస్పత్రికి వచ్చిపోయే గరిణీలు,బాలింతలు, ఇతర రోగుల గోసలు, ఇక్కట్లు అంతాఇంత కావని ఆయన అన్నారు. ప్రయాణికులు పడే బాధలను సంబంధిత అధికారులు అర్థం చేసుకోవాలని ఆయన కోరారు. ములుగు జిల్లా కలెక్టర్ ఈ విషయంపై తక్షణమే స్పందించి బస్సు షెల్టర్ నిర్మించి ప్రజలకు, ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని ఆయన కోరారు. ప్రయాణికులు కూర్చోవడానికి బెంచీలు తక్షణమే ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు ఆయనకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ములుగు మండల ఉపాధ్యక్షులు బుద్దె మల్లయ్య, ప్రధాన కార్యదర్శి మహేందర్, ములుగు పట్టణ అధ్యక్షురాలు కోమల, పట్టణ ప్రధాన కార్యదర్శి ఎస్కే ఓమర్ తదితరులు పాల్గొన్నారు.

## ములుగు జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు కాకుల మర్రి లక్ష్మణ్ బాబు సుడిగాలి పర్యటన
### పలువురి కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సాయం అందజేసిన బారాస పార్టీ ములుగు జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్ బాబు.



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్** వెంకటాపూర్ మండలంలోని పలు గ్రామాల్లో సుడిగాలి పర్యటన చేసి పలువురిని పరామర్శించి ఆర్థిక సాయం అందజేసిన లక్ష్మణ్ బాబు. వివరాల్లోకి వెళితే వెంకటాపూర్ పట్టణ కేంద్రానికి చెందిన పిఏసిఎస్ చైర్మన్ కాసర్ల కుమార్ గారి భార్య అనారోగ్యంతో బాధపడుతుంటే వారిని పరామర్శించి ధైర్యం కల్పించారు అనంతరం రామంజపూర్ గ్రామంలో మండల మాజీ ఎంపీపీ బుర్ర రజిత సమ్మయ్య గారి తల్లి సంవత్సరిక కార్యక్రమానికి హాజరై చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు అనంతరం వెల్తుల్లపల్లి గ్రామానికి చెందిన మలిదశ ఉద్యమకారుడు గన్నెబోయిన రాజు కొన్ని రోజుల క్రితం అకాల మరణం చెందారు వారి కుటుంబాన్ని పరామర్శించి వారికి వారి కుటుంబానికి వారి పిల్లలకు పార్టీ ఎల్లవేళలా అందుబాటులో ఉంటదని తెలిపారు అనంతరం వెంకటాపూర్ పట్టణానికి చెందిన గుర్రం వెంకటస్వామి కోడలు ప్రవళిక మరణించగా వారి కుటుంబానికి 5000 ఆర్థిక సాయం అందజేశారు.. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు లింగాల రమణ రెడ్డి పిఏసిఎస్ చైర్మన్ కాసర్ల కుమార్ జిల్లా సీనియర్ నాయకులు భూక్య జంపన్న మహమ్మద్ అల్మియా మాజీ సర్పంచ్ సాదా యాదగిరి మాజీ ఎంపీటీసీ వీరమల్లు సార్ సీనియర్ నాయకులు చంటి భద్రయ్య సుధాటి సంపత్ రావు వెల్తుర్లపల్లి మాజీ సర్పంచ్ జగన్ మోహన్ రావు గ్రామ కమిటీ అధ్యక్షులు శంకర్ వెంకటాపూర్ పట్టణ అధ్యక్షులు నర్ర భద్రయ్య సోషల్ మీడియా వారియర్స్ చిగురు దేవేందర్ కార్మిక శాఖ మండల అధ్యక్షులు మొలుగూరి మహేందర్ తోట సంపత్ బొంతల శ్రీనివాస్ శెట్టి శ్రీధర్ చిట్టి మల్ల ఓం ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు



## ఆళ్లగడ్డ వ్యవసాయమార్కెట్ యార్డ్ చైర్మన్గా మైలేరి సురేఖ



**ఆళ్లగడ్డ ప్రతినిధి జులై 17 పల్లె వెలుగు** ఆళ్లగడ్డ వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ గా మైలేరి సురేఖ నియమించారు. ఆళ్లగడ్డ తాలూకాజనసేన పార్టీ సమన్వయకర్త మైలేరి మల్లయ్య సతీమణి సురేఖ. ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా 41 వ్యవసాయ మార్కెట్ యార్డులు చైర్మన్ల ను నియమించారు. ఎన్డీఏ కూటమిలో భాగంగా ఆళ్లగడ్డ వ్యవసాయ మార్కెట్ యార్డ్ జనసేనకు మహిళా కోటా కింద దక్కింది. ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ఆశీస్సులతో ఆళ్లగడ్డ వ్యవసాయ మార్కెట్ యార్డు మహిళా చైర్మన్గా మైలేరి సురేఖ నియమించారు. మైలేరి మల్లయ్య మాట్లాడుతూ ఆళ్లగడ్డ వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్గా మైలేరి సురేఖకు అవకాశం ఇవ్వడం ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ జనసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పవన్ కళ్యాణ్ కూటమి అధినేతల అందరికీ క ృతజ్ఞతలు తెలిపారు.

# జంగల్‌లో మారిన 'జనతన సర్కార్' వ్యూహం!





**ములుగు జిల్లా బ్యూరో : ( పల్లె వెలుగు )జూలై 17 :** ఛత్తీస్ గఢ్ లో మావోయిస్టులు వ్యూహం మార్చారు. 'ఆపరేషన్ కగార్'తో కకావికలమవుతున్న కేడర్ ను కాపాడుకునేందుకు మావోయిస్టు పార్టీ నాయకత్వం సంచలన నిర?యం తీసుకుంది. ఇందులో భాగంగానే ఛత్తీస్ గఢ్, మహారాష్ట్రలతో కూడుకున్న దండకారణ్యంలో మావోయిస్టులు సాయుధపరంగా భారీ మార్పులకు శ్రీకారం చుట్టినట్లు ఆ రాష్ట్ర పోలీసు అధికారులను, నిఘా వర్గాలను ఉటంకిస్తూ ఓ జాతీయ ఆంగ్ల మీడియా సంస్థ ఆసక్తికర వార్తా కథనాన్ని ప్రచురించింది. మావోల తాజా వ్యూహం వల్ల వారి ఉనికిని పసిగట్టడంలో భద్రతా దళాలకు సైతం సమస్యగానే మారినట్లు పోలీసు నిఘా వర్గాలు వెల్లడించినట్లు ఆ మీడియా సంస్థ తన కథనంలో స్పష్టం చేసింది. వచ్చే మార్చి నెలాఖరు నాటికి నక్సల్స్ రహిత దేశంగా మారుస్తామని కేంద్రం పదే పదే పునరుద్ఘాటిస్తున్న నేపథ్యంలో మావోల తాజా వ్యూహం చర్చనీయాంశంగా మారింది. ప్రసిద్ధి గాంచిన జాతీయ ఆంగ్ల పత్రిక ప్రచురించిన ఆ వార్తా కథనంలోని సారాంశం ప్రకారం.. మావోలను ఏరివేసేందుకు ఛత్తీస్ గఢ్, మహారాష్ట్రల్లో కేంద్రం దాదాపు 20 వేల మంది భద్రతా బలగాలను మోహరించింది. ఆయా రాష్ట్రాల దండకారణ్యంలో జరుగుతున్న నక్సల్ వ్యతిరేక ఆపరేషన్లలో 2024లో 217 మంది మావోయిస్టులు మరణించారు. అదేవిధంగా ఈ సంవత్సరం ఇప్పటి వరకు ప్రాణాలు కోల్పోయిన నక్సలైట్ల సంఖ్య 460కి పెరిగింది. గత మే 21వ తేదీన ఛత్తీస్ గఢ్ దండకారణ్యంలో జరిగిన ఎన్కౌంటర్ లో మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ కార్యదర్శి నంబాల కేశవరావు అలియాస్ బసవరాజు మ ృతితో ఆ పార్టీకి కోలుకోలేని దెబ్బ తగిలింది. ముఖ్యంగా వామపక్ష తీవ్రవాదంలో ఇది భారీ నష్టం. నంబాల కేశవరావు ఎన్కౌంటర్ ఘటన మావోయిస్టు ఉద్యమ బాటపై తీవ్ర ప్రభావాన్ని చూపింది. ఇటువంటి ఘటనల్లో నాయకత్వపరంగా జరుగుతున్న భారీ నష్టపు పరిణామాల్లో మావోయిస్టులు ప్రస్తుతం ఇంద్రావతి నేషనల్ పార్కుకే పరిమితమయ్యారు. అంతేకాదు అజ్ఞాతంలో గల అనేక మంది మావోయిస్టులు తమ ఆయుధాలను విడిచిపెట్టి అబూజ్ మడ్, బీజాపూర్, సుక్మా ప్రాంతాలకు చెందిన స్థానికులతో కలిసి నివసిస్తున్నారు. ఆపరేషన్ కగార్ కారణంగా పెద్ద సంఖ్యలో నాయకులను, కేడర్ కోల్పోయిన మావోయిస్టు పొలిట్ బ్యూరో నెలరోజుల క్రితం సమావేశమై కీలక నిర?యాలు తీసుకుంది. ఇందులో భాగంగానే ప్రస్తుతం తిరుగుబాటు ఉద్యమానికి పరిస్థితి అనుకూలంగా లేదని ఓ సర్క్యులర్ ను కూడా కేడర్ కు జారీ చేసింది. అన్ని విభాగాల కార్యకర్తలు 'అండర్ గ్రౌండ్'లోకి వెళ్లాలని ఆదేశించింది. అయితే పోలీసులు తమ ఉనికిని గుర్తించకుండా ఉండేందుకు భారీ సంఖ్యతో కూడిన బెటాలియన్లతో కాకుండా చిన్న చిన్న టీంలుగా విభజించాలని ఆదేశించింది. ఇటువంటి సమయంలోనూ భద్రతా బలగాలు ఉనికిని గుర్తించినా భారీ ప్రాణనష్టాన్ని తగ్గించడం, కేడర్ మనుగడను పెంచడమే లక్ష్యంగా ఇటువంటి మార్పులకు పార్టీ పొలిట్ బ్యూరో ఆదేశించింది. మావోల తాజా వ్యూహాన్ని ధ్రువీకరిస్తూ ఆ పార్టీ నాయకుడు రూపేష్ ఛత్తీస్ గఢ్ కు చెందిన జర్నలిస్ట్ వికాస్ తివారీకి ఇచ్చిన ఇంటర్వ్యూలో స్పష్టం చేసినట్లు ఛత్తీస్ గఢ్ పోలీసు అధికారి ఒకరు ప్రస్తావించారు. తాజా వ్యూహంలో భాగంగానే ఇంకా మిగిలి ఉన్న పార్టీ సీనియర్ మావోయిస్టు నాయకులను ఏకాంత ప్రాంతాలకు తరలించడం, వారిని గుర్తించకుండా ఉండేందుకు స్థానిక గ్రామస్తులతో కలిసిపోవడానికి గ్రామీణ దుస్తులలో మారువేషంలో ఉంచినట్లు రూపేష్ తన ఇంటర్వ్యూలో చెప్పినట్లు ఆ పోలీస్ అధికారి పేర్కొన్నారు. కేంద్ర కమిటీ కార్యదర్శి నంబాల కేశవరావు అలియాస్ బసవరాజ్ ఎన్కౌంటర్ తర్వాత మిగిలిన నాయకుల భద్రతపై తీసుకున్న వ్యూహాత్మక మార్పు గురించి రూపేష్ ఆ ఇంటర్వ్యూలో మాట్లాడారని గుర్తు చేశారు. కాగా నింగి నుంచి వైమానిక నిఘా ద్వారా మిగిలిన తమ కేడర్ ను గుర్తించకుండా ఉండేందుకు బెటాలియన్లను మావోయిస్ట్ పార్టీ చిన్న చిన్న స్క్వాడ్ లుగా విభజించినట్లు నిఘా విభాగపు పోలీసులు గుర్తించారు. నిర్దేశిత స్థావరాలను వదిలేసిన మావోయిస్టులు ఎక్కువగా బీజాపూర్ లోని ఇంద్రావతి నేషనల్ పార్క్ భూభాగానికి వెళ్లిపోయారని అంచనా వేస్తున్నారు. అయితే రహదారి సౌకర్యం సరిగ్గా లేక భద్రతా దళాలు నేషనల్ పార్క్ అడవుల్లోకి చొచ్చుకువెళ్లేందుకు పరిస్థితులు అనుకూలించడం లేదు. ఇదే దశలో మావోయిస్టులు పరిసర గ్రామాల ప్రజలను స్పాటర్లుగా, పోలీసుల కదలికల సమాచారాన్ని అందించే ఇనార్మేర్లుగా మార్చుకున్నట్లు నిఘా వర్గాలు చెబుతున్నాయి. చిన్న చిన్న స్క్వాడ్ లతో ఇది ప్రస్తుతం మావోయిస్టులకు సరికొత్త కేంద్రంగా మారుతోందని ఆ వర్గాలు పసిగట్టాయి. దండకారణ్యంలో ప్రస్తుతం మావోయిస్టులు 'మారువేషం'లోరి మారి గ్రామస్తుల్లో కలిసిపోయారని, తమ సైనిక యూనిఫాం ఆలివ్ గ్రీన్ దుస్తులను వదిలేసి, సాధారణ దుస్తుల వాడకంలోకి మారిపోయినట్లు నిఘా విభాగపు అధికారులు చెబుతున్నారు. దీంతో తాము ఏమాత్రం గుర్తించకుండా స్థానికంగా జరిగే వివిధ రాజకీయ సమావేశాల్లో పాల్గొంటున్నారని, గ్రామాల్లోనే ఎక్కువ కాలం గడుపుతున్నట్లు నిఘా వర్గాలు పేర్కొంటున్నాయి. ఇదే దశలో ఆపరేషన్ కగార్ కారణంగా తాము భారీ ఎత్తున నష్టపోయినట్లు మావోయిస్టు పార్టీ అంగీకరిస్తూ ఓ నివేదికను విడుదల చేయడం గమనార్హం. మొత్తంగా పరిశీలించినపుడు ఛత్తీస్ గఢ్ అడవుల్లో 'జనతన సర్కార్'ను నడిపిన మావోలు ప్రస్తుత ప్రతికూల పరిస్థితుల్లో తమ వ్యూహం మార్చుకోవడం విశేషం. 'ఆత్మరక్షణ' పద్ధతుల అనుసరణలో భాగంగా ఆలివ్ గ్రీన్ డ్రెస్ కోడ్ నుంచి సివిల్ దుస్తుల్లోకి మారిన సాయుధ నక్సల్స్ ముమ్ముందు అనుసరించే యుద్ధ వ్యూహాలపై ప్రభుత్వ వర్గాలు సహజంగానే గట్టి నిఘాను ఏర్పాటు చేసి మరింత సమాచార సేకరణలో నిమగ్నమయ్యాయి.

# భూమిలో భూసారం తగ్గిపోయి పంట దిగుబడులు తగ్గిపోతాయి



**ఎమ్మిగనూరు పల్లె వెలుగు జూలై 17** పంట సాగులో రసాయనిక ఎరువులు ఆధికంగా వాడడం వల్ల ఆహార ఉత్పత్తులు విషతుల్యం ఆవుతున్నాయి. రసాయన ఎరువులు వాడకం వల్ల క్రమక్రమంగా భూమిలో భూసారం తగ్గిపోయి, పంట దిగుబడులు తగ్గిపోతాయి. మానవ జంతువాళికి ముప్పును కల్పిస్తాయి. పర్యావరణ కలుష్యాన్ని పెంచుతాయనీ "వినూత్న ఆగ్రో టెక్ ఎల్.ఎల్.పి" మార్కెట్ డెవలప్ మెంట్ ఆఫీసర్ కె.కిరణ్ కుమార్ పెర్కొన్నాడు. కర్నూల్ జిల్లా, ఎమ్మిగనూరు మండలంలో తిమ్మాపురం,కలగట్ల, గ్రామాలలో ఆయన " రైతు అవగాహన సదస్సు" ఏర్పాటు చేసి రైతులకు సేంద్రీయ ఎరువులు, జీవన ఎరువులు గురించి వివరించారు. సేంద్రీయ ఎరువులు, జీవన ఎరువులు వాడడం వల్ల పెట్టుబడులను తగ్గించుకోవచ్చు అన్నారు. అలాగే అధిక దిగుబడులను సాధించ వచ్చు అన్నారు . "వినూత్న ఆగ్రో టెక్ ఎల్.ఎల్.పి" వారు రైతులకు అందించే సేంద్రీయ జీవన ఎరువులైనా "యోధ సేంద్రియ ఎరువులు, యోధ %జమీ%, జీవన్ గోల్డ్, రైతుమిత్ర, ప్రణయ్, గ్రో హై గ్రాన్యూల్స్, గ్రో హై లిక్విడ్, డెల్టా ప్రో, తులిప్, యువరాజ్, డైనమైట్, జనని, ట్రిగర్ %××%, టర్బో %××, ఖ+ఖీ%6, రోషిని, ఉజ్వల్ %××%, త్రిసూల్, ధర్మవీర్ , రత్నా, ప ృధ్వీరాజ్, తిరంగా, నైట్స్, త్రిలోక్, ఇగ్నిస్ 5 అవనీ న్యూట్రిన్, అవనీ గోల్డ్, అవనీ జింక్ ప్లస్ (%గ33%యా%15%), అవనీ న్యూట్రిసోల్ (%ఖమీ%-22.18.20), అవనీ కాబన్, అవనీ సీ గోల్డ్ (పౌడర్/గ్రానువాల్స్) , అవనీ సీ గోల్డ్ (లిక్విడ్), అగ్ని, విభా ప్లస్, వాల్ట్, ధన్వి , వాల్ యు ప్యాక్, టిల్లరింగ్ బోస్టర్, సాయిల్ రిసువేటర్, లను పంటకు వాడి భూమిలోని మిత్ర పురుగులు అయినటువంటి సూక్ష్మజీవులను అభివ ృద్ధి చేసి మొక్కలకు కావాలసిన పోషకాలను అందించి మొక్కలలో వ్యాధి నిరోధక శక్తిని పెంచుతాయని రైతులకు తెలిపారు. "వినూత్న ఆగ్రో టెక్ఎల్.ఎల్.పి." సంస్థ గత 2 సం?రాలుగా సేంద్రీయ, జీవన ఎరువులను అందిస్తూన్నారు. పలు గ్రామాల్లో సేంద్రీయ జీవన ఎరువులపై "రైతు అవగాహన సదస్సు " కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు అయిన %+వీ% శ్రీనివాస రెడ్డి,మరియు %ూవీ% లింగన్న, %ూ% శేఖర్ %ఖ% కిరణ్ కుమార్ రైతులు



# రాయలసీమను రతనాల సీమగా మార్చే బాధ్యత నాది





**నంద్యాల: రాయలసీమ చరిత్రలో ఈరోజు (జూలై 17)** ఒక శుభదినంగా నిలిచిపోతుందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు (%జష్ఠుఅఎతీఝఎఝఎబ చీఝఅఎబ%) నంద్యాల (%చీఝఅఎఝశ్రీ%) పర్యటన సందర్భంగా అన్నారు. నాలుగు సార్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన తాను రాయలసీమకు నీటి సమస్యను పరిష్కరించడానికి క ృషి చేసిన ఈ రోజును ఎప్పటికీ మరచిపోలేనంటూ ఉద్వేగభరితంగా మాట్లాడారు. రాయలసీమ దిశా దశను మార్చేది నీరు అని సీఎం ప్రస్తావించారు. గతంలో రాయలసీమలో నీటి కొరత వల్ల వేరుశనగ పంటలు ఎండిపోయినప్పుడు, రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ అందించి ఆదుకున్నట్లు చంద్రబాబు గుర్తు చేశారు. కాగా, మల్యాల వద్ద హంద్రీనీవా సుజల స్రవంతి ఎత్తిపోతల పథకం నుంచి మూడు పంపుల ద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నీటిని విడుదల చేశారు.

**రాయలసీమకు జీవనాడి** పశువులకు గడ్డి లేనప్పుడు, ఇతర ప్రాంతాల నుంచి గడ్డి తెప్పించి వాటి ఆకలి తీర్చామని సీఎం చంద్రబాబు చెప్పారు. రాయలసీమకు నీళ్లు ఇవ్వాలని మొట్టమొదట ఆలోచించిన నాయకుడు ఎన్టీఆర్ అని, ఆయన ఆలోచనలను సాకారం చేసిన ఏకైక వ్యక్తి కూడా ఎన్టీఆరే అని చంద్రబాబు పేర్కొన్నారు. రాయలసీమకు జీవనాడి అయిన హంద్రీనీవా ప్రధాన కాలువ విస్తరణ పనులు శరవేగంగా పూర్తి చేశామన్నారు. మొదటి ఫేజ్ పూర్తి చేసి మల్యాల పంపింగ్ స్టేషన్ నుంచి నీటిని విడుదల చేసిన సీఎం.. హంద్రీనీవా ప్రధాన కాలువ సామర్థ్యాన్ని 2200 క్యూసెక్కుల నుంచి 3850 క్యూసెక్కులకు పెంచడం వల్ల సీమ రైతాంగానికి ఎంతో మేలు జరుగుతుందన్నారు.

**సీఎం అభినందనలు** రికార్డు స్థాయిలో ఈ పనులు పూర్తి చేయడంలో భాగస్వాములైన ప్రతి ఒక్కరికీ అభినందనలు, ధన్యవాదాలు తెలియజేశారు ముఖ్యమంత్రి. ఇదే స్ఫూర్తితో త్వరలోనే ఫేజ్-2 పనులు పూర్తి చేద్దామని, నాలుగు ఉమ్మడి జిల్లాల్లో 6 లక్షల ఎకరాలకు సాగునీరు, 33 లక్షల మందికి తాగునీటిని అందించే ప్రాజెక్టును పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. నీళ్లిస్తే రైతులు బంగారం పండిస్తారని, సంపద స ృష్టికి మూలమైన జలాన్ని ప్రతి ఎకరాకు అందించాలనే సంకల్పాన్ని అందరి సహకారంతో నేరవేరుస్తామన్నారు. ఈ క్రమంలో రైతన్నల సాగునీటి కష్టాలు తీర్చి వారి జీవన ప్రమాణాలు మెరుగుపరుస్తామని చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు.

**జగన్ ప్రభుత్వంపై..** ఇదే సమయంలో గత జగన్ ప్రభుత్వంపై చంద్రబాబు కీలక వ్యాఖ్యలు చేశారు. ఒక్క ఛాన్స్ అని అధికారంలోకి వచ్చిన జగన్, ఐదేళ్లలో రాయలసీమను విధ్వంసం చేశారన్నారు. హంద్రీ-నీవాకు పది పైసలు కూడా ఖర్చు చేయలేదని ఆరోపించారు. కులాలు, మతాలను రెచ్చగొట్టి రాజకీయ లబ్ధి పొందేందుకు ప్రయత్నించారని, అలాంటి నాయకులు రాజకీయాలకు అనర్హులని విమర్శించారు. ఇకపై రాయలసీమకు నీటి కష్టాలు ఉండవన్నారు. ఈ ప్రాంతం రతనాల సీమగా మారుతుందని చంద్రబాబు అభిప్రాయం వ్యక్తం చేశారు.

**రాజకీయ విమర్శలు** గత ప్రభుత్వం రోడ్లను గోతుల మయంగా మార్చిందని, మామిడి కాయలను రోడ్డుపై పారబోసి విధ్వంసం స ృష్టించిందని చంద్రబాబు విమర్శించారు. రౌడీ మూకలు తోక జాడిస్తే కట్ చేస్తామని హెచ్చరించారు. రాయలసీమలో ముఠా కక్షలు లేకపోతే, ఈ ప్రాంతం దేశంలోనే అత్యుత్తమంగా ఉంటుందని సీఎం అన్నారు. హైదరాబాద్ కంటే మిన్నగా అమరావతిని నిర్మిస్తామని, ప్రధాని నరేంద్ర మోదీ సూచనల మేరకు నదుల అనుసంధానం చేస్తామని చంద్రబాబు పేర్కొన్నారు. వేదవతి ప్రాజెక్టు పనులను వేగవంతం చేస్తామని, గోరుకల్లు, అలగనూరు రిజర్వాయర్‌ల మరమ్మతులను పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.





# హైదరాబాద్ మెట్రోలో సాంకేతిక లోపం.. ఆలస్యంగా నడుస్తున్న రైళ్లు

**హైదరాబాద్:** సాధారణంగా హైదరాబాద్ నగరంలో మెట్రో రైలు సేవలు సాఫీగా కొనసాగుతుంటాయి. కానీ, ఈరోజు మాత్రం నాగోల్- రాయదుర్గం మార్గం మెట్రో రైళ్లో సాంకేతిక లోపం కారణంగా ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు తలెత్తాయి. ఈ సమస్య వల్ల మెట్రో రైళ్లు ఆలస్యంగా నడవడంతోపాటు, రాయదుర్గం స్టేషన్‌లో సేవలు తాత్కాలికంగా నిలిచిపోయాయి. దీనికి తోడు, భారీ వర్షం నేపథ్యంలో ప్రయాణికుల రద్దీ మరింత పెరిగి స్టేషన్‌లో గందరగోళ పరిస్థితి నెలకొంది.

**సాంకేతిక లోపంతో ఆగిన రైళ్లు** నాగోల్ నుంచి రాయదుర్గం వరకు నడిచే మెట్రో మార్గంలో సాంకేతిక సమస్య తలెత్తడంతో రైళ్ల షెడ్యూల్‌లో ఆటంకం ఏర్పడింది. సాధారణంగా క్రమం తప్పకుండా నడిచే ఈ రైళ్లు ఇప్పుడు 15 నిమిషాలకు పైగా ఆలస్యమయ్యాయి. రాయదుర్గం స్టేషన్‌లో మెట్రో సేవలు కొంత సమయం పాటు పూర్తిగా స్తంభించాయి. ఈ ఆటంకం వల్ల స్టేషన్‌లో ప్రయాణికులు ఎక్కువ సమయం వేచి ఉండాల్సి వచ్చింది. భారీ వర్షం కారణంగా రోడ్లపై ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తడంతో, చాలా మంది మెట్రోనే ఆశ్రయించారు. అయితే, సాంకేతిక లోపం వల్ల వారి ప్రయాణం మరింత కష్టతరమైంది.

# హైదరాబాద్‌లో భారీ వర్షం.. పలు ప్రాంతాల్లో మోకాలి లోతు వరకు నీరు

### జలమయమైన హైదరాబాద్ రోడ్లు

### రోడ్లపై నీరు నిలవడంతో వాహనదారుల ఇబ్బందులు

### తెలంగాణలోని వివిధ జిల్లాల్లో భారీ వర్షం

హైదరాబాద్ నగరంతో పాటు తెలంగాణ రాష్ట్రంలోని పలు జిల్లాల్లో భారీ వర్షం కురిసింది. దీనితో రోడ్లన్నీ జలమయమయ్యాయి. కూకట్‌పల్లి, హైదర్ నగర్, ఆల్విన్ కాలనీ, ప్రగతి నగర్, బోయినపల్లి, మారేడ్‌పల్లి, కాప్రా, ఈసీఐఎల్, మల్కాజ్‌గిరి, సికింద్రాబాద్, తిరుమలగిరి, బేగంపేట, అల్వాల్, ఉప్పల్, బోడుప్పల్, మేడిపల్లి మొదలైన ప్రాంతాల్లో అధిక వర్షం కురిసింది. అనేక ప్రాంతాల్లో మోకాలి లోతు వరకు నీరు నిలిచిపోయింది. పలు చోట్ల రోడ్లపై నీరు నిలిచిపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. కార్యాలయాల నుంచి ఇళ్లకు వెళ్లే ఉద్యోగులు ట్రాఫిక్‌లో చిక్కుకొని అవస్థలు పడ్డారు. తార్నాక, హబ్సిగూడ ప్రాంతాల్లో ట్రాఫిక్ జామ్ అధికంగా ఉంది. భారీ వర్షం కారణంగా వాహనదారుల ఇబ్బందులను తగ్గించేందుకు ట్రాఫిక్ పోలీసులు చర్యలు చేపట్టారు. హైడ్రా సిబ్బంది సైతం రంగంలోకి దిగి సహాయక చర్యలు చేపట్టారు. తెలంగాణలోని వివిధ జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది.



printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Pallevelugu@gmail.com